# గీటురాయి

సహజీవన భావనల పావురాయి

వారపత్రిక 08-04-2022 ₹ 25/-

ప్రత్యేక సంచిక



# శుభాల సరోవరం

# రమజాన్

గీతురాయి
సహితవక భావనల పావురాయి
వారపత్రిక
GEETURAI WEEKLY
Sandesha Bhavanam, Lakkadkot,
Chatta Bazar, Hyderabad-500 002.
Ph: 040-24564583; 24576237
Mail : geeturaiweekly@gmail.com
Website: www.geeturai.com

సంపుటి 44 సంచిక: 14 హైదరాబాద్
శుక్రవారం 8 ఏప్రిల్ 2022 రూ.25-00
6 రమజాన్ 1442 హిజ్రీ

**తొలిగీటు**

**"సహరీ భుజించండి, సహరీలో శుభముంది"**

మహాప్రవక్త ముహమ్మద్ (స)

సంపాదకులు
**ఎస్.ఎమ్. మలిక్**

అసోసియేట్ ఎడిటర్
**అబ్దుల్ వాహెద్**

ఎడిటోరియల్ ఇన్‌ఛార్జి
**ముహమ్మద్ ముజాహిద్**

సబ్ ఎడిటర్
**యాఖూబ్ షర్ఫీ**

గ్రాఫిక్స్
**ఎల్. లక్ష్మీనారాయణ**
**ముహమ్మద్ రఫీఖ్**

సర్క్యులేషన్ మేనేజర్
**అబ్దుల్ జలీల్, 9704317015**

సేల్స్ మేనేజర్
**ముహమ్మద్ యాసీన్**
**9700255736**

# లోపల...

| | | |
|---|---|---|
| రమజాన్ ప్రాముఖ్యత | .... | 18 |
| ఆర్థిక న్యాయానికి పునాదులేసిన జకాత్ | .... | 19 |
| మండు వేసవిలో నిండు వసంతం రమజాన్ | .... | 22 |
| సమాజ శ్రేయస్సుకు, సంతులనానికి ...అత్యంతావసరం | .... | 24 |
| మానవీయ జీవనికి ధర్మదాయి ఖుర్ఆన్ | .... | 26 |
| మార్పు కోసమే రమజాన్ | .... | 30 |
| కర్తవ్య బోధన | .... | 34 |
| షహ్రుల్ మవాసాత్ | .... | 37 |
| ఆధ్యాత్మిక ఉన్నతే ఉపవాస లక్ష్యం | .... | 38 |
| రోజాల సంకల్పం చేసుకుందాం | .... | 42 |
| రమజాన్ మాసంలో స్త్రీల బాధ్యతలు | .... | 46 |
| సహరీలో తింటేనే శుభాలు | .... | 50 |
| పేదల దోసిట్లో జకాత్ వరం | .... | 54 |
| రమజాన్ వసంతం | .... | 56 |
| రమజాన్‌లోని రేయింబవళ్ళ ప్రాముఖ్యత | .... | 58 |
| సన్మార్గ దర్శిని | .... | 62 |
| రమజాన్ మహత్యం | .... | 66 |
| శాంతి కారుణ్యాల మాసం | .... | 68 |
| ఉపవాసాల సాధన | .... | 70 |
| ఉపవాసం ప్రాముఖ్యత | .... | 72 |
| మంచిని పెంచు - చెడును నిర్మూలించు | .... | 76 |
| దివ్యఖుర్ఆన్ బోధనలు | .... | 78 |

## రమజాన్

మండు వేసవిలోన
వచ్చింది రమజాను
ఎండలున్నాయిలే
కాకోయి పరేషాను!

రోజాలు ఖుర్ఆను
అవుతాయి జామీను
నువు చేసె దువాకు
ఫరిష్తాలు ఆమీను!!

- యం.డి. ఉస్మాన్‌ఖాన్

# రమజాన్ ప్రాముఖ్యత

ఎస్.ఎమ్. మలిక్

భువిలో మానవ జననం అజ్ఞానాంధకారంలో జరగలేదు, ఆది మానవుడు సంపూర్ణ జ్ఞానకాంతితో సహా పుడమిపైన కాలు మోపాడు, ఆ ప్రథమ మానవుడు స్వయంగానే పరమ ప్రభువు, సృష్టికర్త ద్వారా జీవన మార్గదర్శనావళి గ్రహించి ఇహలోకంలో బ్రతుకు మొదలెట్టాడు. ఆ పిదప మానవ సంతతి పెరిగి వ్యాపించినకొద్దీ మానవాళి కొరకు దైవం పక్షాన, మానవులలో నుంచే దైవసందేశహరుల ప్రభవన జరుగుతూ వచ్చింది. భూలోకమంతటా మానవాళి ఏ ఏ రీతిలో ఎక్కడెక్కడ విస్తృతి పొందుతూ వచ్చిందో ఆయా భూప్రదేశాలలో దైవ సందేశహరులు మానవ మనుగడకు అవసరమయిన విధి నిషేధాలు నిర్దేశాలు అందజేస్తూ మానవ జీవితాన్ని కాంతిమంతం చేశారు. విభిన్న కాలాల్లో, విభిన్న ప్రదేశాలలో వ్యాపించిన లక్షలాది సంవత్సరాల మానవ చరిత్రలో, వేనవేల దైవసందేశహరులు ప్రభవించారు, మానవులకు వారి సృష్టికర్త తరపున ఆయనకు ఇష్టమయిన దైవ విధేయతా మార్గాన్ని బోధించారు.

మానవుడు కాలగమనంలో తన వ్యక్తిగత, సామాజిక, నాగరిక పరిణామాలను దాటుకుంటూ వృద్ధి వికాసాల కొత్తబాటలో అడుగు వేసే దశలో ఓ మలుపు వచ్చింది. సంస్కృతీ నాగరికతలు ప్రగతి మార్గాన పురోగమించే దశ ఉదయించింది. ఆ మలుపులోనే అరేబియా నేలలో దేవుని కడపటి సందేశదాత ప్రభవించారు. ఆయనకు విశ్వప్రభువు సన్నిధి నుంచి మానవాళి కొరకు అంతిమ మార్గదర్శనావళి కూడా అవతరించింది. ఆ పైన ఇక సందేశహరుల పరంపర నిలిచిపోయింది. దేవుని సందేశవాణి సయితం కడసారిగా దర్శనమిచ్చింది. ఆ అంతిమ సందేశమే దివ్య కుర్ఆన్.

దివ్య కుర్ఆన్ అవతరించిన నెల రమజాన్ నెల. ఈ నెలకు ప్రాముఖ్యత ఈ గ్రంథావతరణ వల్లనే ప్రాప్తమయింది. ఈ దైవగ్రంథం అవతరణకు కృతజ్ఞతగానే మానవులు ఈ నెల సాంతం ఉపవాసవ్రతం పాటించాలని ఆదేశమయింది. ఈ గ్రంథం భూమికగానే మానవులు తమ సృష్టికర్త, ప్రభువు, స్వామి అయిన దైవం సన్నిధిలో, నిశీధి ప్రశాంత వాతావరణంలో నిల్చొని ప్రార్థన చెయ్యాలని తరావీహ్ నమాజ్ విధించడం జరిగింది. ఈ గ్రంథం, దివ్య కుర్ఆన్ పారాయణం, దాని అవగాహనం, దాన్ని ఎరుగని మానవాళిలో దాని ప్రచురణం మానవులకు అవశ్యమయిన కర్తవ్యంగా నిర్ధారించడం జరిగింది.



ఈ గ్రంథం, విశ్వవ్యవస్థ సర్వం ఛిన్నాభిన్నమయి ప్రళయం సంభవించి, ఆ తరువాత విశ్వ పునర్జననం జరిగే వరకు మానవాళికి దైవం తరఫున అవతరించిన ఏకైక మార్గబోధనావళి కావడం చేత కృతజ్ఞతగా దైవంతో మానవులు దృఢమయిన సంబంధం ఏర్పరచుకోగలగాలని సూచించడం జరిగింది. దానికి ఆరాధనా విధులతోపాటు తోటి మానవుల అవసరాలను గుర్తించాలని, కలవారు లేమికి గురయిన వారి పట్ల తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలని, కరుణా స్వరూపుడయిన దేవుని దాసులయిన మానవులు తోటి మానవ సోదరుల పట్ల కనికరంతో వ్యవహరించాలని బోధించడం జరిగింది. తమకు కలిగినదాన్ని తోటి సోదరులతో పంచుకోవాలని ఉపదేశించడం జరిగింది. ఇదంతా జరగకపోతే రమజాన్ రాక, అది కడచిపోయిన పిదప జరుపుకునే పండుగ నిరర్థకమే సుమా!

అబ్దుల్ వాహెద్

# ఆర్థిక న్యాయానికి పునాదులేసిన జకాత్




**జకాత్** సెంటర్ ఇండియాను జమాఅతె ఇస్లామీహింద్ ప్రారంభించింది. మార్చి 26వ తేదీన జకాత్ సెంటర్‌ను జమాఅత్ అధ్యక్షులు జనాబ్ సాదతుల్లా హుస్సేనీ ప్రారంభించారు. ఢిల్లీలోని జమాఅత్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో జకాత్ సెంటర్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జమాఅత్ అధ్యక్షులు మాట్లాడుతూ ఇస్లాంలోని ఐదు మూల స్తంభాల్లో ఒకటైన జకాత్ కేవలం ఒక ఆరాధన మాత్రమే కాదని, ఇది వ్యక్తిగత ఆధ్యాత్మిక ప్రక్షాళనకు మార్గమని అన్నారు. జకాత్ చెల్లింపు, పంపిణీల విషయమై ముస్లిం సమాజంలో మరింత అవగాహన పెరగవలసిన అవసరం ఉందని చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన జకాత్ సెంటర్ వెబ్‌సైట్ **www.zakatcenterindia.org**ను కూడా ప్రారంభించారు. ఈ వెబ్‌సైటులో ముస్లిముల ధార్మిక విధి అయిన జకాత్ గురించి సమగ్ర సమాచారం అందుబాటులో ఉంది. స్థోమత కలిగిన ముస్లిములంటే ఎవరు? ఎవరు జకాత్ చెల్లించాలి? ఎవరికి ఇవ్వాలి? ఎంత ఇవ్వవలసి ఉంటుంది? వగైరా ప్రశ్నలకు సమాధానాలు ఈ వెబ్‌సైటులో ఉన్నాయి.

జమాఅతె ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు, జకాత్ సెంటర్ చైర్మన్ అమీనుల్ హసన్ మాట్లాడుతూ ఈ మొత్తం వ్యవస్థ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా ఉంటుందని చెప్పారు. జకాత్ సెంటర్ వెబ్‌సైటు ఆన్‌లైన్ పేమెంట్ గేట్ వేతో ఇంటిగ్రేట్ చేయడం జరిగిందని అన్నారు. చెల్లింపులు సులభతరం చేయడానికి క్యూఆర్ కోడ్ వెసులుబాటు కూడా ఉంది.

ఈ సందర్భంగా జకాత్ సెంటర్ ట్రస్టీ డా. ముహియుద్దీన్ గాజీ మాట్లాడుతూ ఇస్లాంలో జకాత్ వ్యవస్థ గురించి వివరించారు. జకాత్ సెంటర్ కార్యదర్శి అబ్దుల్ జబ్బార్ సిద్దీకీ మాట్లాడుతూ ముస్లిం సమాజంలోని నిరుపేదలను ఆదుకోవడంతో పాటు జకాత్ సెంటర్ వల్ల దేశంలో పేదరికాన్ని పారదోలే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం దేశంలో పేదరికం అధికంగా ఉంది. చాలా మంది దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. జకాత్ సెంటర్ లక్ష్యాల గురించి ఆయన వివరించారు.

1 . ధనికుల నుంచి సంపద పేదవారికి పంపిణీ కావడం వల్ల లభించే సామాజిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కలిగించడం.

2. దివ్య ఖుర్ఆన్ సూచనల ప్రకారం పేదలను ఆదుకునే ఉన్నతోద్దేశ్యంతో జకాత్, ఉష్ర్ నిధులను సేకరించి నిర్వహించడం.

3. పేదల సంక్షేమానికి అవసరమైన పెన్షన్లు, రేషను, స్కాలర్ షిప్పులు, స్టయిఫండ్లు, ఉపాధిసహకారం, వైద్యసహాయం అందించడం.

4. కేవలం జకాత్ పొందే హక్కు ఉన్నవారి ప్రయోజనాల కోసం సంస్థలను స్థాపించి నిర్వహించడం.

5. జకాత్ కార్యక్రమాల నిధుల సేకరణకు ఉపకరించే వినూత్న పద్ధతులు, వ్యూహాలను తెలుసుకోడానికి పరిశోధనలను ప్రోత్సహించడం.

జకాత్ సెంటరు వెబ్‌సైటులో జకాత్‌కు సంబంధించిన వివరాలన్నీ ఉన్నాయి. జకాత్ అంటే ఏమిటి? నిసాబ్ (జకాత్ చెల్లించే వ్యక్తి ఆర్థిక స్థోమత, జకాత్ పొందే వ్యక్తి ఆర్థిక స్థోమత వివరాలు) అంటే ఏమిటి? జకాత్ కాలిక్యులేటర్, స్కీములు, బ్యాంకు వివరాలు వగైరా అన్నీ ఉన్నాయి.

జకాత్ అంటే శాబ్దిక అర్థం శుభ్రం చేయడం. తన వద్ద ఉన్న సంపదలో రెండున్నర శాతం జకాత్‌గా చెల్లించడం ద్వారా సంపదను శుద్ధి చేసుకోవడమే జకాత్. ఇది తప్పనిసరిగా చేయవలసిన దానం.

ఆక్స్‌ఫామ్ సంస్థకు స్ట్రాటజిక్ అడ్వయిజర్‌గా పనిచేసిన డంకన్ గ్రీన్ గ్లోబల్ హ్యూమానిటేరియన్ అసిస్టెన్స్ ప్రచురించిన "యాన్ యాక్ట్ ఆఫ్ ఫెయిత్" నివేదికను చదివాడు. ఆ నివేదిక ప్రకారం:

ప్రపంచవ్యాప్తంగా మానవీయ సహాయం అవసరమైన సంక్షోభాలు అనేకం తలెత్తుతున్నాయి. అంతర్జాతీయ మానవీయ సహకారం కోసం నిధులు పెరుగుతున్నప్పటికీ అవి సరిపోవడం లేదు. చాలా మందికి తెలియకుండానే ఒక గొప్ప ధార్మిక విధి రూపంలో జకాత్ నిధులు మానవీయ సహకారాన్ని అందిస్తున్నాయి. ఇస్లామీయ సోషల్ ఫైనాన్సింగ్ ఇది. మానవీయ సహాయానికి అవసరమైన నిధులను అందించే ఇలాంటి సోషల్ ఫైనాన్సింగ్ టూల్స్ ఇస్లాములో చాలా ఉన్నాయి. ఈ విషయమై గ్లోబల్ హ్యూమానిటేరియన్ అసిస్టెన్స్ సేకరించిన డాటా ప్రకారం:

స్వచ్ఛంద సంస్థల ద్వారా 2013లో 434 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే 2900 కోట్ల రూపాయల ఇస్లామీయ మానవీయ సహకార నిధులు పంపిణీ అయ్యాయి. ఇవి స్వచ్ఛంద సంస్థల ద్వారా పంపిణీ అయిన నిధులు. ఇందులో జకాత్ ఇతర సదఖాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థల వంటి అధికార సంస్థలు సేకరించిన జకాత్ నిధుల విషయానికి వస్తే, ముస్లిం దేశాల్లోనే ఇలా ప్రభుత్వ సంస్థలు జకాత్ నిధులను



సేకరించడం జరుగుతుంది. ఇండోనేషియా, మలేషియా, ఖతర్, సౌదీ అరేబియా, ఎమన్ దేశాల డాటాను గ్లోబల్ హ్యూమాని టేరియన్ అసిస్టెన్స్ సేకరించింది. ప్రపంచ ముస్లిం జనాభాలో 17 శాతం ఈ దేశాల్లో ఉంది. ఈ దేశాల్లో వసూలు చేయబడిన జకాత్ నిధులు ఏటా 5.7 బిలియన్ అమెరికన్ డాలర్లు. 38088 కోట్ల రూపాయలు. ఇది కేవలం 17 శాతం ముస్లిం జనాభా ఉన్న దేశాల జకాత్ నిధుల వివరాలు. మొత్తం ముస్లిముల జకాత్ నిధులు, ఇతర సదఖాల నిధులు కూడా కలుపుకుంటే ఈ మొత్తం ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు. సేకరించిన డాటా ప్రకారం తెలిసిన మరో విషయమేమంటే, జకాత్ నిధుల్లో 23 నుంచి 57 శాతం వరకు మానవీయ సహకారం కోసం వాడుతున్నారు. ఇప్పుడు జకాత్ వ్యవస్థ, జకాత్ ద్వారా పంపిణీ అయ్యే నిధుల గురించి మొత్తం ప్రపంచం మాట్లాడుతోంది. 2012లో జరిగిన ఒక సర్వే ప్రకారం 200 బిలియన్ డాలర్లు అంటే 1336410 కోట్ల రూపాయల నుంచి 1 ట్రిలియన్ డాలర్లు అంటే 66,82,050 కోట్ల రూపాయల వరకు ఏటా జకాత్ పంపిణీ అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా 2011లో పంపిణీ అయిన మానవీయ సహాయం 13 బిలియన్ డాలర్లు అంటే, 86,866 కోట్ల రూపాయలు మాత్రమే. జకాత్ రూపంలో పంపిణీ అయ్యే సహాయం దీనికన్నా దాదాపు 15 రెట్లు ఎక్కువ. అసలు మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా దేశాల మొత్తం స్థూల జాతీయోత్పత్తిలో రెండున్నర శాతం అంటే కనీసం 65 బిలియన్ అమెరికన్ డాలర్లు, అంటే 4,34,333 కోట్ల రూపాయలు ఉంటుంది. ఇది జకాత్ ఈ దేశాల్లో ఎంత ఉండవచ్చన్న బండ లెక్క. ప్రపంచ వ్యాప్తంగా ముస్లిముల జకాత్ లెక్కలు తీస్తే ఎంత ఎక్కువగా ఉంటుందో అంచనా వేయవచ్చు. 2004లో ఆర్థికవేత్త హబీబ్ అహ్మద్ జకాత్ నిధులను లెక్కించి ముస్లిం దేశాలు జకాత్ నిధులను సక్రమంగా వినియోగిస్తే పేదరికం అన్నదే ఉండదని వివరించాడు.

డంకన్ గ్రీన్ జకాత్ ప్రత్యేకతను కూడా వివరించాడు. అన్ని మతధర్మాలు దానాన్ని ప్రోత్సహిస్తాయి. కాని జకాత్ విభిన్నమైనది. ఇది తప్పనిసరిగా చెల్లించవలసిందే. స్వచ్ఛందంగా ఇష్టమైతే ఇవ్వడం లేకపోతే లేదని తప్పించుకోవడం కుదరదు. అలాగే ఫిత్రా కూడా తప్పనిసరిగా ఇవ్వవలసిందే. ఈ సందర్భంగా డంకన్ గ్రీన్ ఆర్థిక అసమానత్వంపై పుస్తకం రాసిన థామస్ పికెటిని ప్రస్తావిస్తూ, ఇస్లాములో జకాత్ రూపంలో మనకు సంపద పన్ను ఆల్రెడీ ఉందన్న విషయం ఆయనకెవరైనా చెప్పండయ్యా అన్నాడు. అంతేకాదు, ప్రపంచంలో ప్రతి నలుగురిలో ఒకరు తప్పనిసరిగా ఈ పన్ను చెల్లిస్తున్నారు. ప్రపంచ జనాభాలో ముప్పయి శాతం ముస్లిములున్నారు.

ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కుంటుంది. అనేక దేశాల్లో ప్రజలు అనేక మంది క్లిష్ట పరిస్థితుల్లో దయనీయంగా బతుకుతున్నారు. సహాయ సహకారాల కోసం ఎదురు చూస్తున్నారు. ఇలా ఎదురు చూస్తున్న ప్రజల్లో ముస్లిములు కూడా ఉన్నారు. జకాత్ ఇచ్చే వారంతా ముస్లిములే. అందువల్లనే ప్రపంచ వ్యాప్తంగా మానవీయ సహకారానికి జకాత్, సదకా నిధులను కూడా ఉపయోగిస్తున్నారు. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ దేశాలు 2013లో అంతర్జాతీయ మానవీయ సహకారానికి అందించిన మొత్తం 2.2 బిలియన్ డాలర్లు అంటే 14700 కోట్ల రూపాయలు.

అంతర్జాతీయంగా మానవ సహకారాన్ని అందించే సంస్థలు ఇప్పుడు నిధుల కోసం జకాత్, సదకాల వైపు కూడా చూస్తున్నాయి. డంకన్ గ్రీన్ మరో మంచి మాట కూడా చెప్పాడు. పాశ్చాత్యులు డిజైన్ చేసిన మానవీయ సహకారం కోసం జకాత్ నిధులను సేకరించడానికి ప్రయత్నాలు చేయడంతో పాటు, అసలు ఇస్లాములో మానవీయ సహకారానికి చూపించే దిశానిర్దేశనం ఏమిటో కూడా నేర్చుకోవాలని అన్నాడు. ఇంతకు ముందు చెప్పినట్లు థామస్ పికెటీ చాలా గొప్ప ఆర్థికవేత్త అయినప్పటికీ, సంపద పంపిణీలో అసమానత్వం గురించి ఆయన ఆందోళన, ఆవేదన చెందినప్పటికీ, ఆయనకు ఇస్లాం ప్రతిపాదించిన సంపద పంపిణీ గురించి తెలియదు. అందుకే డంకన్ గ్రీన్ ఆయనకు ఈ విషయం ఎవరైనా చెబితే బాగుండును అన్నాడు. అలాగే మానవీయ సహకారం ఎలా ఉండాలన్న విషయంలోను ఇస్లామ్ దారి చూపిస్తుంది.

"మీరు దెప్పిపొడిచి, గ్రహీత మనస్సును గాయపరచి మీ దాన ధర్మాలను మట్టిలో కలపకండి." (అల్ బఖర: 262)

దానం చేయడం అంటే ఎదుటి వాడికి ఉపకారం చేయడం కాదు, అది పుచ్చుకునేవాడి హక్కు, ఇచ్చేవాడి బాధ్యత అన్న భావన ఇస్లామ్‌లో ముఖ్యమైనది. వివక్ష, పక్షపాతం లేకుండా అధ్యయనం చేస్తే ఇస్లాము నుంచి ప్రపంచం చాలా నేర్చు కోవచ్చు.

(The legislation of Quran will spread all over the world, because it agrees with the mind, logic and wisdom- Leo Tolstoy) ✦



ముహమ్మద్ ఉస్మాన్ ఖాన్

# మండు వేసవిలో నిండు వసంతం రమజాన్

**పవిత్ర రమజాన్** ప్రారంభవేళ.. పగలంతా ఉపవాసాలు.. సాయంత్రం ఇఫ్తార్ విందులతో వీధులన్నీ కళకళలాడుతున్నాయి. పిల్లలూ పెద్దల హడావిడితో వాతావరణమంతా సందడిగా మారింది. మండువేసవిలోనూ నిండు వసంతం కుండపోతలా వర్షిస్తోంది. మానవుల పాపాలను కడిగి, పునీతం చేసే పవిత్ర రమజాన్ నెల ప్రారంభమైంది. మనిషిలోని దుర్లక్షణాలను హరింపచేసి, ప్రేమ, దయ, జాలి, కరుణ, సానుభూతి వంటి సానుకూల భావనలను పెంపొందింపచేసే పవిత్ర రమజాన్ మానవాళికి సరైన జీవన సూత్రాలను ప్రబోధించే మార్గదర్శి. రమజాన్ ఒక అలౌకిక భావన. తేజోమయ ఆధ్యాత్మిక తరంగం. సత్కార్యాల సమాహారం. వరాల వసంతం. మండు వేసవిలో నిండు వసంతం. మానసిక, ఆధ్యాత్మిక వికాసానికీ, జీవన సాఫల్యానికి అవసరమైన సమస్తమూ దీనితో ముడివడి ఉన్నాయి. రమజాన్‌లో పవిత్రఖురాన్ గ్రంథం అవతరించింది. సమస్త మానవాళికీ ఇది ఆదర్శ ప్రబోధిని. కారుణ్య సంజీవిని. మార్గప్రదాయిని. రమజాన్‌లో ఉపవాసాలు విధిగా నిర్ణయించ బడ్డాయి. ఇవి మానవుల్లో దైవభక్తినీ, దైవభీతినీ ప్రోదిచేస్తాయి. స్వర్గానికి బాటలు వేస్తాయి. వెయ్యి నెలల కన్నా విలువైన రాత్రి 'షబేఖద్ర్' కూడా రమజాన్‌లోనే ఉంది. ఈ ఒక్కరాత్రి ఆరాధన వెయ్యి నెలల ఆరాధన కన్నా మేలైనది. రమజాన్‌లో సత్కార్యాల ఆచరణ ఎక్కువగా కనబడుతుంది. దుష్కార్యాలు ఆగిపోతాయి. సమాజంలో చక్కని ఆహ్లాదకరమైన మార్పు కనిపిస్తుంది. ఐదుపూటల నమాజుతోపాటు, అదనంగా తరావీహ్ నమాజులు ఆచరించబడతాయి. సాధారణ దానధర్మాలతోపాటు, 'ఫిత్రా' అనబడే ప్రత్యేక దానం కూడా రమజాన్‌లోనే చెల్లిస్తారు. దీనివల్ల సమాజంలోని పేదసాదలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. చాలామంది 'జకాత్' కూడా రమజాన్‌లోనే చెల్లిస్తారు. ఇది కూడా పేదల అవసరాలు తీర్చడంలో గణనీయంగా తోడ్పడుతుంది. అంతేకాదు, రమజాన్ నెలతో అనుసంధానమై ఉన్న విషయాలు అనేకం ఉన్నాయి. ప్రధాన ఆరాధన, ప్రత్యేక ఆరాధన మాత్రం 'రోజా' (ఉపవాసవ్రతం)యే. దేవుడు ఈ నెలను బహుళ ప్రయోజనకారిగా తీర్చిదిద్దాడు. కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందే ప్రయత్నం చెయ్యాలి. నిజానికి ఉపవాస వ్రతమన్నది కేవలం ముహమ్మద్ ప్రవక్త అనుచరులకు మాత్రమే, అంటే ముస్లింలకు మాత్రమే పరిమితమైన ఆరాధన కాదు. ఇది సార్వకాలికమైన, సార్వజనీనమైన ఆరాధన. దీనికి చాలా ఘనమైన, ప్రాచీన సామాజిక నేపథ్యం ఉంది. ఇది అనాదిగా అన్ని కాలాల్లో, అన్ని సమాజాల్లో చెలామణిలో ఉన్నట్లు దైవగ్రంథం పవిత్ర ఖురాన్ చెబుతోంది. 'విశ్వాసులారా..! పూర్వప్రవక్తల అనుయాయులకు ఏ విధంగా ఉపవాసాలు విధించబడ్డాయో, అదేవిధంగా ఇప్పుడు మీరు కూడా విధిగా ఉపవాసాలు పాటించాలని నిర్ణయించాము. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది.' (2 : 183) అంటే, ఉపవాస వ్రతం కేవలం ఈనాటి ముస్లిం

సముదాయానికి మాత్రమే ప్రత్యేకమైనది, పరిమితమైనది కాదని, పూర్వకాలం నుండీ ఆచరణలో ఉన్న సనాతన ధర్మాచారమని మనకు అర్థమవుతోంది. ఈ రోజు కూడా ప్రపంచంలోని అన్ని దేశాల్లో అన్ని జాతులు, అన్ని మతాల వారిలో ఏదో ఒక రూపంలో ఈ సంప్రదాయం కొనసాగుతూ ఉంది. మానవ సమాజంలో మంచి, మానవీయత, భయభక్తుల వాతావరణాన్ని జనింప జేయడం, విస్తరింపజేయడమే ఈ ఉపవాసాల ఆచరణలోని అసలు ఉద్దేశ్యం. అందుకే దేవుడు సృష్టిలో ఏ జీవరాసికీ ఇవ్వనటువంటి ప్రత్యేకత, బుద్ధికుశలత, విచక్షణా జ్ఞానం ఒక్కమానవుడికే ప్రసాదించాడు. కాని మనిషి తన స్థాయిని గుర్తించక, దేవుడు ప్రసాదించిన బుద్ధిజ్ఞానాలను, శక్తియుక్తులను దుర్వినియోగపరుస్తూ, ఇష్టానుసారం జీవితం గడుపుతూ కోరి కష్టాలను కొని తెచ్చుకుంటున్నాడు. ఎలా బ్రతికినా ఇహలోక జీవితం సుఖంగా, సాఫీగా గడిచిపోతున్నదంటే ఇక ఏం చేసినా చెల్లిపోతుందని కాదు. ఏదో ఒకనాడు వీటన్నిటికీ దైవం ముందు హాజరై సమాధానం చెప్పుకోవలసి ఉంటుంది, ఫలితం అనుభవించవలసి ఉంటుంది. అందుకని మానవుడు తన స్థాయిని గుర్తించాలి. మానవ సహజ బలహీనతల వల్ల జరిగిన తప్పుల్ని తెలుసుకోవాలి. పశ్చాత్తాపంతో దైవం వైపునకు మరలి సత్కార్యాల్లో లీనమైపోవాలి. దానికోసం పవిత్ర రమజాన్‌కు మించిన అవకాశం మరొకటిలేదు. ఈ నెలలో సత్కార్యాల పుణ్యం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతుంది. గోరంత చేసి కొండంత పొందవచ్చు. ఒక నఫిల్‌కు సున్నత్‌తో సమానంగా, సున్నత్‌కు ఫర్జ్‌తో సమానంగా, ఒక పర్జ్‌కు 70 ఫరజ్‌లతో సమానంగా పుణ్యఫలం లభిస్తుంది. మానవుడి ప్రతి ఆచరణకు పది నుండి ఏడు వందల రెట్ల వరకు పుణ్యఫలం పెరిగిపోతుంది. అయితే ఒక్క ఉపవాసం మాత్రం వీటన్నిటికంటే అతీతం, ప్రత్యేకం. దీనికి ఒక పరిమితి అంటూ లేదు. ఉపవాసం యొక్క ప్రతిఫలం అనంతం. అనూహ్యం. విశ్వప్రభువైన అల్లాహ్ తన అనంత ఖజానాలోంచి ఉపవాస ప్రతిఫలాన్ని స్వయంగా తానే అనుగ్రహిస్తానంటున్నాడు. అల్లాహుఅక్బర్ .!

కనుక అత్యంత భక్తిశ్రద్ధలతో రోజా పాటించి పరమ ప్రభువైన అల్లాహ్ నుండి నేరుగా ప్రతిఫలాన్ని అందుకొనే ప్రయత్నం చెయ్యాలి. మనసా, వాచా, కర్మణా త్రికరణ శుద్ధితో ఉపవాసాలు పాటించేవారి అంతర్గతంతో పాటు, బాహ్యశరీరంలోని పవిత్రాత్మ నిత్యం జాగృతమై ఉంటుంది. అనుక్షణం వారు అప్రమత్తంగా ఉంటూ, అన్ని రకాల దోషాల నుండి పవిత్రంగా, పరిశుద్ధంగా ఉండడానికి ప్రయత్నిస్తారు. అయినప్పటికీ మానవసహజ బలహీనత వల్ల ఏవో చిన్నచిన్న పొరపాట్లు దొర్లిపోవచ్చు. ఇలాంటి చిన్నాచితకా పొరపాట్ల నుండి ఉపవాసాన్ని దోషరహితంగా, లోపరహితంగా తీర్చిదిద్దడానికి ముహమ్మద్ ప్రవక్త(స) ఫిత్రాలు చెల్లించమని ఉపదేశించారు. వీటివల్ల మరో గొప్ప సామాజిక ప్రయోజనం కూడా ఉంది. సమాజంలోని పేదసాదలకు ఈ ఫిత్రాల ద్వారా కాస్తంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. అందుకే ప్రవక్త మహనీయులు ఫిత్రా దానాన్ని 'దీనులు, నిరుపేదల భృతి' అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆనందంతో, సుఖసంతోషాలతో జీవితం గడుపుతూ, పరలోక సాఫల్యం పొందాలన్నది ఇస్లామ్ ఆశయం.

అందుకే జకాత్, ఫిత్రా, సద్‌ఖ, ఖైరాత్ అంటూ రకరకాల దానధర్మాలను ప్రోత్సహిస్తూ, సమాజంలో పేదరిక నిర్మూలనకు నిర్దిష్టమైన కార్యాచరణను ప్రతిపాదించింది. పవిత్ర ఖురాన్ మార్గదర్శకంలో, ప్రవక్త వారి ఉపదేశానుసారం మనం మన జీవితాలను సమీక్షించుకుంటే, సంస్కరణ ఎక్కడ అవసరమో గుర్తించే వీలుకలుగుతుంది. తద్వారా ఆచరణకు మార్గం సుగమం అవుతుంది. ఇలాంటి స్వీయ సమీక్షకు, సింహావలోకనానికి రమజాన్ కంటే మంచి తరుణం మరొకటి ఉండబోదు. అల్లాహ్ అందరికీ రమజాన్ శుభాలను సొంతంచేసుకునే సద్బుద్ధిని ప్రసాదించమని వినమ్రంగా వేడుకుందాం. ✦

రంజాన్ శుభాకాంక్షలు
మీరు తప్పనిసరిగా మంచిని ఆదేశిస్తూ ఉండండి. మరియు చెడును నిరోధిస్తూ ఉండండి. (తిర్మిజీ)
Mohammed Anwar Pasha
+91 - 9676814394
ASSAM TEA COMPANY
Tea Shope
Opp.Iqbal Minar, MedakRoad, Siddipet, 502 103, Telangana.



సయ్యద్ హుస్సైన్

## సమాజ శ్రేయస్సుకు, సంతులనానికి

# చిత్తశుద్ధి, విత్తశుద్ధి అత్యంతావసరం

**పరిశుద్ధత** అనేది కొన్నిచోట్ల మాత్రమే కాదు, అన్నిచోట్లా అవసరమే. శరీర పరిశుభ్రత, మనసు పరిశుద్ధత, మాటలో పరిశుద్ధత, ఆహారంలో పరిశుద్ధత ఇలా అన్నిచోట్లా పరిశుద్ధత మనిషికి అత్యంతావసరం. మాటల్లో చేతల్లో పరిశుద్ధత లేకుంటే సమాజంలో మనిషి పట్ల నమ్మకం పోతుంది. మనం తీసుకునే ఆహారంలో పరిశుద్ధత లోపిస్తే అంటే కల్తీ ఆహారం తీసుకుంటే అది మన ఆరోగ్యానికి హానికరం, అలాంటి ఆహారం తీసుకున్న ఫలితంగా మనిషి వ్యాధిగ్రస్తుడవుతాడు. భక్తిప్రపత్తులతో మనం దేవుణ్ణి ప్రార్థించాలన్నా శారీరక శుభ్రతతో పాటు మనస్సును కూడా నిర్మలంగా, శుభ్రంగా ఉంచుకోవాలి. చెడు తలంపులతో దైవాన్ని ప్రార్థించినా అది అంగీకరించబడదు.

మానవ మనుగడకు, అభివృద్ధికి సంపద అత్యంతావసరం. మనిషిని సృష్టించిన దేవుడు, మనిషికి సంపదను సృష్టించే ఎన్నో మార్గాలను చూపించాడు. వ్యవసాయం ద్వారా, పరిశ్రమల ద్వారా, చేతి వృత్తుల ద్వారా, పశువుల పెంపకం ద్వారా, ఇంకా మనిషి తెలివి తేటలతో సమాజంలో సంపద వృద్ధీ వికాసం చెందుతుంది. ఈ సంపద కేవలం ఒక్క మనిషి కష్టపడినంత మాత్రానే వృద్ధిచెందదు. మనిషికి మనిషి ఏదో ఒక రూపేణ తోడ్పాటు అందిస్తేనే ఈ సంపద వృద్ధిచెందుతుంది.

మనిషి శారీరకంగా, మానసికంగా పరిశుభ్రతనొందే మార్గాలతో పాటు తాను సంపాదించే సంపద కూడా పరిశుభ్రమవ్వాలనే ఒక మార్గాన్ని కూడా తెలిపాడు దేవుడు. అదే జకాత్ వ్యవస్థ. సంవత్సరానికొకసారి మనం రమజాన్ నెలలో రోజాలను పాటించి శారీరకంగా, మానసికంగా పరిశుద్ధమై భౌతికంగా, నైతికంగా మార్పు చెందుతూ ఉంటాం. నిత్య జీవితంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుంటూ ఒక నెల రోజుల పాటు ఎంతో నిష్టాగరిష్టలతో రోజాలు పాటించి శారీరకంగా, మానసికంగా మన ప్రవర్తనలో పరివర్తనను సాధిస్తాం. ఈ పరివర్తనా పరిమళాన్ని మిగతా పదకొండు నెలలపాటు మన ఆచరణ ద్వారా నిరూపించే ప్రయత్నం చేస్తుంటాం. అయితే దీనితో పాటు మనం సంపాదించిన సొమ్ము లేక సంపదను కూడా పరిశుద్ధపరచుకుంటే అది మన వద్ద పదిలంగా ఉంటుంది. జకాత్ అంటే పరిశుద్ధత, పవిత్రత అని అర్థం. సంపదను పరిశుద్ధం చేసుకోవాలంటే జకాత్ చెల్లించాలి. ఈ జకాత్ ఏ పద్దు బాపతు ఎంత చెల్లించాలనే విషయాన్ని కూడా దేవుడు చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ (స) ద్వారా మనకు తెలియజేశాడు. మనిషి అవసరాలు తీరాక సంవత్సరంపాటు మిగిలివున్న సంపద; అంటే అది కరెన్సీ రూపంలో గానీ, వస్తువుల రూపంలో, వ్యవసాయ ఉత్పత్తుల రూపంలో, పశు సంపద రూపంలో, మరేదైనా సరే సంపదగా పరిగణించబడిన ప్రతి దానిపై జకాత్ చెల్లించవలసి వుంటుంది. ఈ జకాత్ కూడా కేవలం నూటికి రెండున్నర శాతం మాత్రమే. దీనిద్వారా ఇటు మన సంపదా పరిశుభ్రమవుతుంది అటు సమాజంలో ఉన్న పేదలు, అగత్యపరుల అవసరాలు కూడా

తీరుతాయి. సమాజ శ్రేయస్సుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది. పేదలకు సహాయకారిగా మారుతుంది. దీనిద్వారా మన ఆరాధనలు దేవుని వద్ద అంగీకరించబడడమే కాకుండా, మన సంపదకు రక్షణ ప్రాప్తమవుతుంది.

దానధర్మాలు పాపహరణకు కారణం, దానం చేయటం అనేది మనిషి ఇష్టాయిష్టాలపై ఆధారపడివుంది. కాని జకాత్ విధిగా చెల్లించాల్సిన దానం. దీని ద్వారా మనిషి పరలోకంలో స్వర్గసుఖాలను పొందుతాడు. జకాత్ చెల్లించకుండా సంపదను ప్రోదిచేసుకుంటూ పోతే ఆ సంపదే రేపు మరణానంతరం పరలోకంలో మనిషి పాలిట పెద్ద సంకటంగా, అతని కంఠపాశంగా మారుతుంది. స్వర్గప్రవేశానికి అడ్డుగోడగా నిలుస్తుంది.

Where wealth accumulates Man decay (ఎక్కడ సంపద పోగుపడుతుందో అక్కడ మానవత్వం మనజాలదు) అనేది నేటి ఆధునిక యుగపు నినాదం.

కాని 14వందల సంవత్సరాలకు పూర్వమే ఖుర్ఆన్‌లో "సంపద మీ ధనవంతుల మధ్యనే పరిభ్రమించరాదు" (59.అల్ హష్ర్ : 7) అని మానవుని సృష్టికర్త, సర్వోన్నతుడైన దేవుడు సెలవిచ్చాడు. శరీరంలో రక్తప్రసరణ అన్ని అవయవాలకు సరఫరా అయితేనే మనిషి శారీరకంగా ఆరోగ్యవంతంగా వుంటాడు. అలాగే సంపద కూడా సమాజంలో పరిభ్రమిస్తూ వుండాలి. అలా జరగడం లేదు కాబట్టే Rob the Rich and Save the Poor అనే నినాదాలు పుట్టుకొచ్చాయి. నేటి ఆధునిక యుగపు పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదల శ్రమ ఆధారంగా ధనవంతులు మరింతగా ధనవంతులై, పేదలు మరింత పేదలై పోతున్న విషయాన్ని మనం నేడు చూస్తున్నాం. ఇది సమాజ వికసనకు శ్రేయస్కరం కాని లక్షణం.

ఇదే విషయాన్ని దివ్య ఖుర్ఆన్ ద్వారా దేవుడు ఇలా సెలవిస్తున్నాడు :

అల్లాహ్ తన అనుగ్రహాన్ని (సంపదను) విరివిగా ప్రసాదించినప్పటికీ పిసినారితనం చూపేవారు, ఈ పిసినారితనం తమకు మేలైనదని భావించరాదు. కాదు, ఇది వారి కొరకు ఎంతో హానికరమయినది. వారు తమ లోభత్వంతో కూడబెడుతూ ఉన్నదే ప్రళయం నాడు వారి పాలిట కంఠపాశం అవుతుంది. (ఆలి ఇమ్రాన్ : 180)

మరోచోట ఖుర్ఆన్‌లో ఇలా పేర్కొనబడింది : "అల్లాహ్ ప్రసన్నత పొందే ఉద్దేశ్యంతో, మీరు ఇచ్చే జకాత్ - దానిని ఇచ్చేవారే వాస్తవంగా తమ సంపదను వృద్ధి చేసుకుంటారు." (30.అర్ రూమ్ : 39)

"ఒక సంపదలో నుండి జకాత్ తీయక అది ఆ ధనంలోనే మిశ్రమమయి ఉంటే, చివరికి అది ఆ ధనాన్ని సర్వనాశనం చేసివేస్తుంది" అని మహాప్రవక్త (స) చెప్పగా నేను విన్నాను అని హజ్రత్ ఆయిషా (రజిఅన్హా) ఉల్లేఖించారు. (మిష్కాత్)

మొత్తం మీద తెలిసేదేమంటే, జకాత్ చెల్లించడమనేది సంపన్నులు చెల్లించే పన్నూ కాదు, ఇంకా అది పేదలకు వేసే భిక్షా కాదు, జకాత్ చెల్లించడమనేది ధనికుల బాధ్యత. సంపన్నులు ఈ విషయాన్ని గ్రహించి సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తెరిగి దాన్ని సదాశయంతో చెల్లిస్తే అది వారికి మరణానంతరం స్వర్గసుఖాలను అనుభవించే మార్గాన్ని సుగమం చేస్తుంది. ఆరోగ్యవంతమైన దేహంలో కేవలం రక్తవృద్ధి మాత్రమే కాదు, రక్తశుద్ధీ అవసరమే. అలాగాకుంటే దేహారోగ్యం కుంటుపడుతుంది. అదేవిధంగా తమ సంపద పరిశుద్ధతను, పరిరక్షణను కోరుకునేవారు జకాత్ చెల్లించడం ఇహపరలోకాల దృష్ట్యా శ్రేయస్కరం. ✦


Cell: 9182523104 Cell: 98665 56878



BISMILLAH
FRESH CHICKEN
WHOLE SALE & RETAIL
బిస్మిల్లా
ఫ్రెష్ చికెన్
హోల్ సేల్ & రిటేల్
వివాహాది శుభకార్యాలకు ఆర్డర్లపై సప్లై చేయబడును.
మెయిన్ రోడ్, రాయపర్తి (మం), వరంగల్ జిల్లా.



సయ్యిద్ అబ్దుస్ సలామ్ ఉమరీ

# మానవీయ జీవనికి ధర్మదాయి ఖుర్ఆన్

**ఖుర్ఆన్** అనే ఈ జ్ఞాన సాగరాన్ని వర్ణించడం ఎవరి తరమూ కాదు. ఈ గ్రంథరాజం తెలియపర్చే యథార్థాల వరకు, అద్భుత విషయాల వరకు చేరుకోవడానికి మనకి ఎన్ని యుగాలు అవసరమో తెలియదు. ఈ గ్రంథ విశిష్ఠత గురించి కలం కదిలించి వ్రాయడం అంటే- కొన్ని కోణాలను మనిషికి తెలిసిన జ్ఞానం, అనుభవం కొద్దీ గ్రహించి చెప్పడమే అవుతుంది. ఈ గ్రంథ జ్ఞానాన్ని ఏ కలం, మరే పుస్తకం ద్వారానూ ఇనుమడింప జేయలేము. ఇమామ్ ఫఖ్రుర్రాజీ (ర) ఇలా అభిప్రాయపడ్డారు: “ఖుర్ఆన్ అనే ఈ విజ్ఞాన భాండాగారమే గనక లేకపోయినట్లయితే ప్రపంచం మూడు వందల ప్రయోజనకర విద్యలను కోల్పోయి ఉండేది”.

ఆయన కాలం నాటికి విద్యల సంఖ్య బహుశా మూడు వందలే అయివుండొచ్చు. ప్రస్తుతం గనక మూడు వేలు, మూడు లక్షలు, లేదా అంతకు మించిన జన ప్రయోజనకర విద్యారకాలు ప్రాచుర్యంలో ఉన్నా వాటన్నింటికీ బీజ గ్రంథం పవిత్ర ఖుర్ఆనే అవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ మాటే పరమ పవిత్రుడైన అల్లాహ్ తెలియజేస్తున్నాడు: “భూమండలంలోని వృక్షాలన్నీ కలములుగా, సముద్రాలన్నీ సిరాగా మారినా, ఆపై వాటికి జతగా మరో ఏడు మహా సాగరాలను సిరాగా చేసినా అల్లాహ్ వాక్యాలు పూర్తి కావు. నిస్సందేహంగా అల్లాహ్ సర్వాధికుడు, వివేకవంతుడు”. (లుఖ్మాన్: 27)

మానవుడు సన్మార్గాన్ని వదలి సత్యం, ధర్మం, న్యాయాన్ని మరచి అంధకారంలో కొట్టు మిట్టాడుతూ, జీవితాన్ని వెళ్ళబోస్తున్నపుడు మానవునికి జీవనజ్యోతిలా వెలుగుతూ రుజుమార్గాన్ని చూపింది దివ్యఖుర్ఆన్. అది వచ్చిందే, “మిమ్మల్ని కారు చీకట్ల నుంచి వెలికితీసి కాంతి వైపు తీసుకుపోవడానికి తన దాసునిపై తేటతెల్లమైన ఆయతులను (వచనాలను) అవతరింపజేసినవాడు అల్లాహ్‌యే. నిశ్చయంగా ఆయన మీ యెడల మృదుస్వభావి, దయాశీలి.” (హదీద్: 9)

పవిత్ర ఖుర్ఆన్ మానవాళి పాలిట ఓ మహదానుగ్రహం. ప్రపంచంలోని మరే అనుగ్రహం దీనికి సరితూగదు. ఈ గ్రంథంలో భూత, భవిష్య, వర్తమానానికి సంబంధించిన సమాచారమూ ఉంది. సృష్టి, సృష్టి నిర్మాణం, సూర్యచంద్ర నక్షత్ర భ్రమణ వివరాలూ ఉన్నాయి. గత జాతుల, ప్రవక్తల ఆదర్శాలూ ఉన్నాయి. విశ్వాసుల మధుర ఫలం స్వర్గం, అవిశ్వాసుల దుష్ఫలం నరక ప్రస్తావనలూ ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే మనిషి ఇహపరాల సాఫల్యాలు, సభ్యతా సంస్కారాలు, గౌరవోన్నతులు, నీతినడవడికలు- అన్నీ ఈ ఉద్గ్రంథంతోనే ముడిపడి ఉన్నాయి. రాజాధిరాజు అయిన అల్లాహ్ ఈ గ్రంథ రాజం గురించి ఇలా సెలవిస్తున్నాడు: “ఓ ప్రవక్తా! మేము ఈ గ్రంథాన్ని నీపై అవతరింపజేశాము. అందులో ప్రతీ విషయం విశదీకరించబడింది. విధేయత చూపేవారికి ఇది మార్గదర్శకం, కారుణ్యం, శుభవార్త”.(నహ్ల్:89)

మానవాళికి విశ్వ ప్రభువు చేసిన మేళ్ళు అగణ్యం. మనిషికి ఆయన ప్రసాదించిన వరానుగ్రహాలు అసంఖ్యాకం. సృష్టిరాసుల పట్ల ఆయనకు గల ప్రేమ అనంతం. ఆయన మనిషి జీవికకు

అన్నపానీయాలను అనుగ్రహించడమేకాక, మనోభావాల్ని ప్రకటించే శక్తియుక్తులను కూడా ప్రసాదించాడు. ఇంకా మనిషి సంస్కృతీ నాగరికతల పురోభివృద్ధికి, క్రమవికాసానికి దోహదపడే సామగ్రిని అవనిలో పుష్కలంగా పొందుపరిచాడు.

అనన్య భౌతికానుగ్రహాలను మానవాళికి అందించిన ఆ పర మోన్నత ప్రభువు సర్వ విధాల మానవతపై దయదలచి సన్మార్గం చూపే, వారి ఆధ్యాత్మిక తృష్ణ తీర్చే, వారి ఆత్మలకు శక్తినిచ్చే ఏర్పాటు కూడా చేశాడు. అపురూప అనుగ్రహ ప్రదాత అయిన అల్లాహ్ ప్రవక్తలనే శ్రేష్ఠ గణం ద్వారా సమస్త మానవాళికి మార్గదర్శక నియమావళిని ప్రసాదించాడు. దైవప్రవక్తలందరికీ ఆయా కాలాలను బట్టి, అవసరాలను బట్టి గ్రంథాలను, ప్రవర్తనా నియమావళులను పంపుతూ వచ్చాడు. వారు ప్రజల జీవితాలను తీర్చి దిద్దేవారు. దైవభీతి, పరలోక భావనల ప్రాతిపదికగా మానవు లందరినీ ఏకత్రాటిపై తీసుకువచ్చి వారిలో నైతిక విప్లవాన్ని నూరి పోసేవారు. శాంతి సాధనకు వారు సమిధలయ్యేలా వారిని సమాయత్త పర్చేవారు.

ఈ మార్గదర్శక గ్రంథాలలో చిట్టచివరి గ్రంథం పవిత్ర ఖుర్‌ఆన్. ఖుర్‌ఆన్‌కు పూర్వం దైవ గ్రంథాలెన్నో అవతరించాయి. వాటి సంరక్షణా బాధ్యత అల్లాహ్ ఆయా సముదాయాల వారికి అప్పగించాడు. కానీ ఆ గ్రంథావలంబీకులు వాటి పట్ల ప్రదర్శిం చిన అలసత్వం కారణంగా, ఆ మతాధిపతులు స్వప్రయోజనాల కోసం వాటిలో మార్పుచేర్పులకు పాల్పడిన కారణంగా అవి తమ నిజ స్థితిని కోల్పోయాయి. దైవప్రోక్తంలో మానవ కల్పితాలు చోటుచేసుకున్న కారణంగా మానవాళి సహజంగానే వక్ర భాష్యాలకు పోయి శృతిమించి అపమార్గాన పడింది. మానవత అలా మార్గభ్రష్టత్వానికి లోనయినప్పుడల్లా మమతానురాగాలకు నిలయుడైన ఆ మాధవుడు మరో ప్రవక్తను, మరో జీవన విధానాన్ని పంపి, మరచిపోయిన పాఠాలను జ్ఞాపకం చేసే ఏర్పాటు చేసేవాడు.

ఈ మార్గదర్శక పరంపరలో కట్టకడపటి గ్రంథమే పవిత్ర ఖుర్‌ఆన్. కాలానుగుణంగా అవతరించిన ఆ గ్రంథాలు పరిమిత ప్రాంతానికి, పరిమిత జీవన విధానానికి చెందినవి. కానీ ఖుర్‌ఆన్ గ్రంథం అన్ని విధాల పరిపూర్ణమైనది. అది వచ్చిందే మానవాళిని కర్రి మబ్బుల నుండి వెలికి తీసి వెలుగులలో విహరింపజేసేందుకే.

### మనో రుగ్మత నివారిణి ఖుర్‌ఆన్

"ప్రజలారా! మీ ప్రభువు తరఫు నుంచి మీ దగ్గరకు హితోపదేశం వచ్చింది. అది హృదయాలలో ఉన్న వ్యాధుల నుంచి స్వస్థత నొసగేది. నమ్మేవారి కోసం మార్గదర్శకం, కారుణ్యం". (10: 57)

దైవ ధిక్కారం, సత్య తిరస్కారం, కాపట్యం, పదార్థ పూజ వల్ల మానవ హృదయాలకు పట్టిన వ్యాధులు- అసూయ, ఓర్వలేని

Ramdan Mubarak...



S.A.K. ARSHAD
Advocate, B.Sc., L.L.B.
National Secretary, Indian Youth Congress
Cell : 9177858888



SHAIK ASADULLA AHAMED
M.A., M.A., L.L.B., M.Phil., MJMC
Secretary & Correspondent : Andhra Kesari Degree College
Cell : 9393776316



S.M. ALAM
B.Com., MBA (HA) DOA, Ophthalmic Officer
Director : Chamber of Commerce
Cell : 9494486684

INDIAN OPTICALS
OPHTHALMIC OPTICIANS
Main Road, RAJAMAHENDRAVARAM, 9393776316

Hi-TECH EYE CARE CENTRE
Ophthalmic Opticians
+ Computerised Eye Testing
+ All Kinds of Ophthalmic Glasses & Quality Frames Available at Reasonable Price

VISION CARE CENTER
CONTACT LENCE CLINIC
Opp. Bharat Petrol Bunk, Near Hi-tech Bus Center, Kambala Cheruvu, Rajahmundry

తనం, స్వార్థం, అవకాశవాదం, ధనవ్యామోహం, అధికార వాంఛ, అహంకారం, దోపిడి మనస్తత్వం, అదుపు లేని లైంగిక కోర్కెలు, ఆవేశం, ప్రతీకార భావం మొదలయినవి ఎన్నో మానసిక రుగ్మతల నుంచి స్వస్థత నొసగే అమృతధార దివ్యఖుర్‌ఆన్. ఈ గ్రంథాన్ని విశ్వసించి, దీని బోధనల వెలుగులో జీవితం గడిపే వారు ప్రశాంతంగా, ఆనందంగా జీవిస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.

### సాటి లేని సంపూర్ణ సాహితీ భాండాగారం

"(ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: ఒకవేళ సమస్త మానవులు, యావత్తు జిన్నులు కలిసి ఈ ఖుర్‌ఆన్ వంటి గ్రంథాన్ని తేదలచినా - వారు ఒండొకరికి తోడ్పాటు అందజేసుకున్నా ఇటువంటి దానిని తీసుకురావటం వారి వల్ల కాని పని". (17: 88)

### సవ్యమైన బాట వైపు తీసుకెళ్ళే గ్రంథం

"నిశ్చయంగా, ఈ ఖుర్‌ఆన్ పూర్తిగా, సరిఅయిన (సవ్యమైన) మార్గం వైపునకు మార్గదర్శకత్వం చేస్తుంది. సత్కార్యాలు చేస్తూ ఉండే విశ్వాసులకు తప్పక గొప్ప ప్రతిఫలముందని శుభవార్తనూ అందజేస్తుంది". (ఇస్రా: 9 -10)

### సమస్త మానవాళికి ఖుర్‌ఆన్ సందేశం

"సర్వ మానవులకు ఇదొక సందేశం. వారిని హెచ్చరించాలనీ, యథార్థంగా దేవుడు కేవలం ఒక్కడే అని వారు తెలుసుకోవాలనీ, బుద్ధి ఉన్నవారు గ్రహించాలనీ ఇది పంపబడినది". (ఖుర్‌ఆన్ 14:52)

"ప్రవక్తా! నీ ప్రభువు తరపునుండి నీపై అవతరించిన దానిని ప్రజలకు అందజెయ్యి. ఒకవేళ నీవు ఆ విధంగా చెయ్యకపోతే, ఆయన ప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వహించనట్లే". (ఖుర్‌ఆన్ 5:67)

"మేము ఈ ఖుర్‌ఆనులో ప్రజలకు పలు విధాలుగా హితవు గరిపాము. కాని మానవుడు పరమ జగడాలమారి. వారి ముందుకు మార్గదర్శకత్వం వచ్చినప్పుడు, దానిని స్వీకరించకుండా, తమ ప్రభువు సన్నిధానంలో క్షమాభిక్షను కోరకుండా, అసలు వారిని ఏ విషయం వారించింది?" (ఖుర్‌ఆన్ 18:54,55)

"నీ ప్రభువు నీపై అవతరింపజేసిన ఈ గ్రంథం సత్యమని గ్రహించిన వ్యక్తి, ఈ యథార్థం పట్ల అంధుడైన వ్యక్తి -వారు ఉభ యులూ ఎలా సమానులు కాగలరు? హితబోధను వివేకవంతులు మాత్రమే స్వీకరిస్తారు". (ఖుర్‌ఆన్ 13:19) ✦


**అల్ హాఖ్ తెలుగు పబ్లికేషన్స్ తరపున పాఠకులకు రమజాన్ నెల శుభాకాంక్షలు**

| క్ర.సంఖ్య | పుస్తకాలు | వెల రూ. |
|---|---|---|
| 1. | మహాప్రవక్త (స) మహితోక్తులు-I | 175-00 |
| 2. | మహాప్రవక్త (స) మహితోక్తులు-II | 165-00 |
| 3. | హదీసు మకరందం-I | 250-00 |
| 4. | హదీసు మకరందం-II | 250-00 |
| 5. | ఇస్లాం ధర్మశాస్త్రం-I | 60-00 |
| 6. | ఇస్లాం ధర్మశాస్త్రం-II | 40-00 |
| 7. | మహాప్రవక్త(స) జీవిత చరిత్ర | 400-00 |
| 8. | మార్గదర్శక ఖలీఫా- హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) | 12-00 |
| 9. | మార్గదర్శక ఖలీఫా-హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) | 15-00 |
| 10. | మార్గదర్శక ఖలీఫా-హజ్రత్ ఉస్మాన్ గని (రజి) | 20-00 |
| 11. | మార్గదర్శక ఖలీఫా-హజ్రత్ అలీ (రజి) | 20-00 |
| 12. | ఆదర్శ మహిళ హజ్రత్ ఆయిషా (ర.అ) | 70-00 |
| 13. | పవిత్ర ఖుర్‌ఆన్ పరిచయం | 35-00 |
| 14. | ఇస్లాం జీవన శైలి | 22-00 |
| 15. | హృదయాల విజేత ముహమ్మద్ (స) | 60-00 |
| 16. | దేవుడు ఒక్కడే | 25-00 |
| 17. | మస్జిద్ వ్యవస్థ | 20-00 |
| 18. | రమజాన్ శుభాలు | 15-00 |
| 19. | తల్లిదండ్రుల హక్కులు | 15-00 |
| 20. | భార్యాభర్తల హక్కులు | 10-00 |
| 21. | సంతానం హక్కులు | 10-00 |
| 22. | అజాన్ | 4-00 |
| 23. | బాలలు : ఇస్లాం | 20-00 |
| 24. | స్త్రీ : ఇస్లాం వెలుగులో | 30-00 |
| 25. | కారుణ్యం కురిసే వేళ | 5-00 |
| 26. | ప్రవక్త గారి ప్రార్థనలు | 20-00 |
| 27. | సత్యపథంలో అవరోధాలు | 6-00 |
| 28. | రుజుమార్గం | 15-00 |
| 29. | సూరె ఫాతిహ సారాంశం | 6-00 |
| 30. | సుమధుర సందేశం | 12-00 |
| 31. | ప్రవక్తల పిలుపు | 25-00 |
| 32. | మానవ జీవితంపై నమాజ్ ప్రభావం | 15-00 |
| 33. | వడ్డీ | 12-00 |
| 34. | ఇస్లాం మెచ్చిన మహిళలు | 30-00 |
| 35. | హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మలై) | 20-00 |
| 36. | సమాధి....!? | 15-00 |
| 37. | అసూయ | 8-00 |
| 38. | మానసిక రుగ్మతలు | 10-00 |
| 39. | ఆలస్యం అమృతం విషం | 10-00 |
| 40. | పశ్చాత్తాపం | 25-00 |
| 41. | పరదా | 10-00 |
| 42. | ముహమ్మద్(స) క్రీస్తు సహజ వారసులు | 25-00 |
| 43. | ఇస్లాం నైతిక విధానం- I | 15-00 |
| 44. | ఇస్లాం నైతిక విధానం-II | 12-00 |
| 45. | అల్లాహ్ శరణు | 8-00 |
| 46. | సమాధుల సందర్శన | 15-00 |
| 47. | మహాప్రవక్త (స) దాంపత్య జీవితం | 20-00 |
| 48. | తావీజులు - తాయెత్తులు | 15-00 |
| 49. | సంపూర్ణ నమాజ్ | 60-00 |
| 50. | ఏం సమాధులు ఏం ఉత్సవాలు | 25-00 |
| 51. | ముహమ్మద్ (స) ఆదర్శ మహాప్రవక్త | ఉచితం |
| 52. | సూరె ఫాతిహ విపులీకరణ | 100-00 |

ఈ పుస్తకాలను అధిక మొత్తంలో కొనుగోలు చేయువారికి ప్రత్యేకమైన రాయితీ ఇవ్వబడును. పుస్తకాల కోసం సంప్రదించండి :

**అల్ హాఖ్ తెలుగు పబ్లికేషన్స్ AL HUQ TELUGU PUBLICATIONS**

Edgah Compound, Akbar Bagh, Saidabad, Hyderabad - 500 059. Ph : 24550007, Whatsapp No : 9441055065

E-mail: alhaqsociety@yahoo.com Website: www.alhaqsociety.org

# HIMALAYA BOOK WORLD

**BOOKS | STATIONERY | TOYS | BAGS | GIFTS**
**ART MATERIAL | CRAFT MATERIAL**

| | | |
|---|---|---|
| Panjagutta | : | 040 - 23355598 |
| Secunderabad | : | 040 - 27802248 |
| S.R. Nagar | : | 040 - 23701290 |
| Banjara Hills | : | 040 - 29554149 |
| MJ Road | : | 040 - 24612145 |
| Mehdipatnam | : | 040 - 23514072 |
| Shanti Nagar | : | 040 - 23348880 |
| Asif Nagar | : | 040 - 23530649 |

H.O. & Wholesale ☎ 040-24732057, 24732097, 24732098
✉ himalaya_bookworld@yahoo.com






**రమజాన్** మాసంలో ఆధ్యాత్మిక సాధనలు చేయడం, అల్లాహ్‌తో అనుసంధానం కావడంతో మీ అలవాట్లు జీవితాంతం మారి పోతాయి. ఈ రమజాన్‌ను మార్పు సాధించే నెలగా మార్చు కోండి. మీరు దీనికి సిద్ధంగా ఉన్నారా? చెడు అలవాట్లు మాను కొని మంచిని అలవర్చుకోవడానికి ముస్లింలకు రమజాన్ మాసమే సరైన సమయం. ఈ మాసం అకస్మాత్తుగా మన దైనందిన కార్య క్రమాలను, మన అలవాట్లను అప్రమత్తం చేస్తుంది. బాగా నిద్ర పోయిన రాత్రుల నుంచి ఆకలితో మేల్కొనే సమయాన్ని తీసు కొస్తుంది. జంక్ ఫుడ్ తినడాన్ని తగ్గించేలా చేసి నియమ బద్ధమైన ఆహారం తినేలా అలవాటు చేస్తుంది. కాఫీలు బాగా తాగే అలవాటును తగ్గించి, రాత్రి పూట తరావీ నమాజుల్లో ఎక్కువ సేపు నిలబడేలా చేస్తుంది. ఖురాన్‌ను ఎక్కువ సేపు వినేలా చేస్తుంది. వాస్తవానికి ఇంత కన్నా ఇంకేం మార్పుకావాలి?

### నిత్య కార్యక్రమాలకు, ఆచారాలకు అవతల

రమజాన్ మన నుంచి అంతర్గతంగా నిజమైన మార్పును ఆశిస్తుంది. ఈ మార్పు మన జీవన శైలిని, ప్రవర్తనను, వైఖరిని, సంభాషణలను, అలవాట్లను సానుకూలంగా మారుస్తుంది.

చెడు ప్రవర్తన నుంచి బయటపడనివారి గురించి ముహమ్మద్ ప్రవక్త మనల్ని ఇలా హెచ్చరిస్తున్నారు:

"ఎవరైతే (రోజా పాటిస్తున్నప్పటికీ) అసత్యం పలకడం, అసత్యాన్ని ఆచరించడం మానడం అటువంటి వాడు ఆకలిదప్పులతో పడుండటం పట్ల అల్లాహ్‌కు ఏ మాత్రం ఆసక్తి లేదు."

### రమజాన్ తీర్మానాలు

ప్రతీ రమజాన్‌కు మనం తీర్మానాలు చేసుకుని, మనకు మనం ఇలా చెప్పుకుంటాం: "ఈసారి నా రమజాన్ విభిన్నంగా ఉంటుంది. నేను నా - అలవాట్లను మార్చుకుంటాను." "నేను- చెడు అలవాట్లను విడిచిపెడతాను", "నేను నా ఇస్లామీయ ఆచరణలను ఉన్నత స్థాయికి తీసుకెళతాను." కానీ మనలో ఎంత మంది నిజంగా వీటిని పాటించగలుగుతారు? ఎన్నో మంచి ఉద్దేశాలు, ఎన్నో అద్భుతమైన కోరికలు. కానీ బాధాకరమైన విషయం ఏమిటంటే, ఈద్ తరువాత జీవితం యథాతథంగా సాగిపోతుంది. అల్లాహ్‌తో నా ఆధ్యాత్మిక అనుసంధానానికి నా ఉపవాసం ఎలా ఉపయోగపడుతోందని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. రమజాన్‌లో నేను చేస్తున్న సాధనలు నా నాలుకను(జిహ్వ చాపల్యాన్ని, మాట తీరును), కళ్లను, చెవులను, నా అలవాట్లను క్రమశిక్షణతో ఉంచుకోవడంలో ఎలా ఉపయోగ పడుతున్నాయి?

మీ చెడు అలవాట్లను మంచి అలవాట్లుగా మార్చే మొదటి అడుగు వేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా?

### చెడు అలవాట్లను వదిలించుకునే మార్గాలు

చెడు అలవాట్లను వదిలించుకోవడం కంటే కొన్ని విషయాలను నిర్మూలించడం చాలా ముఖ్యం. ఎందుకంటే అవి మన దైనం దిన కార్యక్రమాల్లో, మన వ్యక్తిత్వంలో భాగమై ఉంటాయి. పాత

అలవాట్లను వదిలించుకోవడానికి చాలా రోజులు ఓపికతో సాధన చేయాల్సి ఉంటుంది.

అయితే శుభవార్త ఏమిటంటే, మనకు మనం నైతిక శిక్షణ ఇచ్చుకోవడానికి రమజాన్ సరైన, సహజమైన వాతావరణాన్ని అందిస్తుంది. "మనస్తత్వ శాస్త్రం" పరిశోధనల ప్రకారం ఒక చెడ్డ అలవాటును వదిలేసి మంచి అలవాటును అభివృద్ధి చేసుకోవడానికి 30 నుంచి 40 రోజులు పడుతుంది.

రమజాన్ మాసంలో శారీరక క్రమశిక్షణకు తోడు అదనంగా చేసే ఆధ్యాత్మిక సాధనలు, అల్లాహ్‌తో సాన్నిహిత్యం పెంచుకోవడంతో పర్మినెంట్‌గా మీ అలవాట్లను మార్చివేస్తాయి. రమజాన్ మాసం, ఆ తర్వాత కూడా మీ అలవాట్లలో విజయవంతమైన సానుకూల మార్పు తెచ్చుకునేందుకు నిరూపితమైన ఈ చిట్కాలను ప్రయత్నించండి!

**1. మీ చెడు అలవాట్లను గుర్తించండి :** ముందుగా నేను మారాలనే విషయాన్ని అంగీకరించాలి. ఈ విషయాన్ని అంగీకరించని స్థితిలో ఉంటే, మార్చుకోవాల్సిన ఒక చెడు అలవాటు మీకు ఉందనే విషయాన్నే మీరు గుర్తించలేరు.

**2. ఈ సారి ఒక అలవాటును మార్చుకోండి :** మీ చెడు అలవాట్లను ప్రాధాన్య క్రమంలో ఉంచుకుని వాటిలో ఒకదాని మీద దృష్టి పెట్టండి. మీరు కనీసం ఒక అలవాటును మార్చుకోవాలని నిబద్ధతతో ఉంటే, అల్లాహ్ దయ వల్ల మీరు చెప్పుకోదగ్గ ఫలితాలను చవిచూస్తారు.

**3. మారాలన్న సంకల్పం మనలో ఉండాలి :** 'ఒకే పద్ధతికి అలవాటు పడినవారికి కొత్త అలవాటును నేర్పలేమన్న' పాత సామెతను నమ్మకండి. మీరు తప్ప వేరెవ్వరూ మీ అలవాట్లను మార్చలేరు.

**4.** తప్పులు చేసి పశ్చాతాపం చెందేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడన్న విషయం గుర్తుంచుకోండి. మారాలన్న ఉద్దేశం, ప్రణాళిక ఉండాలి.

**5. చెడు అలవాటు స్థానంలో మంచి అలవాటుకు స్థానం ఇవ్వండి:** ఒక చెడు అలవాటు స్థానంలో మంచి ఫలితాలను ఇచ్చే అలవాటుకు స్థానం ఇవ్వడం కన్నా, ఆ చెడు అలవాటును పూర్తిగా తొలగించుకోవడం సవాలుతో కూడుకున్నది.

**6.** ఉదాహరణకు, స్మార్ట్ ఫోన్ చూసే మీ వ్యసనాన్ని మానుకుని ఆ సమయంలో వ్యాయామం చేయడం లేదా ఖురాన్ లేదా మరేదైనా మంచి పుస్తకం చదువుకునే అలవాటు

Zaheer Ahmed Khan, Manager
Cell: 9491874087, 8520961476

Mobile: 099-66710339
Ph: 040-66710339

SUB DEPOT

MARKAZI MAKTABA ISLAMI PUBLISHERS

Sole Distributor For T.S. & A.P.

Under the management of Shanti trust

TRANSLATION OF QURAN, HADITH, TAFSEER & AUTHENTIC ISLAMIC BOOKS IN URDU, ENGLISH, TELUGU, HINDI & IN ALL MAJOR INDIAN LANGUAGES.

Published By: Markazi Maktaba Islami Delhi
And All Other Leading Publisher

HEAD OFFICE: Sub Depot #22-7-314
CHATTA BAZAR, Hyderabad- 500002 T.S.

BRANCH: Opp. Holy Fatima High School Gate
No:1 Brindavan Colony, TOLICHOWKI, Hyd.

Email: mmipublishers@gmail.com | Website: www.mmipublishers.net

చేసుకోవడం సులభం.

**7. మీ చుట్టూ ఉన్న వాతావరణాన్ని మార్చుకోండి :** మంచి మిత్రుల సాంగత్యాన్ని పొందడం ద్వారా చెడు స్నేహితుల సాంగత్యాన్ని నిరోధించండి. మారడానికి కలిసికట్టుగా చేసే ప్రయత్నం చాలా శక్తివంతమైనది.

'మంచి, చెడు స్నేహితులు అత్తరు అమ్మే వ్యాపారి, కమ్మరి లాంటివారు. అత్తరు అమ్మే వ్యాపారి కొంత అత్తరును మీకు కానుకగా ఇవ్వవచ్చు. లేదా మీరు కొంత అత్తరును అతడి నుంచి కొనవచ్చు. లేదా కనీసం మీరు దాని సువాసనను ఆస్వాదించ వచ్చు. అదే కమ్మరి వల్ల మీ దుస్తులు కాలిపోవచ్చు. లేదంటే కనీసం కొలిమిలో నుంచి వచ్చే పొగను మీరు పీల్చాల్సి రావచ్చు' అని ప్రవక్త (స) చెప్పారు.

**8. సాధన :** శాశ్వతమైన మార్పు కోసం ఆధ్యాత్మిక సాధన చాలా ముఖ్యం. ఖురాన్, ప్రవక్త ప్రవచనాలు చదవడం, ఉపవాసం పాటించడం, దానం చేయడం, జిక్ర్ (అల్లాహ్‌ను సర్మించు కోవడం), అల్లాహ్ చూపిన మార్గంలో సమయాన్ని గడపడం ఎన్నో చెడు అలవాట్లను తొలగించుకోవడంలో సహాయ పడుతుంది. ఇలాంటి ఆధ్యాత్మిక సాధనల్లో శ్రమించడం ద్వారానే మీకు శాశ్వతమైన మార్పు గురించి తెలుస్తుంది. మంచి పనులు చేయడం ద్వారా లభించే ఆధ్యాత్మిక వెలుగుల ద్వారా చెడు అలవాట్లు క్రమంగా మీ జీవితం నుంచి తొలగిపోతాయి.

మంచి అలవాట్లను అలవరచుకోవడం ద్వారా చెడు అలవాట్లను తొలగించుకోవచ్చని ఇది మనకు తెలియజేస్తుంది. అల్లాహ్‌ను స్మరించుకోవడం లాంటి మంచి పనులు మన హృదయాన్ని శుభ్రం చేస్తాయి. స్వచ్ఛమైన హృదయం మనిషిని చెడు అలవాట్లు మానుకునేలా చేసి, మంచి పనులు చేసేలా ప్రోత్సహిస్తుంది!

అన్నింటి కంటే ముఖ్యమైనది, ఈ మాసంలో మీరు మీ సంకల్ప శక్తిని(దురాకర్షణలతో పోరాటం చేయడానికి) సాధన చేయడం ద్వారా మీకున్న అన్ని రకాల చెడు అలవాట్లను తొలగించుకుని కొత్త మంచి అలవాట్లను అలవర్చుకుంటారు. సంకల్ప శక్తి భుజ బలం లాంటిది. మీరు ఎంత ఎక్కువగా సాధన చేస్తే అంత ఎక్కువగా మీరు దాన్ని బలపరచుకోవచ్చు.

**9. మీకు మీరే మారిన మనిషిగా భావించుకోండి :** మీ గురించి మీరు భావించుకునే ఈ చిన్న భావన అద్భుతాలను చేస్తుంది.

" He has taught man
that which he knew not."
(Qur'an)

ZIKRA HIGH SCHOOL HYDERABAD

Spreading the centuries old
tradition of education and learning...

ZIKRA
HIGH SCHOOL

English Medium, Recognised by the Govt. of T.S.
Somajiguda, Hyderabad - 500 082
Phone : 040 - 23407155

Managed by: Islamic Social Service Society (Regd.), Hyderabad.

'నేను ఈ చెడు ప్రవర్తనను కొనసాగించలేను. నేను దాని కంటే ఉత్తమమైన వాడిని. నేను బలవంతుడిని. నేను తెలివైనవాడిని' అని మీకు మీరే చెప్పుకోండి.

**10. విజయాన్ని అనుభవించండి :** మనస్తత్వ శాస్త్రంలో ముఖ్యమైన ప్రాథమిక సూత్రం 'ప్రభావం చూపించే ఫలితం'. మన పనుల వల్ల కలిగే ఫలితాలు మనల్ని బలపరుస్తాయి. మనం కోలుకునేటట్లు చేస్తాయి. ముస్లింలుగా మనం గుర్తుంచు కోవాల్సింది ఏమిటంటే మన జీవిత లక్ష్యం అల్లాహ్‌ను సంతుష్ట పర్చడం, మరణం తర్వాత స్వర్గానికి అర్హత సాధించడం.

**11. సహాయాన్ని పొందండి :** మీకు ప్రయోజకరమనిపిస్తే మార్పు కోసం మీరు చేస్తున్న ప్రయత్నాలను ఇతరులకు చెప్పండి. అతడు లేదా ఆమె మీ ప్రయత్నాలను పరిశీలించి మీకు మంచి సలహా ఇచ్చే అవకాశం ఉంది. మిమ్మల్ని ధర్మబద్ధమైన పనులు చేసేలా ప్రోత్సహించే పుస్తకాలు చదవండి. మీ స్థానిక మస్జిదులో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనండి. మహిళలు స్థానికంగా జరిగే వారి తాలీమీ హల్కాలలో పాల్గొనవచ్చు. మంచివారు, నిజాయతీ పరులు మనకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటారు. మనం ఎక్కడో ద్వీపంలో ఒంటరిగా లేము, మనం ఒక సమాజంలో జీవిస్తున్నాం!

**12. మీ ఆధ్యాత్మిక స్థాయిని పెంపొందించుకోండి :** ఉపవాసం ఉండటం, మంచి పనులు చేయడం, ఏకాంతంలో అల్లాహ్‌ను ఆరాధించడం(ఏతికాఫ్), అల్లాహ్ పవిత్ర మిత్రులతో మస్జిదులో గడపడం లేదా అల్లాహ్ మార్గంలో పయనించడం మీ విశ్వాసాన్ని ద్విగుణీకృతం చేస్తాయి. మిమ్మల్ని పాత చెడు అలవాట్ల వైపు మళ్లించే ప్రలోభాలను అధిగమించేలా మీకు అంతర్గత శక్తిని అందజేస్తాయి.

**13. మృత్యువును గుర్తు చేసుకోండి :** మృత్యువును అధికంగా జ్ఞప్తిచేసుకోవాలని ప్రవక్త (స) చెప్పారు.

**14. నిరంతర సంకల్పం కలిగి ఉండండి :** చెడు అలవాట్లను వదిలేయడానికి లేదా మంచి అలవాట్లను నేర్చుకోవడానికి నిరంతర సాధన, సంకల్పం అవసరం. ఇది చాలా కాలం కొనసాగే ప్రక్రియ. ఇస్లామిక్ పరిభాషలో దీన్ని "తజ్కియా" అంటారు. ఇది మార్పుకు సంబంధించిన కొన్ని ప్రయత్నాల కంటే కష్టతర మైనది. కాబట్టి మీరు మీ సాధనను పరిశీలిస్తూ ఉండండి. దైవభీతి పరులతో సాన్నిహిత్యాన్ని పెంచుకోండి. మంచి పనులు, సేవా కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొనండి.

**15. పాపానికి మూల్యం చెల్లించండి:** కొంత మంది పాపకార్యం జరిగినప్పుడు లేదా చెడు అలవాటుకు మరలినప్పుడు ఒక మంచి కార్యక్రమానికి డబ్బును దానం చేస్తారు. పాత చెడు అలవాట్ల వైపు మరలినందుకు చెల్లించాల్సిన 'మూల్యాన్ని' ఇది గుర్తు చేస్తుంది. మళ్లీ మళ్లీ తమ పాత చెడు అలవాట్లకు మరలకుండా ఉండేందుకు ఉపవాసం పాటించడం, దానం చేయడం లాంటివి చేయాలి.

**16. అల్లాహ్ సాయం కోసం అడగండి (దుఆ):** అత్యంత ముఖ్యమైనది! అల్లాహ్ సాయం కోసం అడగడాన్ని మీ మొత్తం మార్పు ప్రక్రియలో ఒక అంతర్గత భాగంగా చేసుకోండి. ఒక చెడు అలవాటును తొలగించుకునే మీ ప్రయత్నానికి ముందు, మీ ప్రయత్నంలో, ఆ తర్వాత కూడా అల్లాహ్ సాయాన్ని అర్థించండి. చిన్న పిల్లలు తమకు నిజంగా కావాల్సిన దాని కోసం ఏడ్చినట్లు, అర్థించినట్లు మీరు కూడా నిజాయతీగా అల్లాహ్‌ను వేడుకోండి. మనం చేయిచాచి అడగాలే కానీ మనకు సాయం చేయడానికి అల్లాహ్ సిద్ధంగా ఉంటాడు. మన పిలుపుకు ఆయన ప్రతిస్పందిస్తాడు. కానీ ఈ విషయంలో ఆయన వైపు మొదటి అడుగు వేయాల్సింది మనమే. అల్లాహ్ మనల్ని ఎప్పుడూ నిరాశకు గురిచేయడు! అల్లాహ్ తాలా ఇలా చెప్పాడు: "నన్ను ప్రార్థించండి, నేను మీ ప్రార్థనలను అంగీకరిస్తాను." (40:60)

ఎవడు అల్లాహ్‌కు భయపడుతూ పనిచేస్తాడో, అతనికి అల్లాహ్ కష్టాల నుండి గట్టెక్కే మార్గం చూపుతాడు. ఇంకా అతని ఊహకు కూడ అందనటువంటి మార్గం ద్వారా, అతనికి ఉపాధి ప్రసాదిస్తాడు. (65:2-3)





తహసీన్ హుమైర్వీ

# కర్తవ్య బోధన

**రమజాన్ మాసం** ఒక శిక్షణా శిబిరం. ఇందులోని ప్రతి క్షణం ప్రతి ఘడియ - చింతన, సదాచరణ, సంస్కరణ, శిక్షణకు ఆయువుపట్టు లాంటిది. ఉన్నత ప్రమాణాలు విశిష్ట లక్షణాలు అలవర్చుకోవడానికీ బలహీనతలు రుగ్మతలను విడనాడటానికీ ఈ మాసం అనుకూలమైన వాతావరణం సమకూరుస్తుంది. ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా, వాతావరణం ఏదైనా, ఏ కాలమైనా సరే ఒక ముస్లిమ్ ఉపవాసాన్ని విడిచిపెట్టడు. ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైనా, అతనికి పూర్తి వ్యతిరేక మైన వాతావరణం ఏర్పడినప్పటికీ వాటిని ఎదుర్కొనేందుకు ఒక విశ్వాసి తన లక్ష్యసాధన నుండి ఒక ఇంచు కూడా వెనుకంజ వెయ్యడు.

పవిత్ర రమజాన్ మాసం వినోదాలు విందులు చేసుకునే నెల ఎంత మాత్రం కాదు. విశ్రాంతి కోసం పడకకు అంకితమయ్యే నెల అంత కంటే కాదు. ఇది జాగృతపరిచే నెల. విశ్వాసులను మేలుకొలిపే మాసం. కర్తవ్య బోధన చేసే మాసం. నూతన చైతన్యం రగిలించే మాసం. స్థూలంగా చెప్పాలంటే ఈ నెల ఎన్నో సుగుణాలను దాసుల్లో జనింపజేస్తుంది. ప్రధానంగా వాటిలో కొన్ని....

**సంకల్పశుద్ధి :** లక్ష్యసాధన కోసం సంకల్పశుద్ధి, చిత్తశుద్ధి, దృఢనిశ్చయం చాలా అవసరం. అవి దేహానికి ఆత్మలాంటివి. చిత్తశుద్ధితో చేసే ఏ పనైనా తప్పకుండా సఫలీకృతం అవుతుంది. సంకల్పశుద్ధి లేకుండా ఏ సమాజం కూడా విజయాన్ని సాధించి నట్లుగా తన లక్ష్యాన్ని చేరుకున్నట్లుగా ఎక్కడా దాఖలాల్లేవు. అందుకే ప్రవక్త(స) అన్నారు, "దాసుడు కేవలం దైవప్రసన్నత కోసమే ఉపవాసం పాటిస్తాడు. కనుక దాని ప్రతిఫలం కూడా ఆయనే ఇస్తాడు". (ముత్తఫకున్ అలైహ్)

సంకల్పశుద్ధి లేని ఉపవాసాల వల్ల ఆకలి దప్పులు తప్ప మరేదీ లభించదనీ అలాగే రాత్రిళ్ళు జాగారం చేసి, చేసే నమాజుల వల్ల నిద్రలేమి తప్ప మరేమీ లభించదనీ ప్రవక్త (స) చెప్పారు. (అబూ హురైరా - ర)

**నూతన ఉత్తేజం :** ఈ మాసంలో సహృదయంతో ఒక సత్కార్యం చేసినా దానికి ఇతర మాసాల్లో విధికి లభించే పుణ్యఫలం ప్రసాదించబడుతోంది. అలాగే ఒక విధిని నిర్వహిస్తే ప్రతిఫలంగా ఇతర మాసాల్లో డెబ్బై విధులకు లభించే సమానమైన పుణ్య ఫలాన్ని దైవం ప్రసాదిస్తాడు. అంతేకాకుండా "ఎవరైతే విశ్వాసంతో, పుణ్యం లభించాలనే ఉద్దేశంతో నమాజ్ చేస్తూ నిలబడ్డారో వారి వెనుకటి పాపాలన్నీ మన్నించబడతా"యనీ ప్రవక్త మహనీయులు (స) అన్నారు. (బుఖారీ)

ఉపవాసి ఒకవైపు చెడులకు దూరంగా ఉంటూనే మరోవైపు సత్కర్మల వైపు దృష్టిసారిస్తాడు. అంటే తప్పులపై పశ్చాత్తాపం చెందుతూనే నూతన ఉత్సాహం, ఉత్తేజంతో కార్యరంగంలో శ్రమించడానికి మరోసారి పూర్తిగా సిద్ధమవుతాడు.

**సమయపాలన :** ఉపవాసం పాటించడానికి సహ్రీ ఆరగించడం సున్నత్. "సహ్రీ భుజించండి. అందులో శుభం ఉంది" అని ప్రవక్త(స)బోధించారు. వేరొక ఉల్లేఖనంలో "మన ఉపవాసానికి గ్రంథ ప్రజల ఉపవాసానికీ మధ్య భేదం సహ్రీ భుజించడమే" అని అన్నారు.

ఉషోదయానికి ముందు గాఢ నిద్రను వదిలి సహ్రీ భుజించాలంటే ఇబ్బందిగా ఉంటుంది. వేళకాని వేళలో అన్నం తినబుద్ధి కాదు. అయినా ఓపిగ్గా ప్రవక్త సంప్రదాయాన్ని ఆచరించడం విశ్వాసి ప్రత్యేకత. ఇది దైవ వరప్రసాదితం కూడాను. దీనివల్ల ఉపవాసి తొందరగా నీరసించకుండా ఉంటాడు. అలాగే ఇఫ్తార్‌లో త్వరపడినంత కాలం ప్రజలు శ్రేయస్కర మార్గంలో ఉంటారనీ ప్రియప్రవక్త(స)అన్నారు.

ఇఫ్తార్ విషయంలో త్వరపడటమంటే సూర్యాస్తమయం అయిన తర్వాత కూడా అనవసరంగా కాలయాపన చేస్తూ ఆలస్యం చేయకూడదనీ అర్థం. తనకు ఇష్టమున్నా లేకపోయినా ఎంతో కొంత ఆహారం తీసుకోవటం లేదా కనీసం నీళ్లైనా తాగటం ఉపవాసికి తప్పనిసరి.

ఉపవాసం అంటే ఆకలిదప్పికలతో శరీరాన్ని బాధపెట్టడం, కృశించి పోవడం కాదు. ఇష్టమున్నా లేకపోయినా దైవాదేశానికి అనుగుణంగా జీవించటానికి సిద్ధపడాలి. దైవం ఆదేశించిన సమయాల్లోనే నమాజ్ ఆరాధన క్రమశిక్షణతో చేయాలి. దైవం నిర్ణయించిన హద్దులకు లోబడి జీవించినప్పుడే ఇహపరాల సాఫల్యం లభిస్తుందనీ రోజా బోధిస్తుంది.

**సానుభూతి:** ఉపవాసం వల్ల మనిషిలో దయ, సానుభూతి, కరుణ, దాతృత్వం లాంటి సద్గుణాలు జనిస్తాయి. పేదవారు అనాథలు నిరుపేదల ఆక్రందనలు, ఆకలిబాధలు తెలుసుకుంటాడు. పూటగడవక పస్తులతోనే జీవన రథాన్ని నెట్టుకెళుతున్న దుర్భర దారిద్ర్యం అవగతమౌతుంది. “రమజాన్ నెల సానుభూతి నెల”అని ప్రవక్త(స) అన్నారు.

దైవప్రవక్త ప్రజలందరిలో కెల్లా ఎక్కువ దానశీలురు. ఈ నెలలో ఆయన ఇంకా ఎక్కువగా దానాలు చేసేవారు. వీచే గాలి కన్నా ఎక్కువగా దానధర్మాలు చేసేవారని హజ్రత్ ఇబ్నె అబ్బాస్(ర) పేర్కొన్నారు. ఈ నెలలో చేసే ఫిత్రా, జకాత్ దానాలు తోటివారిని, ఇరుగుపొరుగున ఉన్న నిరుపేదలను సంతోషంలో పాల్గొనేలా చేస్తాయి.

**దైవభీతి:** కేవలం దైవం కోసమే ఉపవాసాలు పాటించడం, ఖుర్‌ఆన్ పారాయణం చేయటం, తరావీహ్ తహజ్జుద్ నమాజులు, దానధర్మాలు, రాత్రిళ్లు జాగరణ చేయడం, ఏతికాఫ్ లాంటి విశిష్ట ఆరాధనలు చేయడం మూలంగా దాసునికి దైవంతో పటిష్ట సంబంధం ఏర్పడుతుంది. దైవభీతి జనిస్తుంది. వీటివల్ల విశ్వాసిలో మనోనిబ్బరం ఆత్మవిశ్వాసం లాంటి మహత్తర సుగుణాలు జనిస్తాయి.

ఈ గుణం అతనిలో ఆత్మన్యూనతా భావాన్ని దూరం చేస్తుంది. కష్టాలు కడగండ్లలో కూరుకు పోయిన ఓ విశ్వాసిలో అతను ఏకాకి కాదని, తనతోపాటు దైవం ఉన్నాడనే భావన అతనిలో

STANDARD ELECTRICALS
Wholesale Distributors & Stockist
S.No.5-1-546/1,2&3, Troop Bazar,
Beside Narsing Lodge,
Hyderabad- 500 095. (T.S.)
Tel. :040-24613159, 24744626
6281508816, M:7730857090
Dist. Customer Care: 24607967
Lighting:6300221719
We have no Branch
Email: standard_07@yahoo.com
Sunday Holiday
Distributors & Stockist for
ACCESSORIES: Maru, Fighter, Anchor, Standard, Legrand, Havells, Gold Medal
LED LIGHTING : MAGDOLIN LED, SUPERLAC LED, JMK LED, VELOX LED, Philips LED, Havels LED, Syska LED, Cromption LED, Wipro LED
GATE LIGHTS: United, Abdullah Lighting & Chandellers Hanging
Fans & Appliances : Shaan, Orient, Maxima, Bajaj, Usha Crompton, Almonard, Philips, V Gaurd & Wondercool
WIRE & CABLES: Magdolin, Bullet, P. Flex, Power Plast, Super Lac, V Guard, Havells, Standard, Finolex, Finecab & Polycab
MCBS : MDS, Sputink, Maru, Velox, Tag Haiger, Havells & Maco
PVC Pipes & CNC : Dart, Sigma Sudhakar, Myco, Jet & Modi
AND ALL REPUTED BRANDS ELECTRICAL GOODS




గుండె నిబ్బరాన్నిస్తుంది. పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యం, శక్తి, మనోనిబ్బరం తోడై ఉంటుంది.

**కర్తవ్యబోధ:** "పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించిన నెల రమజాన్ నెల. మానవులందరికీ ఆ గ్రంథం మార్గదర్శకం. రుజుమార్గం చూపే సత్యాసత్యాలను వేరుపరిచే స్పష్టమైన ఆదేశాలు అందులో ఉన్నాయి". ప్రతి ఏడు రమజాన్ మాసం రాగానే ముస్లిముల సమూహాల్లో, సభల్లో అత్యధికంగా వినిపించే ఖుర్‌ఆన్ వాక్యమిది. ఈ గ్రంథం కేవలం ముస్లింల సొత్తు కాదని ఇది మానవులందరి కోసం అవతరించిన గ్రంథమని ఈ వాక్యం బోధిస్తోంది. ఆత్మ వికాసానికి, ఆధ్యాత్మిక ప్రగతికి, నైతిక పురోభివృద్ధికి, మానవతా వికాసానికి, ఇహపరలోకాల సాఫల్యతకు ఇది ఒక మహత్తర కానుక. ఈ అమూల్య వరం మానవులందరికీ చెందినదని ముస్లిం సముదాయం విస్మరించిన కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది. కర్తవ్యబోధ చేస్తునే ఉంటుంది. ✦



ఆలియా బిన్తె మునీర్ షర్ఫియా

# షహ్రుల్ మవాసాత్

## (సహనం సానుభూతుల మాసం)



**పవిత్ర రమజాన్** మాసపు కారుణ్యాలు మనపై ఎడతెగకుండా కురు స్తూనే ఉంటాయి. ప్రవక్త (స) ఈ మాసాన్ని ఘనమైన మాసం, వరాల మాసం అని సంబోధించేవారు. దీనికి ఒక ముఖ్య కారణం ఈ మాసంలో వేయి రేయిల కంటే ఉత్తమమైన రేయి **"లైలతుల్ ఖద్ర్"** ఉండడం. ఈ నెలలోని ప్రతీ ఘడియ ఘనమైనదే. ఒక విశ్వాసి ఈ నెలలో తన పుణ్యాల విత్తనాలు ఎంత ఎక్కువగా నాటుకుంటాడో అంతకంటే అధిక రెట్లు అల్లాహ్ సమక్షంలో హాజరై నప్పుడు వాటి ప్రతి ఫలాన్ని పొందుతాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రమజాన్ మాసాన్ని సహనం, సానుభూతుల నెలగా పేర్కొన్నారు. అంటే అల్లాహ్ ప్రసన్నత కోసం తన మనో కాంక్షలను అణచివేయడం, కష్టాలు, బాధలను సహించడం. అదేవిధంగా ఉపవాసం పాటించడం వల్ల ఆకలి బాధ అంటే ఏమిటో స్వయంగా అనుభవంలోకి వస్తుంది. తద్వారా వారిలో పేదసాదల పట్ల సాను భూతి సహకార భావన జనిస్తుంది. అభాగ్యులను ఏదో ఒకరకంగా ఆదుకోవాలని, వారి ఆకలి బాధను తీర్చాలన్న బలమైన కోరిక మనసులో ఉంటుంది. అందుకే రమజాన్ మాసం నిస్సందేహంగా సహనం, సానుభూతుల మాసమే.

శుభప్రదమైన రమదాన్ మాసంలో దాన ధర్మాల (సదఖ) సుగుణం మనలో తఖ్వా జనింపజేయడానికి మరింత దోహదపడుతుంది.

అందుకే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఈ మాసాన్ని "షహ్రుల్ మవాసాత్" (సానుభూతుల, సహాయ సహకారాల) మాసంగా అభివర్ణించారు. తోటి సోదరులకు సహాయ సహకారాలు అందించే మాసం. అందుకే ఈ మాసంలో మీరు మీ చేతులను మెడలకు కట్టి ఉంచుకోకండి. వాటిని అత్యంత ఉదార స్వభావంతో విడిచి పెట్టండి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఈ మాసంలో అత్యంత సహన శీలురుగా, దానధర్మాల విషయంలో అత్యున్నతంగా వ్యవహరించే వారు. రమదాన్ మాసంలో ఖుర్ఆన్ పారాయణంతో పాటు దానధర్మాలు అత్యధికంగా చేస్తూ ఉండాలని ఈ హదీసు ద్వారా బోధపడుతుంది. ఈ నెలలో చేయబడే ఒక సత్కార్యానికి ఆ పరమ ప్రభువు అనేక రెట్లు పుణ్యఫలం ప్రసాదిస్తాడు. కనుక ఈ నెలలో విశ్వాసులందరూ వీలైనంత ఎక్కువగా దైవారాధనలో గడపాలి. ధనవంతులు దానధర్మాలు చేసి నిరుపేదల ఆర్థిక ఇబ్బందుల్ని తొలగిస్తే వారు కూడా నిశ్చింతగా దైవారాధన చేసుకోగల్గుతారు. దైవ మార్గంలో ఖర్చు చేసే ఒక్కొక్క బియ్యపు గింజ, ఒక్కొక్క రూపాయికి అల్లాహ్ ఎన్నో రెట్లు పెంచి ప్రసాదిస్తానని వాగ్దానం చేసాడు. ఈ వాగ్దాన ప్రస్తావన ఎటువంటి సందేహం లేని మహత్తరమైన ఖుర్ఆన్ గ్రంథంలో ఉంది. మన పుణ్యాలను రెట్టింపు చేసుకోవడానికి ఇంతకంటే ప్రయోజనకరమైన వాగ్దానం మరేముంటుంది? ఈ ప్రయోజనం పొందడానికి రమజాన్ మాసం కంటే ఉన్నతమైన సమయం మరేముంటుంది? పుణ్యాలు సంపాదించుకోవడం, మంచి చేయడం, తఖ్వా (దైవభీతి) పెంచు కోవడం ఇవన్నీ ఎంతో విస్తృతమైనవి. వాటి కొమ్మలు కూడా లెక్క లేనన్ని ఉన్నాయి. ఆకలిగొన్న వారికి భోజనం పెట్టడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్స చేయించడం, వారిని పరామర్శించడం, అనాథలకు, వితంతువులకు సహాయం చేయడం, అవసరార్థులకు, పేదవారికి అవసరమైన వస్తు సామగ్రిని ఇవ్వడం, పరస్పరం జాలి, దయా గుణాలు కలిగి ఉండడం ఇవన్నీ ఒక చెట్టు కొమ్మలే. మీ ఇంటి వారిలో, మీ దగ్గరి బంధువులలో, మీ ధార్మిక సోదరులలో, మీ స్నేహితులలో, మీ ఇరుగుపొరుగు వారిలో, సమస్త ముస్లింలలో ఇటువంటి వారిని వెతకాలి. వారి అవసరాలు తీర్చేందుకు ప్రయత్నించాలి. అందుకే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఉపవాసికి ఇఫ్తార్ (రోజా విరమణ) చేయించ మని మాటిమాటికి హితోపదేశం చేశారు. ఎవరైతే ఈ ఇఫ్తార్ చేయిస్తారో వారి పాపాలు క్షమించ బడతాయని, నరకం నుంచి విముక్తి పొందుతారని బోధించారు. కనుక ఈ పవిత్ర మాసములో మన పుణ్యాలను ఆరాధనల ద్వారా, ఖుర్ఆన్ పారాయణం ద్వారా, సదఖ ద్వారా మరింత పెంపొందించుకుందాం.. ✦



సుహైల్ అహ్మద్ ఆదిల్

# ఆధ్యాత్మిక ఉన్నతే ఉపవాస లక్ష్యం

1. మానవ దేహం మట్టితో తయారయింది. దాని ఆహారం కూడా మట్టి నుంచే సమకూర్చబడుతుంది. ఆత్మ ఆకాశాల నుంచి అరుదెంచింది. ఆత్మకు సంబంధించిన ఆహారమంతా ఆకాశాల నుంచే ప్రసాదించబడుతుంది.
2. నిరంతరం ఉపవాసాలు ఉండడం వల్ల ఆత్మ ఆధ్యాత్మికత తారస్థాయికి చేరుకుంటుంది.
3. దేహానికి కావలసింది పోషక ఆహారము. దాని ద్వారా అది ఎదిగి బలపడుతుంది. దేహం తాను తీసుకుంటున్న ఆహారం ధర్మసమ్మతమైనదా లేదా అని ఆలోచించదు. కాని ఆత్మ తాను తీసుకుంటున్న అన్నపు ముద్దలు ధర్మ సమ్మతంగా ఉండాలని, అధర్మంగా సంపాదించినదై ఉండకూడదని కోరుకుంటుంది.
4. శరీరాన్ని బలపరచేందుకు సరైన పౌష్టికాహారం అవసరం.
5. అలాగే ఆత్మను బలపరచేందుకు ఆధ్యాత్మికతను అలవరచుకోవడం ఉత్తమం.
6. దైవనామ స్మరణం, నమాజ్ చేయడం, ఉపవాసాలు పాటించడం, దానధర్మాలు చేయడం వల్ల ఆత్మకు అపార బలం చేకూరుతుంది.
7. దైవనామస్మరణే ఆత్మకు ఆహారం.
8. దైవనామ స్మరణం లేని దేహం మృతదేహం లాంటిదని, దైవనామ స్మరణమే బలమైన ఆత్మకు పునాది అని మహా ప్రవక్త ముహమ్మద్ (స) ప్రవచించారు.
9. ప్రఖ్యాత హదీసు వేత్త అల్లామా ఇబ్నె ఖయ్యిం(ర) తన గురువర్యులైన అల్లామా ఇబ్నె తైమియ (ర) గురించి ప్రస్తావిస్తూ, ఆయన నిరంతరం ఫజర్ నమాజ్ తరువాత గంటలపాటు దైవచింతన (జిక్ర్)లో లీనమైపోయేవారని, ఈ దైవచింతన తన ఆత్మకు ఆహారం లాంటిదని, ఆహారం లేకుండా ఆత్మ బలహీన పడిపోతుందని ఆయన చెప్పేవారు. ఆత్మ ఆరోగ్యానికి దైవచింతన అత్యంత అవసరమని అప్పుడే ఆత్మ బలపడి దేహాన్ని సక్రమంగా నడిపిస్తుందని హజ్రత్ ఆయిషా (రజి) సెలవిచ్చారు.
10. ఉపవాస సాధన కూడా నిత్యం ఆత్మకు జీవం పోస్తూ ఉంటుంది.
11. తద్వారా ఆత్మ, దేహంపై రాజ్యమేలుతుంది. దేహాన్ని తన ఆదేశాలకు అనుగుణంగా నడిపిస్తుంది. మానవ దేహంపై ఉపవాసం అత్యంత ప్రభావాన్ని చూపిస్తుంది.
12. ఉపవాస సమయంలో దేహమంతా ఆత్మకు బానిసై తలొగ్గి ఉంటుంది.
13. ఈ విధంగా ఆత్మ ఆధీనంలో దేహం పంజరంలో ఉన్న పక్షి మాదిరిగా బానిసై బంధించబడినట్లు ఉంటుంది.
14. ఉపవాస సమయంలో ఒకవైపు అన్నపానీయాలకు, మనోవాంఛలకు దూరంగా ఉండడంతో పాటు, దైవ చింతనలో నిమగ్నమై ఉండటం కూడా అత్యంత అవసరం.

15. ఆత్మ ప్రాబల్యమే ఉపవాస అసలు లక్ష్యం అన్న విషయాన్ని మనం మరవకూడదు.

16. అన్నపానీయాలకు దూరంగా ఉంచి శరీరాన్ని బలహీన పరచాలన్న ఉద్దేశం ఉపవాసానిది కాదు.

17. క్రమం తప్పకుండా రమజాన్ నెలంతా ఉపవాసాలు పాటించడం వల్ల దాసుడు దైవ విధేయతకు లోనవుతాడు.

18. తనలో దైవభక్తి పరిమళించి సద్గుణ సంపన్నుడైపోతాడు.

19. నెలపొడుపు ముగియక మునుపే తన నడవడికను మార్చుకోవాలని నిర్ణయించుకుంటాడు.

20. మిగతా జీవితం దైవాదేశాలకు కట్టుబడి జీవించడానికి పూనుకుంటాడు.

21. ఆడంబరాలకు దూరంగా ఉంటూ, ఐశ్వర్యాలను ఆస్వాదించకుండా దైవ ప్రసన్నత కోసమే పాటుపడాలని నిర్ణయించుకుంటాడు. ఈ నిర్ణయమే బలమైన ఆత్మయొక్క పరికల్పన.

22. బలమైన ఆత్మ మాత్రమే ఇలాంటి నిర్ణయాలను తీసుకుంటుంది.

23. దైవ ప్రసన్నత కోసం ఉపవాసం పాటించేవారు, పరలోకంతో పాటు ఇహలోకంలో కూడా స్వర్గానుభూతిని పొందుతారు. ఇహలోకంలో వారు విశ్వాస మాధుర్యాన్ని ఆస్వాదిస్తారు.

24. దైవానికి సన్నిహితంగా, విశ్వాసపాత్రులుగా ఉండే అనుభూతిని పొందుతారు.

25. నిత్యం దైవ పర్యవేక్షణలో ఉన్నట్లు, దైవసహాయం ఎల్లప్పుడూ తమ వెన్నంటి ఉంటున్నట్లు భావిస్తారు.

26. ఈ భావానుభూతి ఆ విశ్వాసిని దైవానికి అత్యంత ప్రీతి పాత్రునిగా చేస్తుంది.

27. ఇలాంటి వారిని స్వయంగా దైవం, "రా.... నా స్వర్గంలో ప్రవేశించు, సుఖాలను ఆస్వాదించు" అని స్వాగతిస్తాడు..

28. "ఉపవాస క్రమంలో అబద్ధాలు పలుకుతూ, అల్లరి పనులు చేస్తూ, వాదోపవాదాలకు దిగిన వారికి ఆకలి దప్పులు తప్ప ఏ మాత్రం పుణ్యం లభించదని.. విశ్వాసి అంతరంగాన్ని సంస్కరించలేని ఉపవాసం దైవ సన్నిధిలో చెల్లుబాటు కాదని" మహా ప్రవక్త ముహమ్మద్ (స) సెలవిచ్చారు... ✦


విశ్వ వినాశనాన్నే "ఖియామత్" (ప్రళయం) అని అంటారు. హజ్రత్ ఇస్రాఫీల్ (అ) గారు రెండుసార్లు సూర్ ఊదుతారు. మొదటిసారి సూర్ ఊదగానే ఖియామత్ ఆరంభమగును. ఆ భయంకర సూర్ దెబ్బకు ఆకాశాలలో, భూమిలో ఉన్నవారంతా మూర్ఛిల్లి చనిపోతారు. సమస్త ప్రాణికోటి మృత్యువాతన పడును. కాని అల్లాహ్ కోరినవారు సజీవులుగా ఉంటారు, వారు కూడా తరువాత మరణిస్తారు. రెండవసారి సూర్ ఊదబడగానే మరణించిన మానవులు తమ తమ సమాధుల నుండి సజీవులై బయటికి లేచి దైవ తీర్పుకై హష్ర్ మైదానానికి పరుగులు తీస్తారు. ఆ న్యాయస్థానంలో ప్రతి ఒక్కరి పాపపుణ్యాల లెక్కలను గణించిన తరువాత పుణ్యాత్ములకు స్వర్గాన్ని, పాపులకు నరకాన్ని అల్లాహ్ ప్రసాదిస్తాడు. ఇంకా వివరంగా చదవాలనుకునేవారు 'ప్రళయం రాబోతోంది' పుస్తకాన్ని చదవండి.




**నా ఇతర ప్రచురణలు**

(1) ముహమ్మద్ ప్రవక్త (స) జీవిత చరిత్ర (2) ముహర్రం-కర్బలా (అహ్లె బైత్)
(3) హజ్-ఉమ్రా మార్గదర్శిని (4) దైవప్రవక్తలు - 1వ భాగం
(5) దైవప్రవక్తలు (బక్రీద్) - 2వ భాగం (6) దైవప్రవక్తలు-3వ భాగం
(7) హజ్రత్ గౌసె ఆజం, మహబూబె సుబహాని, సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జీలాని (రహ్మ) జీవిత చరిత్ర
(8) రమజాన్ సౌభాగ్యాలు (9) ప్రళయం (ఖియామత్) రాబోతోంది
(10) హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ (రహ్మ)

ముహమ్మద్ ప్రవక్త (స), ఇతర దైవప్రవక్తలు (అ) ఇంకా ఔలియా(ర) ల జీవిత విశేషాలను పఠించి మీ ఈమాన్‌ను పెంపొందించుకోండి.

పుస్తకాల కోసం సంప్రదించండి: రమజాన్ శుభాకాంక్షలతో...

**Muhammad Abbas Ali,** M.A.,
# 6-3-1179/2 & 2/A, B.S. Maktha, Panjagutta, Hyderabad., Cell : 9441876814

Ramazan Mubarak

తల్లిదండ్రుల పట్ల ఉత్తమంగా వ్యవహరించండి.
(అన్ నిసా : ౩౬)

Md. Ziauddin (Manzoor) Cell: 8297525354
Md. Zameeruddin 9849234020
Md. Umer 9248114446

**SIDDIPET CEMENT & STEEL TRADERS**

*Dealers in:*
Jindal Panther, Kamadhenu, Jindal T.M.T. Steel, Kay2 Steels
Ultra Tech, Shree, Ambuja, Birla A1, Birla Shakthi, Penna,
Chettinad Cement, Kamadhenu Colour Sheets, Visaka Ac Sheets.

PENNA CEMENT · BIRLA SHAKTI CEMENT · JSW Neosteel Pure TMT Bars · UltraTech CEMENT The Engineer's Choice · KAMDHENU STEEL · Chettinad cement

12-4-98/1, Musthabad Chowrasta, Opp. Sub Station, Siddipet,-502103.

## రమజాన్ శుభాకాంక్షలు

"రమజాన్ మొదటి రాత్రిన షైతానులు, తలబిరుసు జిన్నాతులు బంధించబడతారు. నరక ద్వారాలన్నీ మూసివేయబడతాయి. అందులో ఏ ద్వారమూ తెరిచి ఉండదు. అలాగే స్వర్గ ద్వారాలన్నీ తెరిచి ఉంటాయి. వాటిలో ఏ ద్వారమూ మూసివేయబడదు. అల్లాహ్ తరఫున ఒక ప్రకటన కర్త, 'మంచిని, మేలును కాంక్షించే వాడా! ముందుకు రా! చెడును కోరుకునేవాడా! ఆగిపో!' అని ప్రకటిస్తాడు. ఎంతో మంది దాసులకు అల్లాహ్ తరఫున నరకాగ్ని నుండి విముక్తి లభిస్తుంది. రమజాన్ లోని ప్రతి రాత్రీ ఇలాగే జరుగుతూ ఉంటుంది."

(జామె తిర్మిజీ, ఇబ్నెమాజ)

*Shaik Ghouse*
Siddipet, Telangana

**PACIFIC** pumps & motors

Rainbow Submersible Pumps




COMPANY OUTLETS

Pacific Pumps and Motors
Door No: 3-59/2, Near Kaman,
Pahadi sahreef, Hyderabad – 500005 TS.
9949302916, 9542186688

Hayaat Pumps & Electricals
18-1-155, Beside Owaisi Hospital,
G.M. Nagar, Phisal Banda Hyd.,T.S.
Cell : 95421 86688, 99493 02916

Manjeera Agro Agencies
9-19, Main Road Zaheerabad,
Dist. Medak, Telangana,
9951860799

New Kisan Enigeering Works
Vinayaka Chowrasta, Station Road,
Bhongir, Dist. Nalgonda, T.S.
9014574778

Best Traders : Shop NO : 6-1-95 Near old RTA office, Raichur road, Mahboob Nagar, Telangana-509001. 09342104104 | info@besttrader.in | www.besttrader.in

MAJOR DISTRIBUTORS

Sri Vigneshwara Electricals
Venkatgiri, Dist. Nellore, A.P. 08499999056

Rozy Traders
Koratla, Dist. Karimnagar – T.S. 09059908330

Shama Electricals and Motors
Jewargi, Dist. Gulbarga – K.S. 09900617609

G. Srinivasa Electrical and Hardware
C.K. Pally, Dist. Anantapur, A.P. 09618433809

Corporate Office: #18-136/79, Hashamabad,
Chandrayangutta, Hyderabad-500 005. Telangana

Customer Care : 7207043311
sales@pacifichyd.com | admin@pacifichyd.com | www.pacifichyd.com

మానవులారా! మీవద్దకు మీ ప్రభువు తరఫునుండి హితోపదేశం వచ్చేసింది. అది హృదయాల వ్యాధులకు స్వస్థత. దానిని స్వీకరించేవారికి అది మార్గదర్శకత్వం, కారుణ్యం. ప్రవక్తా ఇలా అను: "అల్లాహ్ తన అనుగ్రహం వల్ల తన కారుణ్యం వల్ల దానిని పంపాడు. దానికి ప్రజలు సంబరపడాలి. ప్రజలు కూడబెట్టే వాటన్నింటికంటే అది ఉత్తమమైనది."

(దివ్య ఖుర్ఆన్–10 :57)

రమజాన్ శుభాకాంక్షలతో...

# Ghori & Co
## OPTICIANS

**VIQARUDDIN GHORI,** B.Sc Optometrist, F.C.L.I

Cell: 7842052127

**Ghori & Co:** 4-1-444, Bank Street, Hyderabad - 500 001

Phone: 040-24742127,7842052127

# Ghori's Optical

**Dr. ILIYAS GHORI,** M.B.B.S., M.S., (Ophthalmic Surgeon)

**OBAID UR RAHMAN GHORI,** B.Sc., Optometrist (LVPEI), MHM

Cell: **9989268655**

Quality Eye Wear Since 1950

RX CONTACT LENS SPECIALIST

**Ghori's Optical**

Beside NMDC Building, Road No-1, Castle Hills, Masab Tank, Hyderabad-500057. Telangana

**Phone: 040-66786319.** Cell: **9989268655**



**ముహమ్మద్ గౌస్ ఖాన్**

# రోజాల సంకల్పం చేసుకుందాం

**రమజాన్ మాసానికి** స్వాగతం. మీకు అభినందనలు! రమజాన్ నెలవంక తలుపు తట్టింది.

ఈ శుభాల నెల కోసం ఎదురు చూసిన ఎందరో ఇహలోకాన్ని వీడిపోయారు. మరెన్నో విషయాలు భూతకాలంలో కలిసి పోయాయి. ఎవరికి తెలుసు? వచ్చే సంవత్సరం మన పరిస్థితి ఏమిటో? అవును. మనమెంత అదృష్టవంతులం. నేడు మనం శ్వాసిస్తున్నాం.

ఈ నెల శుభాలు నిస్సందేహంగా చాలా గొప్పవి. కానీ, ఈ మాసాన్ని పొందిన ప్రతీ వ్యక్తి వీటికి అర్హుడు కాలేడు. రైతు బాగా కష్టపడితే మంచి పంట పండుతుంది, సోమరి రైతులా నిద్రపోతే రమజాన్ శుభాలన్నీ చేజారి పోతాయి. రండి! రమజాన్ శుభాలు పొందడానికి మనమేం చేయాలో చూద్దాం!

## సంకల్పం

ప్రవక్త (స) ఇలా తెలిపారు. అన్ని చర్యలు సంకల్పంపై ఆధార పడి ఉంటాయి. అందువల్ల, రమజాన్ శుభాలను పొందడానికి మంచి సంకల్పం చేసుకోవాలి.

## పనుల పట్ల ముందుచూపు

మనలో చాలా మంది రమజాను మాసంలో దైవారాధనలో లీనమై పోకుండా సమయాన్ని వృధా చేస్తుంటారు. అలా జరగ కుండా జాగ్రత్త పడి, రమజాన్ మాసంలోని పనులన్నీ ముందు గానే చక్కబెట్టుకోవాలి.

## రమజాన్ చంద్రోదయం

నెలవంకను చూసి రమజాన్ మాసాన్ని స్వాగతించాలి. మన ఇరుగు పొరుగు వారిని కూడా దానికై సమాయత్త పరచాలి.

## అల్లాహ్ ప్రసన్నత కోసం

మనద్వారా ఏదైనా తప్పిదం జరిగి ఉంటే క్షమించమని అల్లాహ్‌ను వేడుకోవాలి. క్షమించడం, మన్నించడం అంటే అల్లాహ్‌కు ఎంతో ఇష్టం. అలాగే కుటుంబ సభ్యులు ఇరుగు పొరుగు స్నేహితుల మధ్య ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే దూరం చేసుకోవాలి. ఎదుటి వారిని క్షమించి వేయాలి. ఇంకా మన తప్పులను క్షమించ మని వారిని కోరాలి. అలా చేయడం విశ్వాసి లక్షణం.

## "తక్బీర్ ఏ ఊలా"తో నమాజులు

ముఖ్యంగా రమజాన్ మాసంలో నమాజ్ కోసం అజాన్ పిలుపు వినగానే మస్జిద్‌కు చేరుకోవాలి. వీలైతే ఇంటి నుండి వుజూ చేసుకుని బయలుదేరడం ఉత్తమం. ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స) అజాన్ పిలుపు వినగానే నమాజు కోసం మస్జిదుకు బయలు దేరేవారు. రెండు రకాతులు తహియ్యతుల్ మస్జిద్ చదవండి. రమజాన్ మాసమంతా తక్బీర్ ఏ ఊలాతో మొదటి వరుసలో నమాజ్ చదవడానికి ప్రయత్నం చేయండి. ఇమామ్ గారు సూరే ఫాతిహా ప్రారంభించే ముందు జమాఅత్‌లో చేరిపోతే తక్బీర్ ఏ ఊలా పుణ్యం లభిస్తుంది. ఫరజ్ నమాజులతో పాటు సున్నత్

నఫిల్ నమాజులను నెరవేర్చండి. తరావీహ్ నమాజులో దివ్య ఖుర్ఆన్ పఠించబడుతుంది. 20 రకాతుల ఈ తరావీహ్ నమాజును క్రమం తప్పకుండా ఆచరించండి. మహిళలు తమ ఇళ్లలోనే ప్రారంభ సమయంలో నమాజ్‌లను పూర్తి చేయండి. దీనినే మీ దినచర్యగా చేసుకోండి.

## రమజాన్ చార్ట్ తయారీ, స్వీయ జవాబుదారీతనం

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: "ఉపవాసం ఒక కవచం (పాపాలను నివారించడానికి), కాబట్టి దానిని కవచంగా చేసుకోండి. ఉపవాసి చెడుగా మాట్లాడకూడదు, అరవకూడదు. ఎవరైనా అతన్ని చెడుగా పిలిచినా లేదా అతనితో కొట్లాడినా, నేను ఉపవాసంతో ఉన్నానని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోవాలి. ఎందుకంటే, ఉపవాసి ఈ చెడు పనులకు పాల్పడకూడదు."

మీరు మీ బలహీనతలను వ్రాసుకుని, రమజాన్‌లో అంతటా వాటిని తొలగించుకోడానికి రమజాన్ చార్ట్‌ను రూపొందించండి. ప్రతి రాత్రి ఈ చార్ట్‌ను సమీక్షించండి. ప్రార్థనలు, ఖురాన్ పఠనం, హదీసుల అధ్యయనం, మతపరమైన పుస్తకాల అధ్యయనం, ధర్మానికి సంబంధించిన సమావేశాలు, అల్లాహ్ కొరకు ఖర్చు చేయడం, రోగులను సందర్శించడాన్ని టిక్ చేసుకోండి. మరో వైపు, దూషణ, తిట్టడం, అనుమానం, అహంకారం, అబద్ధం, వాగ్దాన ఉల్లంఘన, ద్వేషం, అసూయ, తదితర చెడులను విడ నాడండి. ఈ విధంగా మీకై మీరు స్వీయ సంస్కరణ చేసుకోండి. తద్వారా మీలో ఓ ఉన్నతమైన వ్యక్తిత్వం వికసిస్తుంది.

## తహజ్జుద్ నమాజ్

సహరీ సమయానికి కనీసం అరగంట ముందుగా లేవండి. అది తహజ్జుద్ నమాజ్ సమయం. ఆ సమయంలో అల్లాహ్ కారుణ్యం అమితంగా వర్షిస్తుంది. అల్లాహ్‌తో కలవడానికి ఇదే సరైన సమయం. ఆ సమయంలో మీ అవసరాలు కష్టనష్టాలను ఆయన ముందు మొర పెట్టుకోండి. ఇహపరాల సాఫల్యం కోసం కన్నీరు మున్నీరై ప్రార్థించండి. కానీ, అడగడానికి ఒక షరతు ఏమిటంటే- అది మీకు కచ్చితంగా లభిస్తుందన్న నమ్మకంతో అడగండి. మీ నమ్మకం ఎలా ఉండాలంటే- ఇస్తిస్థా



(వర్షం) నమాజ్ కోసం తన తండ్రితో వెళ్తున్న అమ్మాయి దారిలో ఆగి తండ్రితో 'అబ్బా జాన్ ఒక్క నిమిషం. నేను ఇంటికి వెళ్లి ఇప్పుడే వస్తాను' అంది. "ఎందుకు?" అని అడిగాడు తండ్రి. అమ్మాయి అమాయకంగా "అబ్బాజాన్, వర్షం కోసం అల్లాహ్‌ను అడగబోతున్నాము. మనం గొడుగును మరచిపోయాము. తిరుగు ప్రయాణంలో వర్షం పడితే తడిసిపోతాం. అందుకు గొడుగు తీసుకుని వస్తాను" అని జవాబిచ్చింది.

### మితాహారం

ఉపవాసం ఒక పూర్తి శిక్షణ. ఇక్కడ కోరికలను నియంత్రించడమే అసలైన శిక్షణ. కానీ, కొంత మంది తినడానికే రమజాన్‌ను మాసం అన్నట్లు తిండికే పరిమితమై పోతారు. అలా చేయడం మంచిది కాదు. దీని ప్రభావం ఆరోగ్యం పై కూడా పడుతుంది. . భోగ భాగ్యాలలో తేలియాడే ధనవంతులు తమ భోజనాలలో బీదసాదలు, నిరుపేదలను విస్మరించకూడదు.

### అల్లాహ్ కొరకు ఖర్చు

అల్లాహ్‌కు మంచి రుణం ఇచ్చేవారు మీలో ఎవరైనా ఉన్నారా? దానిని ఆయన ఎన్నో రెట్లు అధికం చేసి తిరిగి ఇస్తాడు. (అల్ బఖర:245 ). ప్రవక్త (స) ఇలా తెలిపారు: "ఒక ముస్లిం మరో ముస్లింకు సోదరుడు. అతను తన సోదరుడ్ని అణచివేయలేడు లేదా నిస్సహాయంగా వదిలేయడు. ఎవరైతే తన సోదరుని అవసరాన్ని తీరుస్తారో, అల్లాహ్ అతని అవసరాన్ని తీరుస్తాడు. ఎవరైతే తన తోటి ముస్లిం కష్టాన్ని తొలగిస్తారో, అల్లాహ్ ప్రళయ దినాన అతని కష్టాన్ని తొలగిస్తాడు. అలాగే, ఎవరైతే ఒక ముస్లిం తప్పులను కప్పి పెడతారో, అల్లాహ్ ప్రళయ దినాన వారి తప్పులను మరుగున పెడతాడు". (బుఖారీ, ముస్లిం).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రమజాన్ మాసంలో చాలా ఉదారంగా ఖర్చు చేసేవారు, వేగంగా వీచే గాలి కంటే ఆయన దాతృత్వం చాలా గొప్పది. అల్లాహ్ మార్గంలో ప్రతి రోజు ఖర్చు చెయ్యండి. రమజాన్ మాసంలో అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయకుండా ఒక్క రోజు కూడా గడపకండి. ఉపవాసం ఉన్న వారికి సహరీ ఇఫ్తార్ల ఏర్పాటు చేయించండి, అనాథలను ఆదరించండి, మిత్రులు బంధువులకు సహాయం చేయండి, జకాత్ చెల్లించండి. ✦



# గీటురాయి

ఒక వారం చదవండి
ప్రతి వారం చదువుతారు!

**చందా వివరాలు**

| | |
|---|---|
| విడిప్రతి | ₹ 15 |
| ఆరు మాసాల చందా | ₹ 375 |
| సాలుసరి చందా | ₹ 750 |

బ్యాంక్ అకౌంట్ వివరాలు

**GEETURAI WEEKLY**
Central Bank of India, Noor Khan Bazar Branch, Hyderabad
A/c. No. 1042789768
IFSC Code. CBIN0282407

**GEETURAI WEEKLY**
SANDESHA BHAVANAM, LAKKADKOT,
CHATTA BAZAR, HYDERABAD - 500 002.
Phone: 24564583, 24576237
E-mail: geeturaiweekly@gmail.com

రమజాన్ శుభాకాంక్షలు

దైవప్రవక్త (స)లో మీకు అత్యుత్తమ ఆదర్శం ఉంది.
(అల్ అహ్జాబ్ : 21)

*S.K. Mohammad Ali*
Cell: 9440426434, 9949026447

# INDIAN

**OLD MOTORS & SPARE PARTS**

Ashok Leyland
ASHOK LEYLAND & TATA
TATA

Auto Nagar, Hyderabad Raod, PONNALA,
Siddipet-502 103, Dist. Siddipet (T.S.)

ఆదం సంతానమా! మేము మీపై దుస్తులను అవతరింపజేశాము.
అవి మీరు సిగ్గుపడే మీ శరీర భాగాలను కప్పుతాయి.
(దివ్య ఖుర్ఆన్ 7 : 26)

# Women's Needs

**A COMPLETE ACCESSORIES FOR WOMEN**

# 23-78/19/B, R.K. Nagar,
Anand Bagh X Road, Malkajgiri,
Hyderabad - 500 047.

Mohammed Tajuddin
Ph: 040-27244851
Cell: 9505224851





నసీరా బేగం

# రమజాన్ మాసంలో స్త్రీల బాధ్యతలు

**కారుణ్య ప్రభువైన అల్లాహ్** దయ వల్ల రమజాన్ మాసం వచ్చేసింది. మరొక రమజాన్ మన జీవితాల్లోకి ప్రవేశించింది. మరొక సువర్ణావకాశం లభించింది. రమజాన్ మాసం అనుభవం స్త్రీలకు కొత్తదేమీ కాదు. కాని ప్రతి స్త్రీ గడిచిపోయిన రమజాన్ మాసం కంటే ఈ రమజాన్ మాసంలో అధికంగా పుణ్యఫలాలు సంపాదించుకోవాలని తాపత్రయ పడుతుంది. ఎందుకంటే ఆమె తన గృహ సామ్రా జ్యానికి మహారాణి. హెూదా ఎంత గొప్పదో బాధ్యతలు కూడా అదే విధంగా ఉంటాయి కదా! ఒకవిధంగా చూస్తే రమజాన్ మాసంలో పురుషులకంటే స్త్రీలపైనే అధిక బాధ్యతలు ఉంటాయి అంటే అది అతిశయోక్తి ఎంత మాత్రము కాదు. ఎందుకంటే ఉపవాస వ్రతాలను పాటించే తమ కుటుంబ సభ్యులందరి అభిరుచులను దృష్టిలో పెట్టుకోవాలి. వారి ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకోవాలి. దానికనుగుణంగా వంటలు చేయాలి. సహరీ చెయ్యటం కోసం కుటుంబ సభ్యులందరినీ నిద్ర నుంచి మేల్కొలిపే పని నుంచి రాత్రి తరావీహ్ నమాజ్ పూర్తి అయి నిద్రకు అందరూ ఉపక్రమించే వరకు దాదాపుగా బాధ్యత అంతా ఆమెపైనే ఉంటుంది. దానితోపాటు అందరితో పోటీపడుతూ ఆరాధనల్లో అందరికంటే కూడా అధిగమించాలనే కోరిక కూడా ఆమెకు ఎక్కువగా ఉంటుంది. కాని సహనమూర్తి, త్యాగమూర్తి అయిన స్త్రీ ప్రతి రమజాన్ మాసంలో అందరి బాధ్యతలను, అన్ని బాధ్యతలను చక్కగా నిర్వహిస్తూ వచ్చింది. అదేవిధంగా ఈ రమజాన్ మాసంలో కూడా ఎప్పటి విధంగానే ఒక ప్రణాళిక ప్రకారం తన బాధ్యతలను నిర్వహించుకుంటే ఆందోళనకు గురికాకుండా ఆరోగ్యవంతంగా తన ఆరాధనలను కూడా చక్కగా నిర్వహించుకోవచ్చు. అడుగడుగునా లభించే పుణ్యఫలాలను మూటగట్టుకోవచ్చు. అయితే ఆమె కష్టాన్ని ఇంటివారు కూడా గ్రహించాలి. ఆమె ఆరోగ్యాన్ని పట్టించుకోవాలి. ఆమెకు సహాయపడి సంతోషాన్నివ్వాలి. ఆమె చేసే వంటకాల రుచిని పొగడాలి. ఇవన్నీ ఆమెకు బలాన్ని చేకూరుస్తాయి.

రమజాన్ మాసంలో స్త్రీలు, వారి ఇంటి సభ్యులు కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఆనందమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలి. సంతోషంగా సమయాన్ని గడపాలి. ఈ సమయాన్ని స్ఫూర్తిగా తీసుకుని మిగతా పదకొండు మాసాలు అదేవిధంగా గడిపే ప్రయత్నం చేయాలి.

✦ ఇది ఆత్మ ప్రక్షాళనం చేసుకునే మాసం. కాబట్టి ప్రతి స్త్రీ తన గత జీవితాన్ని ఒకసారి నెమరువేసుకోవాలి. తాను చేసే ఆరాధనలపై కూడా ఒకసారి దృష్టిని సారించాలి. తన సంకల్పాన్ని కూడా ఒకసారి చూసుకోవాలి. చిత్తశుద్ధిని పెంపొందించుకోవాలి. మనస్సును పరిశుద్ధపరచుకోవాలి. ఈ మాసం అంతా ఏది చేసినా కేవలం అల్లాహ్ కోసమే చేస్తానని, ఆయన ప్రసన్నత కోసమే చేస్తానని సంకల్పించుకోవాలి.

✦ అత్యధిక సమయాన్ని ఆరాధనల కోసం కేటాయించుకోవాలి. ఎందుకంటే మనం చేసే ఒక్కో పుణ్యం ఎన్నో రెట్లు అధికమైపోతుంది.

✦ అల్లాహ్‌కు అత్యంత సమీపమైపోయే విధంగా ఆరాధనలు

చెయ్యాలి. దేవునికీ మనకూ మధ్య రవ్వంత దూరమూ లేదు అనే భావం కలిగేవిధంగా చెయ్యాలి.

✦ ఈ మాసం ఖుర్‌ఆన్ గ్రంథం అవతరించిన మాసం కాబట్టి పూర్తి గ్రంథాన్ని ఈ మాసంలో కనీసం ఒక్కసారైనా పారాయణం చెయ్యటానికి కృషి చెయ్యాలి. మన జీవితాలను తీర్చిదిద్దే, ఇహ పర లోకాల సాఫల్యాన్ని చేకూర్చే గ్రంథాన్ని అవతరింపజేసిన ఆ అల్లాహ్‌కు కృతజ్ఞతాపూర్వకంగా, సంతోషపూర్వకంగా ఆ హక్కును నెరవేర్చే ప్రయత్నం చెయ్యాలి.

✦ చాలామంది మహిళలు మొత్తం ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ఒక్కసారి కాదు, రెండుసార్లు కాదు, మూడుసార్లు, నాలుగు సార్లు కూడా పారాయణం చేస్తారు. దీనికారణంగా పుణ్యఫలాలు అయితే తప్పకుండా లభిస్తాయి కాని దేవుడు ఏ ఉద్దేశ్యంతోనైతే ఈ గ్రంథాన్ని అవతరింపజేశాడో ఆ ఉద్దేశం మటుకు పూర్తిగా నెరవేరదు.

✦ ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ఈ మాసంలో దాని అనువాదాన్ని, వ్యాఖ్యానాన్ని చదివి అర్థం చేసుకునే ప్రయత్నం చెయ్యాలి. లేదా ఖుర్‌ఆన్ గ్రంథాన్ని విడమర్చి బోధించే సమావేశాలలో హాజరయ్యే ప్రయత్నం చెయ్యాలి. లేదా ఇంటిలోని వారందరూ కలిసి కూర్చుని అర్థం చేసుకుంటూ చదివే ప్రయత్నం చెయ్యాలి.

✦ నమాజు చేసిన తరువాత, ఖుర్‌ఆన్ గ్రంథం పారాయణం చేసిన తరువాత అత్యధికంగా దుఆలు చేసుకోవాలి. అల్లాహ్ అవసరం, ఆయన సహాయం మనిషికి ప్రతి క్షణం ఉంటుంది. ఇహలోకంలోను ఉంటుంది, పరలోకంలోను ఉంటుంది. కనుక ఆయనను ఎక్కువగా వేడుకోవటం, క్షమాభిక్షను కోరటం, ఆయన ప్రసన్నతను కోరటం చాలా అవసరం. అల్లాహ్ అత్యంత కరుణామయుడు, అపార కృపాసాగరుడు. ఆయన తప్పకుండా మన్నిస్తాడు. మనం అడిగింది తప్పకుండా ప్రసాదిస్తాడు.

✦ ఈ మాసంలో తరావీహ్ ఒక ప్రత్యేక నమాజు. ఆ నమాజు చేసేవారి ఆనందం పట్టలేనిదిగా ఉంటుంది. చాలా మస్జిద్‌లలో తరావీహ్ నమాజు చెయ్యటానికి స్త్రీల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు ఉంటాయి. ఆ అవకాశాన్ని స్త్రీలు పూర్తిగా వినియోగించుకోవాలి. ఎందుకంటే పూర్తి ఖుర్‌ఆన్ గ్రంథాన్ని మంచి ఖిరాత్‌తో ఒకసారి తమ చెవులారా వినే అవకాశం, దాని ద్వారా ప్రశాంతత పొందే అవకాశం లభిస్తుంది.

✦ అయితే ఇవన్నీ చెయ్యటానికి మనకు సమయం ఎలా లభిస్తుంది? అని చాలామంది స్త్రీలు వాపోతూ ఉంటారు. తాము చక్కగా చెయ్యలేకపోతున్నామని బాధపడుతూ ఉంటారు. ఆ బాధతోనే ఆ మాసం అంతా గడిపేస్తారు. సమయం అనేది, అవకాశం అనేది ఎవరో ఇస్తే మనకు లభించేది ఎంత మాత్రమూ కాదు. అది తాను స్వయంగా కల్పించుకునేది, తాను స్వయంగా పొందేది.

✦ కనుక ప్రతి స్త్రీ తన సమయాన్ని, తన బాధ్యతలను చక్కగా అర్థం చేసుకోవాలి. వాటిని చక్కగా నిర్వహించాలి. ఎందుకంటే ఉపవాసవ్రతంలో ఉంటూ బాధ్యతలను నిర్వహించటం కూడా ఆరాధన క్రిందకే వస్తుంది. ఆమె సంకల్పానికి అనుగుణంగా ప్రతిఫలమూ లభిస్తుంది. అయితే ఆ బాధ్యతలను నెరవేర్చే సమయంలో వంటావార్పు చేసే సమయంలో మధ్యమధ్యన కొద్దిపాటి సమయం లభిస్తూ ఉంటుంది. చాలామంది స్త్రీలు ఆ సమయాన్ని వృథా చేస్తూ ఉంటారు. పని మొత్తం అయిన తరువాత తేలికగా ఆరాధనలు చేసుకుందాం అని అనుకుం


రమజాన్
శుభాకాంక్షలు!
**పీస్ హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు హకీమ్ నాజిర్ హుసైన్ గారి అభ్యర్థన**
27 మార్చి 2022 ఆదివారం నాడు ఉ॥ 11-30 ని. లకు 'మస్జిద్-ఎ-ఇలాహి', గ్రామం రాజేంద్ర నగర్, మండలం త్రిపురారం, జిల్లా నల్గొండలో ప్రారంభించడం జరిగింది. అందరి సహాయ సహకారాలతో అల్‌హమ్దులిల్లాహ్ ఈ మస్జిద్ నిర్మాణం పూర్తయినందుకు మస్జిద్ కమిటీ అధ్యక్షులు పేరు పేరున అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రమజాన్ సందర్భంగా "రమజాన్ కిట్" పేదలకు పంపిణీ చేయటం జరుగుతుంది. దీని కొరకు దాతలు తమ సహాయాన్ని అందించి ఇహపరలోకాల్లో పుణ్యఫలాలను పొందాలని అభ్యర్థిస్తున్నాను.
**హకీమ్ నాజిర్ హుసైన్**
అధ్యక్షులు, పీస్ హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ
మరిన్ని వివరాలకు సంప్రదించండి: సెల్ :
**8978308041**





టారు. అలాకాకుండా మధ్యమధ్యలో లభించే కొద్దిపాటి సమయంలో కూడా ఖుర్‌ఆన్ గ్రంథాన్ని చదువుకోవచ్చు. రెండేసి రకాతుల చొప్పున నమాజును చేసుకోవచ్చు. లేదా పనులు చేసుకుంటూ తమ సెల్‌ఫోన్ ద్వారా ఖుర్‌ఆన్ పారాయణం వినవచ్చు లేదా నోటితో దైవనామస్మరణ చేసుకోవచ్చు. దురూద్ పఠించవచ్చు. దుఆలు చేసుకోవచ్చు. ఈ విధంగా ప్రతి క్షణాన్ని వినియోగించుకోవచ్చు. బొట్టు బొట్టు కలిసి సముద్రంగా మారి నట్లు ఒక్కొక్క సత్కార్యం కలసి అసంఖ్యాకమైన సత్కార్యాలుగా మారిపోతాయి. అంతేకాదు, ప్రతి క్షణం దైవారాధనలోనే మునిగి ఉన్నట్లుగా మన ఖాతాలో వ్రాయబడుతుంది.

✦ ఇంకా ప్రతి స్త్రీ వంటకాలను ఒక ప్రణాళికగా చేసుకోవాలి. ఉపవాసాలు ఉంటున్నారని, అధిక బలం కావాలని ప్రతి ఒక్కరికి ఇష్టమైనవిగా చేసుకుంటూ ఉంటే ఎంత సమయం ఉన్నా అది సరిపోదు. కనుక ఒక నెలంతా ఉపవాసాలు ఉండవలసి ఉంది కాబట్టి ఒక్కో దినం ఒక్కో మంచి వంటకం చేసుకుంటే సరిపోతుంది. పండ్లు, ఫలాలు అధికంగా తీసుకుంటే సమయమూ మిగులుతుంది, ఆరోగ్యమూ చేకూరుతుంది.

✦ బంగారు ఆభరణాలు స్త్రీలే ధరిస్తారు కాబట్టి దాని బరువు కూడా ఎక్కువగా వారికే తెలిసి ఉంటుంది. కాబట్టి చక్కగా వాటన్నింటినీ తూకం వేసి, ధర కట్టి జకాత్ దానాన్ని చెల్లించాలి. ఒక్కొక్కప్పుడు జకాత్ చెల్లించటానికి డబ్బులు లేనట్లయితే అందులో నుంచే కొంత బంగారాన్ని అమ్మి అయినా సరే జకాత్ దానాన్ని చెల్లించాలి. ఎందుకంటే జకాత్ దానం విధిగా చెల్లించ వలసిన బాధ్యత. దానిద్వారా ధనం మరింత పెరుగుతుంది.

✧


అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించేవాడు
తన పొరుగువారి పట్ల సద్భావంతో మెలగాలి.
(మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)

JAMAAT-E-ISLAMI HIND
Bahadurpura, Hyderabad

Islamic Center, # 8-13-98/1, Rasheed Colony,
Hsan Nagar 'x' Road,Mailardevapally, R.R. Dist. Pin 500 051. T.S.
Email: bahadurpurajih@gmail.com

తండ్రి తన సంతానానికి బహూకరించే వాటన్నింటిలో శ్రేష్ఠమైన కానుక ఉత్తమమైన చదువు, సంస్కారాలే.
(ప్రవక్త ముహమ్మద్ (స)

# జామియా సిరాజుల్ ఉలూమ్

## కరిచర్లగూడెం, గోపాలపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.

అల్లాహ్ అనుగ్రహంతో గత 13 సంవత్సరాల నుండి ధార్మిక విద్య (హిఫ్జ్ ఖురాన్)తో పాటు ఆంగ్ల మాధ్యమంలో ఆధునిక విద్యను అందిస్తున్న విద్యా సంస్థ **జామియా సిరాజుల్ ఉలూమ్**. గత విద్యా సంవత్సరం (2018-19)నుండి షోబె ఆలిమియత్ కూడా ప్రారంభించబడినది.




**సంస్థ ప్రత్యేకతలు**

- అనుభవజ్ఞులు అయిన హాఫిజ్‌లు, ఆలిమ్‌ల పర్యవేక్షణ.
- అమ్మ ఒడి పథకం వర్తిస్తుంది.
- అర్హులైన ఉపాధ్యాయ బృందం
- సౌకర్యవంతమైన హాస్టలు వసతి
- పౌష్టికాహారం

అడ్మిషన్లు జరుగు తేది: 10-06-2022



ధార్మిక స్పృహ, ఇస్లామీయ ఉద్యమ స్ఫూర్తి కలిగిన హాఫిజ్‌లను, ఆలిమ్‌లను తయారు చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయబడిన ఈ విద్యా సంస్థ నందు మీ పిల్లలను చేర్పించండి. తద్వారా ఇహపరలోకాలలో సాఫల్యం పొందే అవకాశం ఉంది.

**జామియా సిరాజుల్ ఉలూమ్ ఛారిటబుల్ ట్రస్ట్**

| చైర్మన్ | డైరెక్టర్ |
| --- | --- |
| జనాబ్ ముహమ్మద్ రఫీఖ్, అమీర్ హల్కా జమాఅతె ఇస్లామీ హింద్, ఆంధ్రప్రదేశ్ | జనాబ్ ముహమ్మద్ గౌస్ సెల్: 8977269564 |





ఈ సంస్థకు మీ తోడ్పాటు అందించడానికి సంప్రదించండి: 9347716217, 8977269564
**Phone Pay & Google Pay : 6303098544**

**JAMIA SIRAJ UL ULOOM CHARITABLE TRUST**

A/c. No.33102812991 IFSC Code: SBINOO12721, SBI, Koyyalagudem, A.P. India.



షరీఫా, విజయవాడ

# సహరీలో తింటేనే శుభాలు

**ఉపవాసం (రోజా)** అంటే అసలు ఆపటం, ఆగి ఉండటం, అదుపు చేసుకోవటం, కట్టుబడి ఉండటం అనే అర్థాలు వస్తాయి. ఇస్లామీయ పరిభాషలో ఉపవాసం అంటే ఒక నిర్ణీత కాలం గడిచిపోయే వరకు అన్నపానీయాలను త్యజించటం, లైంగిక వాంఛలను అదుపులో ఉంచుకోవటం అని భావం. హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖించారు. మహనీయ ముహమ్మద్(స) ప్రవచించారు : “అల్లాహ్ సెలవిచ్చాడు. ఆదం సంతతికి చెందిన ఆచరణలన్నీ వారి స్వయానికి చెందినవి. ఒక్క ఉపవాసం మినహా. ఎందుకంటే అది (ఉపవాసం) నాది. దాని ప్రతిఫలం స్వయంగా నేను (నా దాసునికి) ఇస్తాను. అని సృష్టికర్త స్వయంగా తెలియజేయటం విశేషం. అన్ని చెడుల నుండి కాపాడే ‘రోజా’ ఒక డాలు వంటిది.

## సహరీ

ఉపవాసం పాటించేవారు రాత్రి చివరలో ఉషోదయానికి ముందు భుజించటాన్ని సహరీ అంటారు. సహరీ ప్రవక్త(స) సంప్రదాయం. చివరి ఘడియలలో సహరీ భుజించటం ప్రవక్త(స) ఆదేశంగా మనకు తెలుస్తుంది. ఉపవాసం పాటించటానికి సంకల్పం (నియ్యత్) తప్పనిసరి. రోజా ఉంటున్నాను అని మనసులో సంకల్పించుకున్నా సరిపోతుంది. ప్రవక్త(స) కాలంలో నేటిలా కాల కొలమానాలు లేవు. కనుక అల్లాహ్ ఆదేశాలను పాటిస్తూ మహాప్రవక్త ముహమ్మద్(స) సహరీ భుజించటానికి ఒక పద్ధతిని నిర్దేశించారు. అది ఏమిటంటే సహరీ సమయం ప్రారంభ సూచకంగా హజ్రత్ బిలాల్ (ర) అజాన్ ఇవ్వటం, ఫజర్ నమాజ్ కోసం అజాన్ మక్తూమ్(ర) ఇవ్వటం. ఇబ్నె మక్తూం అజాన్ ఇచ్చేవరకు తినండి, త్రాగండి అంటూ ప్రవక్త(స) ప్రవచించిన విషయాన్ని ఇమామ్ ముహమ్మద్ ఉటంకించారు. సహరీ భుజించే విషయంలో ఒక హదీసులో కనీసం ఒక గుక్కెడు నీళ్ళైనా త్రాగాలి లేదా ఒక ఖర్జూరం కానీ మునఖ్ఖహ్ (ఎండు ద్రాక్ష) గాని తినాలని ఉంది. ప్రవక్త(స) ఇలా బోధించారు : సహరీ భుజించటంలో శుభముంది. ఏమీ లేకపోతే కొన్ని మంచి నీళ్ళయినా త్రాగండి. సహరీ చేయటంలో నింపాదిగా వ్యవహరించాలి. ఆఖరి క్షణం వరకు సహరీ భుజించాలి. అయితే ఉషోదయానికి పూర్వమే సహరీ ముగించాలి. ‘మనకు ఇతర గ్రంథ ప్రజలకు ఉపవాసాల్లో ఉన్న భేదం సహరీ భుజించటంలో ఉంది’ అని ప్రవక్త(స) బోధించారు. “మీలో మంచి వైపునకు పిలిచేవారు, చెడు నుండి వారించేవారు తప్పకుండా ఉండాలి” అని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. అలా మంచి వైపునకు పిలిచేవారికి శిక్షణ సహరీ నుండే లభించటం విశేషం. సహనం, సమయ పాలన, త్యాగం, ఓర్పు, క్షమ, లైంగిక వాంఛలను అదుపులో ఉంచుకోవటం, మనోనిగ్రహం, జవాబుదారీతనం లాంటి ఉత్తమ లక్షణాలు పెంపొందేవి ఈ ఉపవాసాల వల్లనే. అందువల్లనే ‘సంకల్పశుద్ధి’ తప్పనిసరి. ఇతరుల మెప్పు కోసం కాదు, కేవలం అల్లాహ్ ప్రసన్నత పొందటానికే చేయాలి. హజ్రత్ అబూ హురైరా(రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త(స) ఇలా బోధించారు : అజాన్ వాక్యాలు మీ చెవిన పడినప్పుడు మీ

చేతిలో సహరీ భోజన పళ్ళెం ఉండినట్లయితే అతను ఆ పళ్ళాన్ని కిందపెట్టక అందులోని భోజనాన్ని పూర్తిగా తినాలి' ప్రవక్త(స) మరో ఉపదేశంలో 'సహరీ చివరి సమయంలోను, ఇఫ్తార్ ప్రారంభ సమయంలోనూ చేయటం ఉత్తమం' అని సెలవిచ్చారు (తిర్మిజీ). సహరీ సమయం దాటిన తరువాత ఒక్క నీటిబొట్టు కూడా గొంతులో దిగటానికి అంగీకరించడు దైవ విశ్వాసి అయిన ముస్లిం.

### ఇఫ్తార్

మగ్రిబ్ నమాజ్‌కు 15 నిమిషాల ముందుగా అంటే సూర్యాస్తమయానికి 20 నిమిషాల ముందు ఉపవాసాన్ని విరమిస్తూ స్వీకరించే ఆహారాన్ని ఇఫ్తార్ అంటారు. ఈ ఇఫ్తార్ సమయం ఉపవాసికి అత్యంత విలువైనది. ప్రవక్త ముహమ్మద్ (స) ఇఫ్తార్ త్వరగా చేస్తున్నంత కాలం ముస్లింలు మంచి పరిస్థితుల్లో ఉంటారు అని, ఇఫ్తార్‌లో త్వరపడేవారు అల్లాహ్‌కు అత్యంత ప్రియతములని ప్రవక్త(స) బోధించారు. దుఆ పేరుతో ఇఫ్తార్‌ను ఆలస్యంగా చేయటం సరికాదు. ఇఫ్తార్ సమయానికి కనీసం 10 నిమిషాల ముందు దుఆ కోసం కూర్చోవాలి. ప్రవక్త(స) సెలవిచ్చారు : "ఇఫ్తార్ సమయంలో ఉపవాసి చేసే ప్రార్థనలన్నీ తప్పనిసరిగా స్వీకరించబడతాయి" (బుఖారీ). ఇఫ్తార్‌లో ఖర్జూరాలు, నీరు, లస్సీలాంటి పదార్థాలు వాడటం ప్రవక్త సంప్రదాయం (తిర్మిజీ). ధర్మబద్ధ ఆహారంతోనే ఉపవాసం విరమించాలి. ప్రశాంత చిత్తంతో దుఆ (ప్రార్థన)లలో ఇఫ్తార్‌కు ముందు సమయం గడపాలి. ఉపవాసికి ఇఫ్తార్ చేయించటం ఎంతో పుణ్యకార్యం. ఉపవాసికి ఎంతటి పుణ్యఫలం లభిస్తుందో అంతే పుణ్యం ఇఫ్తార్ చేయించిన వ్యక్తికీ లభిస్తుంది (బుఖారీ). ఇఫ్తార్ చేయించటం పుణ్యకార్యం కాబట్టి ఉపవాసులకు ఇఫ్తార్ చేయించి భోజనం పెట్టించేటంత సొమ్ము లేకపోయినట్లయితే కేవలం ఒక ఖర్జూర ఫలంతో లేక గ్రుక్కెడు పాలతో కనీసం నీళ్ళతోనయినా ఇఫ్తార్ చేయిస్తే చాలు' అని మహాప్రవక్త ముహమ్మద్(స) బోధించారు. "ఉపవాసికి రెండు సందర్భాలలో అమితమైన ఆనందం కలుగుతుంది. ఒకటి: ఉపవాస విరమణ సమయంలో. రెండు : తన ప్రభువును కలుసుకున్నప్పుడు. ఈ ప్రపంచంలో ఆచరించే సత్కార్యాలకు ప్రతిఫలం పరలోకంలో లభించే బహుమానాలు, దైవాన్ని ప్రత్యక్షంగా కలుసుకోవటంలోని ఆనందానుభూతి, దైవసాన్నిహిత్యం అని విశదమవుతుంది.


బాలికల ధార్మిక విద్యా నిలయం

**జామియా రియాజుస్సాలిహాత్**

నిర్వహణ జమాఅతె ఇస్లామీ హింద్, గ్రేటర్ హైదరాబాద్

16-7-430, రషీద్ ఫంక్షన్ హాల్ ఎదుట, ఆజంపుర, హైదరాబాద్ (తెలంగాణ), ఇండియా.

ఫోన్ : 040-24560140, మొబైల్ : 9381733069. Email: jrsaalihat@gmail.com

**జామియా ప్రత్యేకతలు :**

- ధార్మిక విద్యతో పాటు, స్పోకెన్ ఇంగ్లీషు, కంప్యూటర్ బేసిక్స్.
- ఫిఖా పంథాల గురించి సంయమనంతో కూడిన ఆలోచన ప్రోత్సహించడం.
- సందేశ ప్రచార స్ఫూర్తిని కలుగజేయడం.
- హాస్టల్ వసతి.



**జామియా కోర్సులు:**

- **నాజిరా, హిఫ్జ్ ఖుర్ఆన్ మజీద్** : ఖుర్ఆన్ చదవడం తెలిసి ఉండాలి. కనీస వయస్సు 8 సంవత్సరాలు.
- **ఐదాది స్పెషల్ కోర్సు** : ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో బలహీనంగా ఉన్న విద్యార్థులు, ఖుర్ఆన్ పారాయణం తెలియని విద్యార్థుల కోసం, కనీస వయస్సు 12 సంవత్సరాలు.
- **ఐదాదియా (ఐదాది కోర్సు)** : ఉర్దూ చదవడం, రాయడం తెలిసుండాలి, దివ్య ఖుర్ఆన్ పారాయణం చేయగలగాలి. కనీస వయస్సు 12 సంవత్సరాలు.
- **ఆలిమా (మూడేళ్ళ కోర్సు)** : ఐదాదియా స్థాయి కలిగిన వారి కోసం.
- **ఫాజిలా (రెండేళ్ళ కోర్సు)** : ఆలిమా కోర్సు పూర్తి చేసిన వారి కోసం.



Md. Quamruddin
Cell: 8519831156

Md. Raziuddin
96425 95544

అల్లాహ్ భయభక్తులు కలవారిని ప్రేమిస్తాడు. (దివ్యఖుర్‌ఆన్ 3:76)

హుదా ట్రేడర్స్

శివ టాకీస్ దగ్గర, మెయిన్ రోడ్, కోరుట్ల - 505 326

డీలర్స్: అల్ట్రాటెక్, కేశోరాం, కోరమాండల్ కింగ్, పెన్నా, నాగార్జున, సాగర్, మహా సిమెంట్స్, సాబాద్, పాలిష్, కలర్ రాయి, చార్మినార్ సిమెంట్ రేకులు, బెంగుళూరు గూన మొ॥వి లభించును.




Huda Traders, Near Shiva Talkies, Main Road, Korutla, Dist. Jagityal (T.S)


ఇస్లాం అంటే శాంతిని బోధించే ధర్మంగా, ముస్లింలు ప్రేమకు, సహనానికి ప్రతిరూపం అనే విషయాలు సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉంది. ఈ బాధ్యతను ముస్లిం సమాజం గుర్తించి ఆచరించిననాడు సమాజంలోని ప్రజలు పరస్పరం ప్రేమ, సహనం, సోదర భావాలతో సుఖ జీవనం సాగిస్తారు. ఈ పవిత్ర మాసపు పవిత్రతను ఉపవాసాల అసలు లక్ష్యాన్ని, ఇఫ్తార్ విందుల శుభాలను అందరికీ తెలియజేయాలి. ఈ నెలలో పాటించే సహరీ, ఇఫ్తార్ ఆచరణలను ప్రవక్త ముహమ్మద్(స) చూపిన ఆచరణ ప్రకారం ఆచరించే భాగ్యాన్ని విశ్వప్రభువు అల్లాహ్ ప్రసాదించుగాక. ఆమీన్!

✦


Prop: S.S. Asif

ప్రజలను సహృదయంతో పలకరించండి!
(అల్ బఖర : 83)

Cell: 9704151516
9652357864



S.S.
COMMUNICATION MOBILES
Sales & Services



Siddipet Dist.

*Ramazan Mubarak*

పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించిన నెల రమజాను నెల. మానవులందరికీ (ఆ గ్రంథం) మార్గదర్శకం. రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి.

(ఖుర్‌ఆన్ 2 : 285)

అల్లాహ్ వడ్డీని నశింపజేస్తాడు. వ్యాపారాన్ని వృద్ధి చేస్తాడు. (ఖుర్‌ఆన్)

ఎవరయితే అప్పు తీర్చాలనే సదుద్దేశం కలిగి ఉంటాడో అతని కొరకు అల్లాహ్ సౌకర్యాలను కల్పిస్తాడు. (హదీస్)

# SEVA MACCS

**Branch:** Shop No.1-5-39, Opp. Dist. Civil Court,
Alenoor Buggappa Complex, Civil Lane,
**NARAYANPET - 509 210**



Osman Obaidullah Mujahid Siddiqui
Seva BMC President
Cell. 9704444441.



Ahmed Khan
BMC Member
9866556895



Arshad Faisal
BMC Member
9866428495



Hussain Pasha
BMC Member
9052099514



Zahiruddin Sofi
BMC Member
9440832742

Branch Manager
*Janab Abdul Majeed*, 9063674885




**ఇస్లాం ధర్మంలో ఆరాధన** అనే పదానికి విస్తృతమైన అర్థమే ఉంది. ఆరాధనను కేవలం మస్జిదు, ఇంటి గోడలకు పరిమితం చేయకూడదు, ఆరాధన అంటే కేవలం నమాజు ఉపవాసాల వరకే పరిమితులు విధించకూడదు. మస్జిదు, ఇళ్ళు దాటి విశ్వాసి చేయవలసిన ఆరాధనలు అనేకం ఉన్నాయి, అందులో ధన సంబంధమైన ఆరాధన జకాత్ కూడా ఉంది.

జకాత్ ఇస్లామీయ మూల స్తంబాల్లో ఒకటి, ఖురాన్‌లో నమాజ్ గురించి ప్రస్తావన వచ్చిన దాదాపు ప్రతి సారి జకాత్ ప్రస్తావన ఉంటుంది. ఖురాన్‌లో జకాత్ గురించి దాదాపు 32 సార్లు అల్లాహ్ ప్రస్తావించాడు. విశ్వాసి ఇస్లాం యొక్క అన్ని ఆజ్ఞలకు బద్ధుడు కావాల్సిందే, మనిషి సంఘ జివి, సంఘంతో తన అవసరాలు తీర్చుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటాడు. అలాంటి సమాజంపై తనకంటూ కొన్ని హక్కులు ఉంటాయి. కొన్ని బాధ్యతలు ఉంటాయి. అలాంటి ఒక ఆర్థిక బాధ్యత జకాత్. మనిషి తాను సంపాదించింది తాను మాత్రమే తినాలి అని ఇస్లాం చెప్పదు, తాను తింటూ తన పక్కన ఉన్నవారి బాగోగులను కూడా చూడమంటుంది. సమాజంలో ఉన్న పేద వర్గాలకు తన సంపదలో నుండి జకాత్ రూపంలో సహాయాన్ని అందించ మంటుంది. తాను సంపాదించి తినగా మిగులు సంపదపై ఒక సంవత్సరం దాటితే నిర్ణీత శాతాన్ని పేదలకు ఇవ్వమంటుంది. ఇస్లాం కేవలం మనుషుల్లోనే అసమానతలను అంతం చేయటమే గాకుండా, సమాజంలో ఆర్థిక అసమానతలను కూడా రూపుమాపే ఆర్థిక ప్రణాళిక చూపిస్తుంది.

ఖురాన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

"అల్లాహ్‌నూ, అంతిమ దినాన్ని విశ్వసించి, నమాజును స్థాపించే వారు, జకాత్ ఇచ్చే వారు, అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ భయపడని వారు మాత్రమే మస్జిదులకు సంరక్షకులు, సేవకులు కాగలుగుతారు." (9:18)

ఇస్లామీయ మూలస్తంబాల్లో ఒకటి ఆచరించి ఇంకోటి ఆచరించను అనే హక్కు విశ్వాసికి లేదు, నమాజులు ఆచరిస్తూ ఉపవాసాలు ఉండని వారు కొందరుంటే, నమాజ్ ఉపవాసాలు ఆచరిస్తూ జకాత్ విధి అయినా కూడా జకాత్ ఇవ్వని వారూ ఈ సమాజంలో ఉన్నారు. ఇది ఏ మాత్రం అంగీకరింపదగని విషయం.

## జకాత్ ఎవరిపై విధిగావించబడింది? ఎవరు ఇవ్వాలి? ఎంత ఇవ్వాలి

ధనవంతుడైన ప్రతి ముస్లింపై జకాత్ విధి అవుతుంది. స్థోమత వుండి కూడా జకాత్ చెల్లించని వారు దైవాగ్రహానికి అర్హులు. జకాత్ చెల్లింపుకు కావాల్సిన పరిమితులు 7 1/2 తులాలు (85 గ్రాములు) బంగారం, 52 1/2 తులాలు (595 గ్రాములు) వెండిపై జకాత్ విధిగావించబడింది.

కేవలం వెండి బంగారాల పైనే కాదు భూ ఉత్పత్తులపై కూడా జకాత్ విధి అయినట్టు ఖురాన్ ద్వారా స్పష్టమవుతుంది. దానినే ఉష్ర్ అంటారు. ఉష్ర్ శాబ్దిక అర్థం పదో వంతు అని. అంటే ఉత్పత్తికి సంబందించిన జకాత్ అని అర్థం.

"విశ్వసించిన ప్రజలారా! మీరు సంపాదించిన ధనంలోని, మేము మీ కొరకు నేల నుండి ఉత్పత్తి చేసిన దానిలోని మేలైన భాగాన్ని దైవమార్గంలో ఖర్చు పెట్టండి."(2:267)

ఇదే విషయాన్ని కారుణ్య ప్రవక్త ముహమ్మద్ (స) వివరిస్తూ,

"వర్షం లేక సెలయేరులు (నదులు, వాగుల)ద్వారా నీరు పొందే భూముల(ఉత్పత్తుల)పై గాని స్వతహాగా (నదులు దగ్గర్లో ఉండటం వల్ల) నీరు పొందే భూముల(ఉత్పత్తుల)పై గాని ఉష్ర్ చెల్లింపు విధి(వాజిబ్) అవుతుంది. బావుల నుండి తోడటం ద్వారా నీరు పొందే నేలల(ఉత్పత్తుల)పై అర్థ 1/2 ఉష్ర్ చెల్లింపు విధి (వాజిబ్)అవుతుంది" (బుఖారీ బైహఖి)

"నదులు, వర్షాల వల్ల పండిన పంట పై పదో వంతు, మేటబావి ద్వారా పండే పంట పై ఇరవయ్యే వంతు ఉష్ర్ (జకాత్) ఉంది." (ముస్లిం)

### జకాత్ ఎవరికి ఇవ్వాలి..

జకాత్ ఏదో ఉద్రేక పురితా భావాలతో ఎవరికో ఒకరికి ఇచ్చి చేయి దులుపుకోవడాన్ని ఇస్లాం ఏ మాత్రం అంగీకరించదు. ఒక ప్రణాళిక ప్రకారం పేదరికాన్ని దూరం చేసే విధానాన్ని చూపి స్తుంది. ఏ ఉద్దేశ్యంతో జకాత్ విధానాన్ని అల్లాహ్ ఉధ్బవింప చేశాడో ఆ ఉద్దేశ్యం లక్ష్యం నెరవేరాలంటే, అల్లాహ్ ఎవరికి ఇవ్వమని బోధించాడో వారికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి, అల్లాహ్ తన గ్రంథం ఖురాన్‌లో ఇలా అంటున్నాడు:

"ఈ జకాత్ నిధులు అసలు కేవలం నిరుపేదలకు, అక్కరలు తీరని వారికీ, జకాత్ వ్యవహారాలకై నియుక్తులైన వారికీ, ఇంకా ఎవరి హృదయాలను గెలుచుకోవటం అవసరమో వారికీ, ఇంకా బానిసల విముక్తికి, రుణ గ్రస్తుల సహాయానికి, దేవుని మార్గంలోనూ బాటసారుల ఆతిథ్యానికి వినియోగించటం కొరకు, ఇది అల్లాహ్ తరపు నుండి నిర్ణయించబడిన ఒక విధి." (9:60)

### జకాత్ ఒక వ్యవస్థీకృత రూపం:-

మన దేశంలో ముస్లింలలో 30% మంది బీదవారు వున్నారు. యాచకులల్లో 25శాతం ముస్లింలు ఉన్నారు. వీరిలో స్త్రీలు ఎక్కువగా వున్నారు. జకాత్ ద్వారా ఈ దుస్థితి మెరుగుపరిచే పాలసీని మనం రూపొందించాలి. మన దేశంలో చిన్న చిన్న సంస్థలు జకాత్ వసూలు చెస్తున్నాయి. మలేషియ, బంగ్లాదేశ్, ఇండోనేషియా, దక్షిణఆఫ్రికా వంటి దేశాల్లో ప్రజల నుండి జకాత్‌ను వసూలు చేసే పెద్ద పెద్ద సంస్థలు ఉన్నాయి.

జకాత్‌ని సర్వ సామాన్యం చేసి ఒక వ్యవస్థీకృత రూపంలోకి తెచ్చినప్పుడు దశల వారిగా పేదరిక నిర్మూలన జరుగుతుంది. ఆర్థిక వనరులు వృద్ధి చెందుతాయి. అల్లాహ్ తలిస్తే జకాత్ తీసుకునే వారే ఒకరోజు ఇచ్చేవారుగా మారతారు.

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ మరియు ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ ఖలీఫాల కాలంలో జకాత్ ఇచ్చే వారు మాత్రమే వుండే వారు, దాన్ని స్వీకరించే వారు ఎవరూ లేరు. మన సమాజంలోను అదే పరిస్థితి నెలకొల్పడానికి కృషి చెయ్యాలి....షేరింగ్ తోనే కేరింగ్ సొసైటీ ఏర్పడుతుంది. ✦

Ramazan Mubarak
అల్లాహ్ ప్రజలకు జకాత్‌ని విధించాడు.
అది ధనికుల నుండి వసూలు చేయబడుతుంది,
నిరుపేదలకు అందజెయ్యబడుతుంది.
- ముహమ్మద్ ప్రవక్త (స)
CITY
LIGHT HOUSE

MD. NAJMUDDIN
Station Road
KHAMMAM - 507 001.
Cell: 99890 08414



షేక్ అబ్దుల్ బాసిత్, కొత్తగూడెం

# రమజాన్ వసంతం

**మండుటేసవి కాలం..** నేల బీటలు వారి దాహంతో విలవిల లాడుతూ నీళ్ళ కోసం పరితపిస్తున్నట్లు ఉంది. ఎటు చూసినా మోడువారిన చెట్లు , దుమ్ము ధూళితో నిండిన చేలు. వేసవికాలం తరువాత వర్షాకాలం వస్తుంది. ఎండి కృశించిన నేల పచ్చని పంటలతో కళకళలాడుతుంది. మరుసటి యేడాది వరకు ఆహారం అందిస్తుందన్న నమ్మకం ఉన్న కష్టజీవి రైతు వర్షాకాలానికి ముందే తన చేనులోని పిచ్చి మొక్కలు పీకి వేసి, పొలం దున్ని వర్షపు రాక కోసం ఎదురు చూస్తూ ఉంటాడు. ఇది ప్రతి యేటా జరిగే ప్రక్రియనే.

సరిగ్గా ఇలాగే, ప్రతి యేటా మానవుల్లో అల్లాహ్‌ను విశ్వసించిన వారిని సంస్కరించి, దైవభీతి కల మంచి మనుషులుగా మలచడానికి రమజాన్ నెల వస్తుంది. విశ్వాసులు చాలా మంది రమజాన్ కన్నా ముందు ఈ ప్రాపంచిక మాయలో పడి అల్లాహ్‌ను స్మరించవలసిన రీతిలో స్మరించరు. ఒక మనిషిగా ఈ భూమి మీద ఎలా జీవించాలో, ఎలా జీవిస్తే ఇహపరాలలో సాఫల్యం పొందుతాడో తెలిపే దైవాదేశాల అంతిమ దైవ గ్రంథం ఖుర్ఆన్‌ను పఠించకుండా నిర్లక్ష్యం చేస్తారు. అందుకే రమజాన్ కన్నా ముందు మస్జిదులన్నీ బోసిపోయి ఉంటాయి. నమాజీలు అతి కొద్ది మంది మాత్రమే కనిపిస్తారు. ఖుర్ఆన్ పారాయణం చేసేవారు చాలా తక్కువ మంది ఉంటారు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మరచిపోతారు. అవసరాలు తీరని నిరుపేదలు, అనాథలు, వితంతువుల గురించి ఆలోచించే తీరిక లేకుండా ప్రాపంచిక వ్యవహారాలలో నిమగ్నమైపోయి ఉంటారు. రమజాన్ మాసం మొదలుకాగానే ఒక్కసారిగా వాతావరణం మారిపోతుంది. అల్లాహ్ గృహాలు (మస్జిదులు) నమాజీలతో కిక్కిరిసి పోతాయి. ఖురాన్ పారాయణం మాధుర్యంతో మారుమ్రోగిపోతుంటాయి. సకల చెడులకు స్వస్తి చెప్పి, మానవతా విలువలు కలిగిన మంచి మనిషిగా మారే ప్రయత్నాలు జరుగుతాయి.

ముస్లిం సమాజం దానధర్మాలు చేయడంలో, సాటి మనిషి అవసరాలు తీర్చడంలో ఒకరిని మించి మరొకరు పరుగులు తీస్తూ కనిపిస్తారు. చెడు వినకుండా, చెడు చూడకుండా, చెడు మాట్లాడకుండా, తన కళ్ళను, చెవులను, నాలుకను అదుపులో ఉంచుకునేందుకు నెల రోజులు కఠోర ఉపవాసాలు పాటిస్తారు ముస్లింలు. రాత్రుళ్లు తరావీహ్ నమాజ్ చేస్తారు. ఇది ప్రతి రోజూ తప్పనిసరిగా పాటించవలసిన అదనంగా చేసే నమాజ్. రమజాన్ నెలంతా పూర్తి ఖురాన్ పారాయణం చేయడం జరుగుతుంది.

## ఉపవాసాలు ఎందుకంటే?

“పవిత్ర ఖురాను అవతరించిన నెల రమజాను నెల. మానవులందరికీ (ఆ గ్రంథం) మార్గదర్శకం. ఋజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి. కనుక ఇక నుండి రమజాను నెలను పొందే వ్యక్తి ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి.” (2:185)

ఇంత కఠోరంగా ఉపవాసాలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? అన్న సందేహం కూడా వస్తుంది.

అందుకు సమాధానం ఏమిటంటే..

"విశ్వసించిన ప్రజలారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించ బడింది. ఏవిధంగా మీకు పూర్వం ప్రవక్తలను అనుసరించేవారికి కూడా విధించబడిందో, దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది."( 2:183)

అదేమిటి, ఉపవాసాలు పాటించడం వల్ల దైవభీతి ఏలా జనిస్తుంది? అని అనుకుంటున్నారా?

మీ అందరికీ తెలిసిన విషయమే, రమజాన్ ఉపవాసాలు పాటించే వారు, ఎంత ఆకలి వేసినా, ఎంత దాహం వేసినా, సూర్యాస్తమయం వరకు ఓర్చుకుంటారే కాని కనీసం గుక్కెడు నీళ్ళు ముట్టరు. తాము తలిస్తే చాటుగా వెళ్ళి ఎవరూ చూడకుండా తినేయవచ్చు, తాగవచ్చు కాని అలా చేయరు. ఎందుకో తెలుసా? ఎవరు చూసినా చూడకపోయినా అల్లాహ్ చూస్తాడు అన్న భయం. కేవలం అన్నపానీయాల నుంచి నిలిచిపోవడం మాత్రమే ఉపవాసం కాదు. కళ్ళు, చెవులు, ముక్కు, నోరు సకల శరీర అవయవాలన్నీ చెడుపనులు చెయ్యకుండా, సదా మంచి పనులలో నిమగ్నం కావడమే అసలు ఉపవాసం.

"రోజా డాలు వంటిది. మీలో ఎవరైనా రోజా పాటిస్తున్నట్లయితే ఆ దినాన నోటితో అశ్లీలమయిన పలుకులు పలుకరాదు. అల్లరి పనులు చెయ్యరాదు. ఇతరులెవరైనా తిట్టినా, జగడానికి దిగినా నేను రోజా పాటిస్తున్నానని చెప్పాలి" అని ప్రవక్త ముహమ్మద్ (స) తెలిపారు.

ఇలాంటి నిజమైన దైవభీతి కలవారికి మాత్రమే ఈ నెలలో అవతరించిన ఖురాన్ సరిఅయిన ఋజుమార్గం చూపుతుంది.

"అలిఫ్ లామ్ మీమ్. ఇది అల్లాహ్ గ్రంథం అన్న విషయంలో ఏ మాత్రం సందేహం లేదు. అల్లాహ్ భీతి కలవారికి ఈ గ్రంథం మార్గదర్శకం" (2:1-2)

మొక్కుబడిగా ఉపవాసాలు పాటించేవారు అల్లాహ్ ఆదేశాను సారం జీవితాన్ని ఆచరించరు. ఇలాంటి వారి గురించి తెలుపుతూ ప్రవక్త ముహమ్మద్ (స) ఇలా ఉపదేశించారు:

"ఎవరైతే (రోజా పాటిస్తున్నప్పటికీ) అసత్యం పలకడం, అసత్యాన్ని ఆచరించడం మానరో అటువంటి వారు ఆకలి దప్పులతో పడుం డటం పట్ల అల్లాహ్‌కు ఏ మాత్రం ఆసక్తి లేదు." (సహీహ్ బుఖారీ)

ఇంకా ఈ ఉపవాసాల ద్వారా ఆకలి అంటే ఏమిటో ఆచరణా త్మకంగా తెలుసుకుని ఆకలితో అలమటించే వారికి సహాయం చేసే గుణం అలవర్చుకోవాలి.

ఇలా ఈ రమజాన్ మానవ సమాజంలో మంచిని మానవతా విలువలను పెంపొందిస్తుంది.

అందుకే ఈ మాసంలో ఇతోధికంగా ఖురాన్ పారాయణం చేస్తారు. దానధర్మాలు చేస్తారు. మనసును అదుపులో ఉంచుకుంటారు. ఎవరితో జగడాలకు దిగరు. సాధ్యమైనంత వరకు సౌమ్యంగా సకల సద్గుణ సంపన్నులుగా గోచరిస్తారు. బీదసాదలు, అనాథలు, వితంతువుల పట్ల మానవతా దృక్పథంతో సహాయం చేస్తారు.

కాని దురదృష్టవశాత్తు రమజాన్ మాసంలో నమాజీలతో కళకళలాడుతూ ఉన్న మస్జిదులు, రమజాన్ ముగిసిన మరుసటి రోజు నుండే బోసిపోతున్నాయి. మళ్లీ ప్రాపంచిక పనులలో నిమగ్నం అయిపోతున్నారు. సాటి మనుషుల అవసరాలు తీర్చడం కోసం ముందుకు రావడం లేదు. మంచిని పెంచి చెడులను పారద్రోలే పనులు చేయడం లేదు. ఇలా చేయడం ఇస్లాంకు విరుద్ధం.

నెల రోజుల శిక్షణ యొక్క అసలు ఉద్దేశ్యం, మనం స్వయంగా మంచివారిగా మారడం. సమాజాన్ని సకల చెడులను దూరం చెయడానికి ప్రయత్నం చేయడం. ఇలా చేయకపోతే మనల్ని మనం మోసం చేసుకునే వారిలో చేర్చడమే అవుతుంది.

రమజాన్ మాసంలో ఎలా అయితే నిష్ఠతో దైవభీతితో వ్యవహ రించామో ఆ నిష్ఠ మిగతా పదకొండు నెలలు కొనసా గించాలి. అప్పుడే మనం పాటించిన ఉపవాసాలు, ఆరాధనలు, దాన ధర్మాలకు ప్రతిఫలం పరలోకంలో స్వర్గానికి అర్హులు అయ్యేలా చేస్తుంది. ✦

Shaik Khaja Moinoddin
M.com, MBA, M.Phil, LLB,CA-Final
(Taxation Advocate)
Cell : 8341669291
Email : skmtax.kmm@gmail.com

SKM
Save Kare Money
SKM TAX & ASSOCIATES
Income Tax & Goods and Service Tax (GST)
H.No. 9-4-137, Kasba Bazar, Khilla Road, Khammam. T.S.

ముహమ్మద్ హనీఫ్, మార్కాపురం

# రమజాన్‌లోని రేయింబవళ్ళ ప్రాముఖ్యత




**శుభాల సరోవరం రమజాన్.** పూర్తిగా ఆరాధనలతో మిళితమై ఉన్న ఒక అమూల్యమైన కాంబో ప్యాక్ వంటిది. ఇందులోని రేయింబవళ్ళు అమూల్యం. ఈ రేయింబవళ్ళలో మనం ఎన్నో రకాల ఆరాధనలు చేస్తాము. వాటిలో ముఖ్యమైన ఆరాధనలు రెండున్నాయి. ఈ నెలకు అంతటి ఘనకీర్తి లభించడానికి ఆ రెండే ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. దీనిని గురించి అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్(ర) ఇలా ఉల్లేఖించారు: మహాప్రవక్త(స) ప్రవచనం, “ఉపవాసం, ఖుర్‌ఆన్ రెండూ ప్రళయదినాన దాసుని కొరకు సిఫారసు చేస్తాయి. ఉపవాసం ఇలా అంటుంది : ‘ఓ నా ప్రభూ! నేను ఈ ఉపవాసిని పగలు భోజనానికి, ఇతర వాంఛలకు దూరంగా ఉంచాను. అందువల్ల ఇతని మోక్షం కొరకు నా సిఫారసును స్వీకరించు’. అదేవిధంగా ఖుర్‌ఆన్ : ‘ఓ నా ప్రభూ! నేను ఇతన్ని రాత్రిళ్ళు నిద్రకు దూరం చేశాను. కనుక ఇతని పట్ల నా సిఫారసును స్వీకరించు’ అంటుంది. అప్పుడు అల్లాహ్ ఆ రెంటి సిఫారసును స్వీకరిస్తాడు.” (బైహకీ- షోబుల్ ఈమాన్)

మన జీవితంలోని ప్రతి ఆచరణను మనం ఎల్లప్పుడూ ఖుర్‌ఆన్, హదీసులతో సరిపోల్చుకుంటూ ఉండాలి. అప్పుడే మన జీవిత లక్ష్య సాధనలో మనకు రుజుమార్గం ప్రాప్తిస్తుంది. ఈ విషయం ప్రతి ముస్లింకు తెలుసు. కానీ అతి తక్కువ మంది మాత్రమే ఈ స్పృహతో ఉండి తమ జీవితాన్ని చక్కదిద్దుకుంటారు అన్నది కూడా వాస్తవమే! పై హదీసులో ఉపవాసి ఉదయమంతా ఉపవాసంలో, రాత్రి ఖుర్‌ఆన్ పారాయణంలో నమాజ్‌లో గడుపుతాడని విశదమవుతుంది. మన రేయింబవళ్ళు ఖచ్చితంగా దీనికి అనుగుణంగానే గడుస్తున్నాయా? పగలు అందరమూ ఉపవాసాలు ఉంటూనే ఉన్నాము. ఉపవాస ఆంక్షలను కూడా చాలావరకు పాటించే ప్రయత్నమే చేస్తున్నాము. ఒకవేళ ఉపవాస దీక్షలో ఏదైనా పొరపాటు జరిగినా దానికి పరిహారంగా ఫిత్రా దానంను చెల్లిస్తున్నాం. పగలు విజయవంతంగానే అల్‌హమ్దు లిల్లాహ్ గడుస్తుంది. పై హదీసులోని మొదటి భాగ సౌభాగ్యాన్ని మనం సులువుగానే పొందే అవకాశం ఉంది. ఇన్షాఅల్లాహ్! అంటే ప్రళయం రోజు ఉపవాసం మన కోసం “ఓ నా ప్రభూ! నేను ఈ ఉపవాసిని పగలు భోజనానికి, ఇతర వాంఛలకు దూరంగా ఉంచాను. అందువల్ల ఇతని మోక్షం కొరకు నా సిఫారసును స్వీకరించు” అని మన కోసం సిఫారసు చేస్తుందని మనమంతా ఆశిద్దాం.

ప్రళయదినం అంటే ఏదో ఆషామాషీ వ్యవహారం కాదు. అలాంటి రోజు అల్లాహ్ పట్టు నుండి విడిపించడానికి సిఫారసు చేయడం అంటే తేలికైన విషయం కాదు. దీని గురించి అల్లాహ్ పలుచోట్ల ఖుర్‌ఆన్‌లో హెచ్చరిస్తున్నాడు: “ఎవరూ ఎవరికీ ఏ మాత్రం తోడ్పడలేని, ఎవరి సిఫారసూ అంగీకరించబడని, ఏ పరిహారం తీసుకుని ఎవరినీ విడుదల చెయ్యని, అపరాధులకు సహాయం ఎక్కడ నుండీ లభించని ఆ దినానికి మీరు భయపడండి” (2: 48). “భయపడండి ఆ దినానికి- ఆనాడు ఎవరూ ఎవరికీ ఏ

మాత్రమూ ఉపయోగపడరు. ఎవరి నుండీ పరిహారం స్వీకరించబడదు. ఏ సిఫారసూ ఎవరికీ లాభకరం కాదు. ఇంకా ఈ అపరాధులకు ఎక్కడి నుండీ ఏ సహాయమూ లభించదు" (2: 123). అలాంటి గడ్డు పరిస్థితుల్లో రమజాన్‌లోని రేయింబవళ్ళు ఎంతో ప్రయోజనం చేకూర్చుతాయి.

మనమంతా పగటిపూట సహరీ, ఇఫ్తార్, నమాజులు, ఖుర్‌ఆన్ పారాయణం మొదలైనవన్నీ చేస్తున్నాం. కాని రాత్రి అతి ముఖ్యమైన ఆరాధనను కాస్త తేలికగా తీసుకుంటున్నాం. రాత్రి పూట ఎక్కడ నిర్లక్ష్యం చేస్తున్నాము? తరావీహ్ చదువుతూనే ఉన్నాం కదా అని అనుకోవచ్చు. మనం కేవలం తరావీహ్ రకాతుల సంఖ్య గురించే ఎక్కువ దృష్టి సారిస్తున్నాం. ఖుర్‌ఆన్ ఈ నెలలో ఒక్కసారి చదవటమో లేదా వినడం పైనో మనం ఫోకస్ చేస్తున్నాం. కానీ ఖుర్‌ఆన్ సిఫారసు మనకు నిజంగానే లభిస్తుందా? దాని కొరకు మనం పాటు పడుతున్నామా? అని మనల్ని మనం స్వీయపరిశీలన చేసుకోవాలి. మొదట చెప్పుకున్న హదీసులోని రెండవ భాగాన్ని మనం మరోసారి పరిశీలిద్దాం...

"ఖుర్‌ఆన్ : ఓ నా ప్రభూ! నేను ఇతన్ని రాత్రిళ్ళు నిద్రకు దూరం చేశాను. కనుక ఇతని పట్ల నా సిఫారసును స్వీకరించు". ఖుర్‌ఆన్ పారాయణంలో రాత్రిళ్ళు నిద్రను త్యాగం చెయ్యాలి. మనం రోజూ పదిదాటిన తర్వాతనే పడుకుంటున్నాము. రమజాన్‌లో పది లేదా పదిన్నరకు తరావీహ్ ముగిసిపోతుంది. మన దినచర్యకు భిన్నంగా మనం ఎక్కడ నిద్రను త్యాగం చేస్తున్నాం? మన నిద్రను త్యాగం చేయకుండా ఖుర్‌ఆన్ మన కోసం ప్రళయదినాన ఈ హదీసు ప్రకారం సిఫారసు చెయ్యాలని ఆశపడటం సరికాదు.

రాత్రిళ్ళు మేల్కొని నమాజ్ చేయడం, ఖుర్‌ఆన్ పఠించడం అనేవి ప్రళయదినాన ఎంతో ఉపయోగపడే కార్యాలు. దైవప్రవక్త(స) ప్రవచనం : "ప్రళయదినాన మానవులందరూ ఒకే మైదానంలో సమీకరించబడతారు. అప్పుడు పిలిచేవాడు బిగ్గరగా కేకవేస్తూ 'రాత్రివేళల్లో (నమాజ్ చేస్తూ) మేల్కొని ఉండేవారు ఎక్కడున్నారు?' అని అంటాడు. ఈ మాట విని వారందరి నుండి కొంతమంది ముందుకు వస్తారు. వారు ఎలాంటి ఆచరణ



విచారణను ఎదుర్కోకుండా స్వర్గంలో ప్రవేశిస్తారు. ఆ తరువాత మిగిలినవారి విషయంలో ఆచరణల విచారణ ప్రారంభించాలని ఆజ్ఞ అవుతుంది.'' (మిష్కాత్)

పగలంతా ఉపవాసం, సాయంత్రమయ్యేసరికి కాస్త సేద దీరుదాం అని అందరి మనసు కోరుకుంటుంది. కానీ సమయం, ఆయుష్షు ఉన్నప్పుడే సాధ్యమైనన్ని ఎక్కువ సత్కార్యాలను మనం కూడబెట్టుకోవాలి. దాని కొరకు కొంత విశ్రాంతిని త్యాగం చేయాల్సి ఉంటుంది. రాత్రంతా కునుకు లేకుండా ఆరాధనలోనే గడపమని ఎక్కడా లేదు. రాత్రిలో కొంత భాగం మాత్రం ఆరాధనకై వెచ్చిస్తే ఆ సమయం ప్రళయదినాన ఎంతో ప్రయోజన కారిగా నిరూపితమవుతుంది.

“ఓ దుప్పటి కప్పుకుని పడుకునేవాడా! రాత్రి వేళ నమాజులో నిలబడుతూ ఉండు. కాని కొంచెం సేపు మాత్రమే. రాత్రిలో సగభాగం లేదా దానిని కొంచెం తగ్గించుకో లేదా దానిని కొంచెం పొడిగించుకో. ఖుర్‌ఆన్‌ను నెమ్మదిగా ఆగి ఆగి పఠించు.'' (73: 1-6)

స్వర్గ ప్రవేశం చేసే విశ్వాసుల గుణగణాలను ప్రస్తావిస్తూ అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నాడు : “వారి వీపులు పడకలకు ఎడంగా ఉంటాయి, తమ ప్రభువును వారు భయంతోను, ఆశతోనూ వేడుకుంటారు.'' (32: 19)

ఖుర్‌ఆన్ ఎంతో మహిమాన్విత గ్రంథం. ఇది రాత్రి చదివినా, పగలు చదివినా ఎంతో ప్రయోజనకారిగానే నిరూపితమవుతుంది. మనం ఎక్కువగా రాత్రిపూట ఖుర్‌ఆన్‌ను పఠించే ప్రయోజనం వైపు దృష్టి సారించలేక పోతున్నాం. దీనిపై కూడా కాస్త దృష్టి సారించాలి. దైవప్రవక్త(స) వేరొక హదీసులో ఇలా ప్రవచించారు : “ఖుర్‌ఆన్ పఠించండి. ఇది ప్రళయ దినాన తనను పఠించినవారి విముక్తి కోసం సిఫారసు చేస్తుంది''. మరో సందర్భంలో “(ముఖ్యంగా) బఖరా, ఆలి ఇమ్రాన్ సూరాలు పఠిస్తూ ఉండండి, ఇవి ఎంతో ప్రకాశవంతమైన సూరాలు. ప్రళయ దినాన ఇవి రెండు మేఘాలుగా లేదా రెండు పందిళ్ళుగా లేదా రెండు పక్షుల గుంపులుగా వచ్చి తమను పఠించినవారి కోసం ఎంతగానో సిఫారసు చేస్తాయి'' అని చెప్పారు. (ముస్లిం)

రాత్రిళ్ళు నమాజ్ చదవడానికి, ఖుర్‌ఆన్ పారాయణానికి మనకు ఓపిక ఉండదు. కానీ రాత్రిళ్ళు ఫ్రెండ్స్‌తో తిరగడానికి, షాపింగ్‌లు చేయడానికి మాత్రం ఎక్కడలేని హుషారు వచ్చేస్తుంది. జాగారాలు రాత్రిళ్ళు స్నేహితులతో కలిసి రోడ్ల మీద తిరిగి నానా అల్లరి చేసే యువకులు భయపడాలి. ప్రళయదినం నాడు మీతో కలసి అల్లరి చేస్తూ ఆరాధనల నుండి మిమ్మల్ని మైమరిపించిన స్నేహితులు మీకు శత్రువులైపోతారు. “ఆ దినం వచ్చినప్పుడు- స్నేహితులందరూ భయభక్తులు కలవారు తప్ప ఒకరికొకరు శత్రువులైపోతారు.'' (43: 67)

రమజాన్ మాసంలోని రేయింబవళ్ళు రెండూ అమూల్యమైనవే. ఈ రేయింబవళ్ళను దైవ సంతుష్టికై పాటుపడదాం. దైవాను గ్రహాన్ని, దైవ కారుణ్యాన్ని పొంది జీవిత లక్ష్యాన్ని సాధించుకుందాం. ✦



## Ramazan Mubarak

Narrated Abu Huraira : The Prophet (p.b.u.h) said, "The Best charity is that which is practiced by a wealthy person. And start giving first to your dependents." (Sahih Bukhari : 507)

# F.D. KHAN & SONS

Abid Road, Hyderabad - 500 001. T.S. (India)

Ph: 040-24758170, 24758171













All Kinds of

★ Bed Sheets
★ Curtains
★ Sofa Cloth
★ Towels
★ Mosquito nets

Available here

కథ




# సన్మార్గ దర్శిని

ఖుర్షీద్ బేగం, యర్రగొండపాలెం

**విశాలమైన, అందమైన ఆకాశంలో** రమజాన్ మాసపు నెలవంకను చూడాలని ఆతృతగా మేడపైకి ఎక్కాడు రషీద్. దోబూచులాడుతూ కనిపించీ కనిపించక ఊరిస్తూ దాక్కొని దాక్కుని చివరకు రషీద్ కంటపడింది రమజాన్ నెలవంక. చూసి ఆనందంతో పరవశించిపోయాడు. కృతజ్ఞతగా అల్లాహ్‌తో దుఆ చేస్తూ రమజాన్ శుభాలు తనకు, తన కుటుంబానికి దక్కాలని కోరుకున్నాడు.

క్రిందికి వస్తూ బేగం, బేగం అని ఫాతిమాను పిలిచాడు. హడావిడిగా కిచెన్‌లో నుంచి బయటికి వచ్చింది ఫాతిమా. చాంద్ ముబారక్, రమజాన్ కా రోజా ముబారక్ అని చెప్పాడు రషీద్ భార్యతో. మీకు కూడా అని చెప్పింది ఫాతిమా ఆనందంతో.. సరే సరే తెల్లారి సహరీ... అన్ని ఏర్పాట్లు చేశావా? అడిగాడు.

మీరేం కంగారుపడకండి. అల్లాహ్ దయవల్ల అన్నీ చేశాను, భరోసా ఇచ్చింది ఆమె.

ఇషా నమాజు అజాన్ తర్వాత మస్జిద్‌కు బయలుదేరాడు రషీద్. మస్జిద్‌లో ఇమాం గారు కూర్చొని ఉన్నారు. ఆ మస్జిద్ ఇమాం గారంటే రషీద్‌కు వల్లమాలిన అభిమానం. ఆయనతో మాట్లాడాలంటే ఎంతో ఇష్టం. ప్రతి నమాజ్‌లో ముందు వరుసలో ఇమాం గారి వెనకే నిల్చుంటాడు. ఆయన మాట, నడక, నడత, వ్యక్తిత్వం అన్నీ నచ్చుతాయి తనకి. అందుకే ఇమాం గారంటే చాలా ఇష్టం, అభిమానం. ఆ ఊరిలో ప్రతి రమజాన్‌లో ఇమాం గారిని ఒక్కొక్కరూ సహరీకి, ఇఫ్తార్‌కు విందు ఏర్పాటు చేసి తమ ఇంటికి ఆహ్వానించే రివాజు ఉంది. ఇమాం గారంటే రషీద్‌కు ఉన్న అంతులేని అభిమానం వల్ల తన ఇంటికి ఇమాం గారిని పిలిచే వంతు ఎప్పుడు వస్తుందా? అని ఎంతో ఆతృతతో ఎదురు చూడసాగాడు.

ఒకరోజు ఇమాం గారిని ఇఫ్తార్‌లో విందు కోసం పిలిచే వంతు దక్కింది. మొదటిసారి మస్జిద్ ఇమాం తన ఇంటికి విందు కోసం వస్తున్నారని రషీద్, ఫాతిమా దంపతులు ఎంతో సంతోషించారు. రకరకాలైన వంటకాలు సిద్ధం చేశారు. మొదటి రోజు రోజా విరమణ కోసం మస్జిద్‌కు వెళ్ళాడు. ఇమాం గారు మస్జిద్‌లో ఒక మూలన కూర్చుని దుఆ, జిక్ర్‌లో ఉన్నారు. ఇంకా మగ్రిబ్ సమయం అవలేదు. ఎంతో ఆతృతగా ఇమాం గారి ప్రక్కనే కూర్చున్నాడు రషీద్. ఇఫ్తార్ సమయం దగ్గర పడుతుంది. క్రమంగా మస్జిద్ నిండిపోతోంది. మస్జిద్‌లో ఇఫ్తార్ చేసిన తర్వాత రషీద్ ఇమాం గారిని భోజనానికి ఆహ్వానించి తనతోపాటు ఇంటికి తీసుకువెళ్ళాడు. ఇమాం గారిని ఇంట్లో కూర్చోబెట్టి కిచెన్‌లో దూరాడు. 'ఫాతిమా, ఇమాం గారు వచ్చారు. వంట పూర్తయిందా?' అడిగాడు. అల్లాహ్ దయ వల్ల అంతా పూర్తయింది.. చెప్పింది ఫాతిమా. ఇంతలో ఎవరో బయట నుండి రషీద్‌ను పిలిచారు. ఇప్పుడే వస్తాను అని ఇమాం గారికి చెప్పి బయటికి వెళ్ళాడు రషీద్.

తర్వాత రషీద్ ఫాతిమా చేసిన ఘుమఘుమలాడే వంటకాలతో విందు భోజనం వడ్డించాడు. ప్రక్కనే కూర్చొని కొసరి కొసరి

ప్రేమతో వడ్డించాడు. రషీద్ చూపించే అభిమానానికి, ఆప్యాయతకు ఇమాం గారు ఎంతో సంతోషించారు. ఎందుకంటే రషీద్ చూపించే అభిమానానికే కడుపు నిండిపోయింది ఇమాం గారికి. అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుని రషీద్ దగ్గర సెలవు తీసుకుని బయలుదేరారు ఇమాం గారు.

మర్నాడు ఉదయాన్నే ఫాతిమా ఎంతో కంగారుగా ఇల్లంతా వెతకసాగింది. అల్మారాలు, బీరువా, ఇంటి మూల మూల వెతుకుతుంది. ఏమైంది? ఎందుకంత కంగారుగా ఇల్లంతా వెతుకుతున్నావు అడిగాడు రషీద్ భార్యను.

నిన్న సాయంత్రం పని హడావిడిలో పడి పదివేల రూపాయల కట్ట ఇక్కడే ఈ రూంలోనే టేబుల్ మీద పెట్టాను. ఆ సంగతే మర్చిపోయాను. ఉదయం గుర్తుకు వచ్చింది. తీసి బీరువాలో పెడదామని చూస్తే ఆ డబ్బులు ఇక్కడ లేవు. ఏమయ్యాయో అర్థం కావడం లేదు. మీరూ, నేను తప్పించి మన ఇంట్లో ఎవరూ ఉండరు. పైగా నిన్న సాయంత్రం నుండీ ఒక్క ఇమాం గారు తప్ప ఎవరూ మనింటికి రాలేదు అని చెప్పింది ఫాతిమా.

రషీద్‌కు ఏమీ అర్థం కావడం లేదు. టేబుల్ మీద పెట్టిన డబ్బును తనూ తీయలేదు. ఫాతిమా తీయలేదు.. పోనీ గాలికి ఎగిరి క్రిందపడితే ఇంట్లోనే ఉండాలిగా? లేవు... అంటే ఎవరో తీశారు? ఏమయ్యాయి? అని తెగ ఆలోచించసాగాడు.

నమాజు చదివించే ఒక ఇమాం గారిది ఇంత దొంగ బుద్ధా... అని లోలోపలే ఇద్దరూ అసహ్యించుకున్నారు. ఆయన పట్ల రషీద్‌కు ఉన్న అభిమానం, గౌరవం కాస్తా పోయాయి. ఆయనంటే కోపం, ద్వేషం కలిగింది రషీద్‌కు. ఈ విషయాన్ని ఇమాం గారికి చెప్పకపోయినా తన మనసులోనే చాలా బాధపడేవాడు రషీద్.

మునుపటిలాగా ఇమాం గారిని కలిసేవాడు కాదు. ఇమాం గారిని చూడటానికి కూడా ఇష్టపడేవాడు కాదు. మస్జిద్‌కు అందరికంటే చివరగా వచ్చి అందరికంటే ముందుగా వెళ్ళేవాడు. ఇమాం గారికి సలాం చెప్పాల్సి వస్తుందేమోనని ఆయన ఎదురు కూడా పడకుండా తప్పించుకుని తిరిగేవాడు. రషీద్‌లో వచ్చిన ఈ వింత మార్పును ఇమాం గారు గమనించేవారు. రషీద్ ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నాడో ఆయనకు అర్థం అయ్యేదికాదు. కొన్ని నెలలు ఇలాగే గడిచిపోయాయి. సరిగ్గా ఏడాది అయింది. మళ్ళీ రమజాన్ నెల వచ్చింది. ఎందుకో ఇమాం గారి మీద ఉన్న ప్రతికూల దృక్పథం వల్ల అనుమానం, కోపం వల్ల రషీద్‌లో మునుపటి హుషారు లేదు. మళ్ళీ ఇమాం గారికి విందు ఏర్పాటు చేసే వంతు రషీద్‌కు వచ్చింది. ఇష్టం లేకపోయినా, అయిష్టం గానే, ముభావంగానే తప్పదన్నట్లు ఇమాం గారికి విందు ఏర్పాటు చేశాడు. ఇమాం గారు భోజనానికి వచ్చారు. పోయినసారి సందడి, హడావిడి, హుషారు, ఆప్యాయత, అభిమానం కనిపించలేదు.



రషీద్ వాలకం చూసి 'రషీద్ నేను ఒక సంవత్సరం నుండి గమనిస్తున్నాను. నువ్వు ఏడాది కాలంగా నాతో ఎందుకు మాట్లాడటం లేదు. మస్జిద్‌కు వచ్చినా నన్ను కలవడం లేదు. నేను నీ దగ్గరకు వచ్చేసరికే పారిపోతున్నావు. నాతో దూరం దూరంగా ఉంటున్నావు? ఏం జరిగింది? ఎందుకిలా మారిపోయావు?' అని అడిగారు ఇమాం గారు రషీద్‌ను.

'పోయిన సంవత్సరం రమజాన్ నెలలో మీరు మా ఇంటికి విందుకు వచ్చినప్పుడు మా ఇంట్లో టేబుల్ మీద పెట్టిన పదివేల రూపాయులు మాయమయ్యాయి. ఆ డబ్బును మీరే దొంగిలించారని మా ఇద్దరి అనుమానం' అని తన మనసులో మాట చెప్పేశాడు రషీద్. ఈ మాట వినగానే ఇమాం గారు ఒక్కసారిగా వెక్కివెక్కి ఏడవడం మొదలుపెట్టారు. ఇమాం గారు అలా ఏడ్వడంతో రషీద్ టెన్షన్ పడ్డాడు. ఇమాం గారిని ఓదార్చే ప్రయత్నం చేశాడు. కానీ ఆయనను ఓదార్చటం రషీద్ వల్ల కాలేదు. ఇదంతా కిచెన్‌లో ఉండి వింటున్న ఫాతిమా కూడా ఇమాం గారి ఏడుపుతో ఆందోళన పడసాగింది. ఇమాంగారు కాస్తంత తేరుకుని, కళ్ళు తుడుచుకుని నేను ఏడుస్తున్నది మీ దంపతులు ఇద్దరూ కలిసి నా మీద దొంగతనం అభియోగం మోపినందుకు కాదు. మీరు ఏడాది కాలంగా ఈ ఖుర్‌ఆన్ గ్రంథాన్ని తెరవనందుకే, కనీసం ముట్టుకోనందుకే నేను ఇంతలా బాధపడుతూ ఏడుస్తున్నాను అని చెప్పారు ఇమాంగారు. ఆయన మాటలేవి రషీద్‌కు, ఫాతిమాకు అర్థం కాలేదు. ఇమాంను పట్టి పట్టి మరీ అడిగాడు. కాస్త తేరుకున్నాక చెప్పడం మొదలు పెట్టారు. ఆ రోజు మీ ఇంటికి విందుకు వచ్చినప్పుడు ఈదురు గాలులకు కిటికీలు తెరుచుకున్నాయి. కిటికీల రెక్కలు కొట్టుకోసాగాయి. పక్కనే టేబుల్ మీద ఉన్న రెండు వేల నోట్లు ఎగిరి గాలికి కొట్టుకుపోసాగాయి. వాటిని నేను ఏరి, పేర్చి ఖుర్‌ఆన్ గ్రంథంలో భద్రపరిచాను. మీరు ఎలాగూ రోజూ ఖుర్‌ఆన్ చదువుతారు కదా! ఖుర్‌ఆన్ తెరిచినప్పుడు ఈ డబ్బులు తీసుకుంటారు లే అని అనుకున్నాను. కానీ మీరు ఏడాదిగా ఖుర్‌ఆన్‌ను అసలు ముట్టుకోలేదని అర్థం అయింది అని చెప్పి ఇమాం గారు అల్మారాలో ఉన్న ఖుర్‌ఆన్ గ్రంథాన్ని తెరచి అందులో ఇమాంగారు పెట్టిన పదివేల రూపాయల కట్టల్ని తీసి రషీద్ చేతిలో పెట్టారు. రషీద్, ఫాతిమా దంపతులు ఇమాం గారి మాటలు విన్న తర్వాత చాలా బాధపడ్డారు. పశ్చాత్తాపపడ్డారు. అనవసరంగా ఎంతో మంచి మనిషి అయిన ఏ పాపం తెలియని ఇమాం గారిని ఇన్ని రోజులు అపార్థం చేసుకుని, దొంగ అనుకుని ద్వేషించినందుకు ఎంతగానో కృంగిపోయారు. ఫాతిమా అయితే కన్నీరు మున్నీరు అయింది. రషీద్ వెంటనే కన్నీళ్ళతో ఇమాం గారి రెండు చేతులు పట్టుకుని క్షమించమని భోరున ఏడవడం మొదలుపెట్టాడు. తన తప్పును క్షమించమని ప్రాధేయపడ్డాడు. తన ప్రవర్తన మీద తనకే అసహ్యం, కోపం, ఏవగింపు కలిగాయి రషీద్‌కు. ఇమాం గారు రషీద్‌ను దగ్గరకు తీసుకుని ఓదార్చడం మొదలుపెట్టారు.

ఖుర్‌ఆన్ గ్రంథం ఇంట్లో అందంగా, ఆకర్షణగా, భద్రంగా ఉంచడానికి, దాచిపెట్టడానికి కాదు. రోజూ ఖుర్‌ఆన్ గ్రంథం పారాయణం చేస్తే ఇంట్లో శుభాలు కలుగుతాయి. ఖుర్‌ఆన్ చదువుతూ దానికి అనుగుణంగా మన జీవితాలను గడపాలి. అల్లాహ్ చూపిన మార్గంలో మనం నడవాలి. ఖుర్‌ఆన్ గ్రంథం మనిషికి దారి చూపుతుంది. ఆ దారిలో ప్రయాణం చేస్తూ ఇహ, పర లోకాలకు స్వర్గపు బాటను మనం నిర్మించుకోవాలి. అప్పుడే రమజాన్ మాసం మన జీవితాలలో శుభాలను, వెలుగులను అల్లాహ్ కారుణ్యాన్ని కురిపిస్తుంది. ఎన్నో అనుమానాలు, భయాలు, అపార్థాలు ఖుర్‌ఆన్ గ్రంథం చదవడం, అర్థం చేసుకోవడం వల్ల దూరమవుతాయి. సన్మార్గం చూపే గ్రంథాన్ని తెరవకుండా ఉంచితే ఇలాంటి అనుమానాలే వెంటాడుతాయి అని చెప్పి రషీద్ దంపతుల కళ్ళు తెరిపించారు ఇమాం గారు. ✦

Md. Yousuf Sharief
Proprietor
Mobile : 8179294945
Email : yousufsharief99@yahoo.com
NEW CITY LIGHT HOUSE
ELECTRICALS & ENTERPRISES
Goldmedal
SWITCHES & SYSTEMS
15-19-49/3, KHANAPURAM HAVELI, YELLANDU ROAD, NEAR NTR CIRCLE, OPP. GUEST HOUSE, KHAMMAM - 507002 (T.S.)


తెలుగు పాఠకులకు రమజాన్ నెల శుభాకాంక్షలు!
ఇస్లామీయ తెలుగు సాహిత్యానికి సంబంధించిన కొన్ని ప్రామాణికమైన గ్రంథాలు, పుస్తకాల వివరాలు
Rs.880
Rs.375
మహాప్రవక్త మహితోక్తులు
Rs.175 & 165
Part-1& 2
Rs.450 & 400
Part-1& 2
Rs.359 & 359
Part-1& 2
Rs.550
Rs.250 & 250
Part-1& 2
Rs.400
Rs.300
Rs.200
Rs.90
దేవుడు ఒక్కడే
Rs.25
Rs.80
Rs.50
Rs.35
Rs.350
Rs.250
నమాజ్
Rs.60
Rs.20
Rs.35
Rs.60
Rs.500
Rs.350
Rs.15
ఈ పుస్తకాలతో పాటు మీకు కావలసిన ఖుర్ఆన్, తౌహీద్, మరియు సామాజిక అంశాలకు సంబంధించిన పుస్తకాలు కూడా అతి తక్కువ ధరకు సప్లయి చేయబడును.
అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారికి ప్రత్యేకమైన డిస్కౌంట్ మరియు ఉచిత డెలివరీ చేయబడును.
వివరాలకు సంప్రదించండి : 9441055065



పోలంకి విజయభాస్కర్

# రమజాన్ మహాత్యం

**రమజాన్ ఎంతో పవిత్రమైన మాసం.** కేవలం ముస్లింలకే కాదు, ఇతర మతాలకు చెందిన వారు కూడా రమజాన్ మాసాన్ని ఎంతో అమితంగా ఇష్టపడతారు. అయితే సాధారణంగా మనిషి కోరికలకు అంతే ఉండదు. అనేక కోరికల నుండి నిగ్రహించుకోలేకుండా చేసేది మనోకాంక్ష. మనసును అదుపులో పెట్టుకోవడమనేది మనిషికి అత్యంత కఠినమైన పరీక్ష. మరి ఈ వాంఛను, కోరికలను అదుపులో పెట్టగల శక్తిని సృష్టికర్త ఉపవాసానికిచ్చాడు. తన మనసుని తనను తాను నియంత్రించుకోవడం ఎలాగో నేర్పేదే ఉపవాసం. అంతిమ దైవగ్రంథం ఖుర్‌ఆన్ ప్రకారం రమజాన్ నెలలో విధిగా ఆచరించవలసిన నియమం ఉపవాసవ్రతం.

మామూలు మాసాల్లో సిగరెట్లు, పాన్‌లు, గుట్కాలు, తినేవారు సైతం రమజాన్ మాసం రాగానే వాటన్నింటినీ త్యజించి దైవ ప్రసన్నత కోసం ఉపవాస దీక్షలు చేయడం మనందరికీ తెలిసిన విషయమే. ఇదంతా రమజాన్ గొప్పతనమే అని చెప్పవచ్చు.

"ఎవరయితే విశ్వాసం, పుణ్యఫలాపేక్షతో రమజాను ఉపవాసాలు పాటిస్తారో వారి గత పాపాలన్నీ మన్నించబడతాయి." (బుఖారీ, ముస్లిం)

"ఇతర అనేక ఆరాధనల మధ్య ఉపవాసానికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. ప్రవక్త(స) అల్లాహ్ మాటను ఇలా తెలియజేశారు : "ఆదమ్ పుత్రుని ప్రతి సత్కర్మకు బదులు పది నుండి ఏడొందల వరకు పుణ్యం పెంచి ఇవ్వడం జరుగుతుంది. ఒక్క ఉపవాసం తప్ప. ఉపవాసం నాది, నేనే దానికి ప్రతిఫలాన్ని ఇస్తాను. అతను కేవలం నా కోసం తన కోరికను, ఆహార పానీయాలను త్యజించాడు." (బుఖారీ)

మరొక ఉల్లేఖనంలో... "అల్లాహ్ మార్గంలో ఒక్కరోజు ఉపవాసం ఉంటే అల్లాహ్ అతని ముఖాన్ని నరకాగ్ని నుండి 70 సంవత్సరాలంత దూరం చేసేస్తాడు" అన్నారు దైవప్రవక్త(స). (ముత్తఫఖున్ అలైహి)

ఎవరైతే ఈ మాసంలో ఉపవాసికి ఇఫ్తార్ చేయిస్తారో అతని పాపాలు క్షమించబడతాయి. అతనిని నరకాగ్ని నుంచి దూరంగా ఉంచబడుతుంది. ఈ విషయం విన్న ప్రవక్త సహచరులు ఈ విధంగా అడిగారు : ఓ దైవప్రవక్త(స) మాలో ప్రతి ఒక్కరికీ ఇఫ్తార్ చేయించే స్థోమత లేదు. దానికి ప్రవక్త(స) ఈ విధంగా అన్నారు: "పాలతోగానీ, ఖర్జూరంతోగానీ, కనీసం మంచి నీళ్ళతోనైనా ఇఫ్తార్ చేయించినట్లయితే అతనికి కూడా అంతే పుణ్యఫలం లభిస్తుంది. ఉపవాసి పుణ్యంలో ఎలాంటి తగ్గింపు జరగదు". (మిష్కాత్)

ఉపవాసం కఠినమైన అలవాట్లకు విరామం ఇస్తుంది. ఉపవాసం సమయంలో.. కడుపుతోపాటు నాలుక, కళ్ళు, చెవులు, ఇతర అవయవాలు, మనస్సు సమానంగా నియంత్రణలో ఉంటాయి. నోరు కేవలం సత్యం కోసమే తెరవాలి. మనస్సులో ఒక్క సత్యం, ధర్మం తప్ప మరో ఆలోచన రాకూడదు. కాళ్ళు, చేతులు కదిలినా సత్యమార్గాన, ధర్మమార్గాన మాత్రమే కదలాలి.

గీటురాయి పాఠకులకు, శ్రేయోభిలాషులకు , ముస్లిం సోదరులకు రమజాన్ శుభాకాంక్షలు

రాహి టైలర్స్

Propriter : ఇలియాజ్

మెయిన్ రోడ్, మార్కాపురం ప్రకాశం జిల్లా

ఉపవాసం ఒక డాలు లాంటిది.
మీరు ఉపవాసం ఉన్నప్పుడు లజ్జా విహీనమైన
మాటలు పలుకరాదు.
అల్లరి గందరగోళాలు సృష్టించకూడదు.
(బుఖారీ)

చెడు ప్రతి ఇంటికి ఆవరించి ఉన్న ఇప్పటి పరిస్థితుల్లో మనస్సును అదుపులో పెట్టడం చాలా కష్టతరమైన కార్యం. రమజాన్ నెలలో షైతాన్ బంధింపబడినా మనోవాంఛలపై కళ్ళెం వేయటం సాధారణ విషయం కాదు. అయితే ఆత్మ పరిశీలన, మనోవాంఛలపై అదుపే ఉపవాసం అసలు లక్ష్యమని తెలుసుకోవాలి. పైగా ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్, టీవీ తదితర మనస్సును ఆకర్షింపజేసే వస్తువులు ప్రతి ఒక్కరి చేతిలోనూ కానవస్తున్నాయి. అతి వేగంగా మంచిని ప్రచారం చేస్తున్నా చెడును మరింత వేగంగా ఇవి మనకు చూపిస్తాయి. మరి ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతి ముస్లిం (విశ్వాసి) అంతిమ దైవగ్రంథం ఖుర్‌ఆన్‌ను నిత్యం చదువుతూ ఉన్నప్పుడు మనో ప్రేలాపనలు అతని దరికి చేరలేవు. సాధ్యమైనంత వరకు నెట్, టీవీల నుంచి దూరంగా ఉండడమే మంచిది.

ముఖ్యంగా రమజాన్ ఉపవాసాలు ప్రతి మనిషిలోని ఓర్పు, నిగ్రహం, దయ, దానగుణాలను పరీక్షిస్తాయి. దైవ సాన్నిహిత్యం, భయభక్తులను పెంపొందింపజేస్తాయి. ఇక ప్రత్యేకంగా రమజాన్ మాసంలో కనబడే దానధర్మాలు, ఇఫ్తార్ సమయంలో కన్పించే దాతృత్వం ఏడాదిపాటు కొనసాగాలి. ఏ విధంగానైతే జకాత్, ఫిత్రా దానాలు చేయటం విధిగావించబడిందో.. అదే విధంగా దానధర్మాల అలవాటు పెంచుకోవాలి. ఈ ఆర్థిక సహాయం, సహకారం వలన బీదవారి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రమజాన్ పండుగ ముఖ్య ఉద్దేశం. అలాగే ఇక తరావీహ్‌లతో పాటు ఖుర్‌ఆన్ గ్రంథం వినడాన్ని పఠనాన్ని అలవాటుగా చేసుకుని కనీసం ఒక్కసారైనా పూర్తిగా చదవాలి. వినాలి.

పండుగ రోజున పాత స్నేహితులు, బంధు మిత్రులందరూ కలుస్తారు. బీద, ధనిక, చిన్నా, పెద్దా అనే భేదం లేకుండా అందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్నేహ సౌభ్రాతృత్వం కలిగిన సత్సమాజాన్ని ఏర్పాటుకు పాటుపడతారు.

దైవం మనందరికీ మనోకాంక్షలను అదుపులో పెట్టగల శక్తిని, యుక్తిని, సద్బుద్ధిని ప్రసాదించుగాక- ఆమీన్! ✦

రమజాన్ శుభాకాంక్షలు

పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించిన నెల రమజాన్ నెల.
మానవులందరికీ (ఆ గ్రంథం) మార్గదర్శకం. రుజుమార్గం
చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో
ఉన్నాయి. కనుక ఇక నుండి రమజాన్ నెలను పొందే వ్యక్తి ఆ నెల
అంతా విధిగా ఉపవాసం ఉండాలి.
(అల్‌బఖర : 183)

జమాఅతె ఇస్లామీ హింద్, సిద్దిపేట, తెలంగాణ



హుమేరా అమీర్, ఏలూరు

# శాంతి కారుణ్యాల మాసం

**శాంతి, కారుణ్యాలను కురిపిస్తూ,**

మానవాళి హృదయాలలో

ప్రేమ, అభిమానాలను వికసింపజేస్తూ

మనుషులంతా ఒక్కటే అని చాటుతూ

సోదరభావం, సమానత్వాన్ని పెంచుతూ

మరోసారి రమజాన్ నెలవంక వచ్చేసింది

ప్రభు వరాలను మోసుకొచ్చింది రమజాన్ వసంతం.

రమజాన్ సర్వమత సామరస్యాన్ని నిర్మిస్తుంది. ఇస్లాంలోని మత సామరస్యం, సౌభ్రాతృత్వ స్ఫూర్తిని గురించి ముస్లిమేతరులు అర్ధం చేసుకోవడానికి ముస్లింల పవిత్ర మాసాన్ని చూస్తే అర్ధమవుతుంది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం తొమ్మిదవ నెల రమజాన్. ఇతర మతాలను గౌరవించడం, హక్కులను చెల్లించడం అనేది ఇస్లాం మనకు నేర్పుతుంది. అంతేకాదు ఇస్లామ్ ధర్మ అనుసరణలో ఎటువంటి బలవంతం లేదు.

పవిత్ర రమజాన్ మాసంలో ప్రతీ ముస్లిం ఇతర మతాలకు చెందిన వారితో కలిసి ఇఫ్తార్ సమావేశాలు కూడా జరుపుతారు. తమ ప్రాంతంలోని ముస్లిం కుటుంబాలను సహరీ (అంటే ఉపవాసానికి ముందు తినే ముందస్తు భోజనం) కోసం మేల్కొలిపే హిందూ కుటుంబాలు కూడా మన చుట్టూ చాలా కనిపిస్తాయి. అన్ని మతాల ప్రజలతో సత్ సంబంధాలను పెంపొందించుకోవడానికి, వారితో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఈ రమజాన్ మాసం ముస్లింలకు చక్కని అవకాశం.

మనం మన చుట్టుపక్కల వారితో మానవ, సాంస్కృతిక, మత సంబంధమైన సత్ సంబంధాలను నిర్మించుకోవడానికి ఇఫ్తార్ విందు ఒక పునాది వేస్తుంది. అంతేకాదు ఇఫ్తార్ విందులకు ముస్లిమేతరులను కూడా ప్రేమతో ఆహ్వానించడం జరుగుతుంది.

మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తూ హిందూ, ముస్లిముల సంబంధాలను పటిష్టపరచడానికి వ్యక్తులతో పాటు సంస్థలు కూడా ఎన్నో సమావేశాలను, విందులను నిర్వహిస్తూ ఉంటాయి. దీనివల్ల ఒక ప్రాంతంలోని వివిధ సమూహాలు, వర్గాల మధ్య సామరస్యపూర్వక సంబంధాలను పెంపొందించడానికి ఇఫ్తార్ విందులు సహాయపడతాయి.

రమజాన్ సందర్భంగా కేవలం ముస్లింలు ముస్లిమేతరులను విందులకు, సమావేశాలకు ఆహ్వానించడమే కాదు, చాలా మంది హిందూ, క్రిస్టియన్ సోదరులు కూడా తమ ముస్లిం సోదరుల కోసం ఉపవాస విరమణ సమయంలో ఆహారాన్ని అందిస్తూ ఉంటారు. ఆడవాళ్ళు తమ చుట్టుపక్కల ఉన్న సోదరీమణుల కోసం, వారి కుటుంబాల కోసం ఆహారపదార్థాలను పంపుతారు. ఉపవాసి అవసరాలు, ప్రాధాన్యతలను గుర్తించి వాటిని తీర్చడం

కోసం ఉపవాసితో పాటు అతని సహచరులు ఎంతగానో తపించడం మనం కేవలం ఈ రమజాన్ మాసంలోనే చూస్తూ ఉంటాం.

నిజానికి రమజాన్ అనేది కేవలం ఉపవాసాల కోసం ఉద్దేశించింది కాదు. ఇది త్యాగాలు, సంయమనంతో కూడిన నెల. అంతేకాదు సంవత్సరమంతా మనిషికి కావలసిన క్రమశిక్షణను రమజాన్ ఉపవాసాల పేరుతో దైవం మనకు నేర్పిస్తున్నాడు. ఈ క్రమశిక్షణ కేవలం ఉపవాసాల కోసం ఉద్దేశించింది కాదు, సాటి మనిషిని ఏ విధంగా ప్రేమించాలి, సాటి మనిషి ఆకలిబాధను స్వయంగా అవగాహన చేసుకుని, వారి ఆకలిని తీర్చడం కోసం, వారికి పౌష్టికాహారాన్ని అందించడం, వారి అవసరాల కోసం శ్రద్ధ తీసుకుని, మనం ఎన్ని త్యాగాలు చేయగలిగితే అన్ని త్యాగాలు చేసేలా రమజాన్ మాసం మనకు శిక్షణనిస్తుంది. ఈ నెల రోజుల సాధన సంవత్సరానికి శిక్షణ వంటిది. అందువల్లే ఉపవాసంతో ఉన్నా మనం ప్రశాంతంగా, సంయమనంతో ఉండాలి. కడుపులో ఆకలి ఉన్నంత మాత్రాన కోపం కట్టలు తెంచుకోకూడదు. రమజాన్ మాసం మన జీవితానికి ప్రాథమిక శిక్షణ నిస్తుంది. రమజాన్ మాసం ప్రేమ, సహనానికి నెలవు.

ఈ కారణంగానే చాలాచోట్ల వివిధ మస్జిదుల్లో ఇఫ్తార్, సహ్‌రీలు నిర్వహిస్తారు. కార్మికులు అయినా, రిక్షా డ్రైవర్ అయినా, దినసరి కూలీ అయినా వచ్చే ప్రతి ఒక్కరూ పక్కపక్కన కూర్చుని ఇఫ్తార్ చేయడం అంతా సమానమేనని నిరూపిస్తారు.

భారతదేశంలో హిందువుల తర్వాత ముస్లింలు రెండవ అతిపెద్ద మత సమాజం. భారతదేశంలోని 1.3 బిలియన్ల జనాభాలో ముస్లింలు 14.2 శాతం ఉన్నారు. ఇస్లాం అంటే కేవలం మనకు మనం దైవారాధన చేస్తూ, మన జీవితాలను మనం ఉద్ధరించుకోవడమే కాదు, మన చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరి జీవితాల్లోనూ వసంతాలు నింపాలి, ఒక ముస్లిం వల్ల ఒక ముస్లిమేతరుడు గానీ, మరొక ముస్లిం గానీ బాధపడకూడదు అనేది ఇస్లామ్ బోధ. ఈ ఆజ్ఞ లేదా లక్షణం కారణంగానే ముస్లింలకు పవిత్ర మాసమైన రమజాన్‌లో ఉపవాసాలు పాటిస్తూ కూడా సహనం, సంయమనాలను పాటిస్తూ ప్రతి ముస్లిం తన చుట్టూ ఉన్న సమాజాన్ని సామరస్యపూర్వక వాతావరణంలోకి తీసుకువస్తాడు. మతసామరస్యం అనేది ఇస్లాం ప్రతి ఒక్క ముస్లింకు నేర్పే ఒక అత్యున్నతమైన శిక్షణ.

రమజాన్‌లో మత సామరస్యం వికసించడం అనేది ఈ రోజు మొదలైంది కాదు. అలాగే మతసామరస్యం అనేది కేవలం రమజాన్ మాసానికి మాత్రమే పరిమితమైనదికాదు. ఈ మత సామరస్యం అనేది ప్రతి ఒక్క ముస్లిం జీవితంలోనూ సమ్మిళితమై ఉంటుంది. దానినే దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నాడు. "వారు అల్లాహ్‌ను వదలి వేడుకునే వారిని మీరు దూషించకండి." *(దివ్యఖుర్ ఆన్ 6:108).*

మన చుట్టూ వాతావరణం అంతా మతసామరస్యం వెల్లివిరియాలంటే ప్రతి ముస్లిం కూడా తన కుటుంబం మొదలుకొని తన బంధువులు, ఇరుగుపొరుగు, సమాజం, జాతులు అందరితోనూ మంచి సంబంధ బాంధవ్యాలు కలిగి ఉండాలి. ఈ విషయాన్నే దైవం మానవహక్కులు అనే భావనతో ముడిపెట్టడం జరిగింది. ఏ ఒక్కరి హక్కు చెల్లించకపోయినా అది మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. ఈ హక్కులు అనేవి కేవలం, ఆకలిగొన్నవారికి ఆకలి తీర్చడం, అవసరార్థులకు అవసరాలు తీర్చడంతోనే పూర్తి కాదు. నీ మతంవారు కానప్పటికీ కూడా వారితో స్నేహ సంబంధాలు కొనసాగించాలి.

ఆరాధన అంటే కేవలం దైవాన్ని వేడుకోవడమే కాదు. దైవం విధించిన ప్రతీ ఆజ్ఞను పాలించడం, ప్రతి మనిషి కోసం దైవం నిర్ధారించిన ప్రతీ ఒక్కరి హక్కులను చెల్లించడం, వాటిని చెల్లించేటప్పుడు కూడా ముస్లింలు, ముస్లిమేతరుల పట్ల ఎటువంటి పక్షపాతం లేకుండా పని చేయాలి. ఆ విధంగా పని చేసినప్పుడు లభించే ఫలితమే "సమాజంలో మత సామరస్యం". ✦





తస్నీమ్‌జహాన్ ఖాన్, మార్కాపురం

# ఉపవాసాల సాధన

**శుభాల సునామీ వచ్చేసింది.** విశ్వాసుల్లో నూతనోత్సాహం పెల్లుబికింది. నెలంతా ఉపవాసాలు ఉండి అల్లాహ్‌ను సంతుష్టపరిచేందుకు అందరూ సత్సంకల్పంతో రమజాన్‌ను అక్కున చేర్చుకున్నారు. సంవత్సరమంతా సక్రమంగా నమాజ్ చదివినా, చదవకపోయినా, ఎన్ని వృధా కార్యకలాపాల్లో గడిపినా, ఎన్ని దుష్కార్యాలకు పాల్పడినా రమజాన్ నెలలో మాత్రం ఐదుపూటల నమాజ్, తరావీహ్, ఉపవాసాలు, దానధర్మాలు, మంచి పనుల్లో గడపాలని ప్రతీ విశ్వాసి కోరిక. మొదటి పది రోజుల్లో దైవ కారుణ్యాన్ని జుర్రుకోవాలని, తర్వాతి పది రోజుల్లో పాపాల మన్నింపుకై అర్థిస్తూ తనను తాను పునీతుడ్ని చేసుకోవాలని, ఆ తర్వాతి పది రోజుల్లో నరకాగ్ని నుండి శరణు పొందేందుకు వేడుకోలు చేసుకోవాలనే తపన విశ్వాసిలో తొణికిసలాడుతోంది.

''పవిత్ర ఖుర్ఆన్ అవతరించిన నెల రమజాన్ నెల. మానవులందరికీ (ఆ గ్రంథం) మార్గదర్శకం. రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరిచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి. కనుక ఇక నుండి రమజాన్ నెలను పొందే వ్యక్తి ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి. కాని వ్యాధిగ్రస్తులైనవారు లేదా ప్రయాణంలో ఉన్నవారు, ఆ ఉపవాస దినాలను వేరే దినాలలో పూర్తి చెయ్యాలి.'' (2: 185).

"ఓ ప్రభూ! నాకు మరింత జ్ఞానం ప్రసాదించు. (తాహా: 114)

తెలుగు ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్
నాగులవారం రోడ్, మార్కాపురం, ప్రకాశం జిల్లా

ఇక్కడ తెలుగులో ఖురాన్ మరియు ముహమ్మద్ (స) జీవితచరిత్ర, హదీసు గ్రంథాలు, నమాజ్ పుస్తకాలు ఇతర ధార్మిక గ్రంథాలు లభించును.

గీటురాయి పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ముస్లిం సోదరులకు రమజాన్ శుభాకాంక్షలు

గీటురాయి, అనుపమ ఏజెంట్: నజీర్, మొబైల్ :9989402474

ఒక నెలంతా ఉపవాసాలకై ప్రత్యేకించటం వల్ల మనకు అనేక ఉపయోగాలు కలిగాయి. అధిక సంఖ్యలో సత్కార్యాలు చేసుకునే అవకాశం కలిగింది. సామూహిక ఆరాధనల్లో ఎక్కువగా పాల్గొనే అవకాశం కలిగింది. సంవత్సరానికి ఒక్కసారైనా ఖుర్‌ఆన్ పూర్తిగా వినే లేదా చదివే అవకాశం లభించింది. లైలతుల్ ఖద్ర్‌ను పొందే అవకాశం లభించింది. ఏతెకాఫ్ పాటించగోరే వారికి మంచి సమయం లభించింది. డబ్బును నెలంతా దైవమార్గంలో ఖర్చుచేసే సువర్ణావకాశం లభించింది. ఎన్నెన్నో ఆరోగ్యపరమైన లాభాలూ సమకూరాయి.

అల్ బఖర సూరాలోని 184వ ఆయత్, 185వ ఆయత్‌లను సునిశితంగా పరిశీలిస్తే ఉపవాసం విడిచే వెసులుబాటులో అంతరం కనిపిస్తుంది. మొదట శక్తి ఉన్నా ఉపవాసాన్ని పాటించకపోతే పరిహారం చెల్లించే అవకాశం ఇవ్వబడింది. కాని 185వ ఆయత్‌లో రమజాన్ నెల ఉపవాసాలు విధిగావించబడిన తర్వాత ఆ వెసులుబాటు రద్దు చేయబడింది. అంటే ఉపవాస ముండే శక్తి గలవారంతా తప్పకుండా ఉపవాసం ఉండవలసిందే! ఉపవాసముండే శక్తి గలవారంటే లావుగా బొద్దుగా ఉన్నవారని అర్థం కాదు. చాలామంది తాము సన్నగా ఉన్నామనే కారణంతో ఉపవాసాలు విడిచిపెట్టేస్తారు. ఉపవాసం ఉండే శక్తి లేనివారంటే వ్యాధిగ్రస్తులు, బాటసారులు, బాటసారులు, వ్యాధిగ్రస్తులు, అతివృద్ధులు, మతిస్థిమితం లేనివారు, గర్భిణీలు, బాలింతలు, అశుద్ధావస్థలో ఉన్న స్త్రీలు (బహిష్టు, ప్రసవ స్రావం) ఉపవాసం నుండి మినహాయించ బడ్డారు. అయితే బాటసారులు, వ్యాధిగ్రస్తులు, బాలింతలు, అశుద్ధావస్థలో ఉన్న స్త్రీలు తప్పిపోయిన ఉపవాసాలను ఇతర దినాల్లో పాటించి నెల రోజుల లెక్క పూర్తి చేయాలి. కురు వృద్ధులు, నయంకాని పెద్దపెద్ద రోగాలు గలవారు మాత్రమే పరిహారం చెల్లించాలి. ఇతరులు పరిహారం చెల్లించినా అది రోజాకు బదులు కాదు.

ఉపవాసం అకారణంగా విడిచిపెట్టడం అంటే చిన్న విషయం కాదు. ఇస్లాం మూల స్తంభాలలోని ఒక మూల స్తంభాన్ని మనం విడిచిపెట్టేస్తున్నట్లు లెక్క. ఇస్లాం ఐదు మూలస్తంభాల్లో అందరూ ఆచరించగలిగే మూల స్తంభాలు మూడు- విశ్వాసం, నమాజ్, ఉపవాసాలు. మిగతా రెండు స్తంభాలు కేవలం ధనికుల కొరకే. ఈ మూడు స్తంభాలను పటిష్టం చేసుకోకపోతే మనం కేవలం పేరుకే ముస్లింలం. ఎలాంటి ఉపయోగమూ ఉండదు. ఆచరణాత్మకమైన ముస్లిం అయితేనే పరలోక సఫలత. "అల్లాహ్ మీకు సౌలభ్యం కలుగజెయ్యాలనే అభిలషిస్తాడు. మిమ్మల్ని కష్టపెట్టాలనే తలంపు ఆయనకు లేదు" (2: 185) ✦

అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించేవాడు
తన పొరుగువారి పట్ల సద్భావంతో మెలగాలి.
(మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)

JAMAAT-E-ISLAMI HIND CHANDRAYANGUTTA, HYD.
Masjid-e-Zul Jalal, Gulshan-e-Iqbal Colony,
Hyderabad-T.S.
Contact No.: 9399907243, 9346674302
Email: jihcgutta@gmail.com
Website: www.jihts.org



మంగళగిరి జీలానీ

# ఉపవాసం ప్రాముఖ్యత

**ఇస్లాం అయిదు మూలస్థంబాలలో** ఉపవాసం (రోజా) ఒకటి. తప్పని సరిగా ఆచరించవలసిన ఉపవాసాన్ని ఎవరైతే నిరాకరిస్తారో, వారు ఇస్లాం పరిధి నుండి (తమకు తాముగా) బహిష్కరించబడతారు. ఆధ్యాత్మిక, నైతిక, సామాజిక స్థాయిలో ఉపవాసం ఎంత ముఖ్యమైనదో తెలుసుకోవడానికి, ఉపవాసం వాస్తవికతను క్లుప్తంగా అర్థం చేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. ఇస్లాం మూల గ్రంథమైన ఖురాన్‌లో 'రోజా' కోసం, సౌమ్' అనే పదాన్ని ఉపయోగించారు. దీని శాబ్దిక అర్థం 'ఆగిపోవడం', దేవుని ఆజ్ఞను ఉల్లంఘించడం (అవిధేయత) నుండి తమను తాము ఆపుకోవడం. ఉదాహరణకు చెడు పనులు, అబద్ధాలు, మోసం, పరనింద(దూషణ), దుర్భాషలు, దౌర్జన్యం, సిగ్గులేనితనం, నిషిద్ధ (హరామ్) చర్యలు, వ్యభిచారం, అపవాదు మొదలైన దైవ అవిధేయత పనుల నుండి తమను తాము ఆపుకోవడం. ఖురాన్(2:183)లో ఉపవాసాన్ని విధిగా చేస్తూ, దీని అసలు లక్ష్యం 'తఖ్వా' అని తెలపడం జరిగింది. 'తక్వా' యొక్క శాబ్దిక అర్థం 'కాపాడుకోవడం' (నిగ్రహం, స్వీయ నియంత్రణ).

'శరీరం', 'ప్రాణం' అన్ని జీవులలో ఉండే రెండు ప్రాథమిక అంశాలు, కానీ మనిషిలో మూడవ అంశం 'ఆత్మ' కూడా ఉంది. ఇది మనిషిని అన్ని జీవుల కంటే మెరుగైన, అద్భుతమైన జీవిగాను, ఉన్నతమైన ప్రాణిగాను చేస్తుంది. శరీరం, ఆత్మల కలయిక అయిన వ్యక్తి, ఆధ్యాత్మిక వికాసం మరియు దాని దృఢతను తన శారీరక అవసరాలు, ఆవశ్యకతల కంటే అధిక ప్రాధాన్యత ఇచ్చినప్పుడే మంచివాడుగా, ప్రయోజనకారిగా మారగలడు. ఆధ్యాత్మికతకు మూల కేంద్రం ఏకేశ్వరుడు అయిన ఆ దైవం. సమాజం, వ్యక్తి ఎంతగా దైవపరాయణతతో ఉంటే, దైవ సంవేదనశీలత మరియు దేవుని స్పృహ అంత ఎక్కువగా ఉంటుంది. మానవుడి చరిత కూడా అంతే శ్రేష్ఠంగా ఉంటుంది. ఇలాంటి మనుషులతో నిర్మితమైన సమాజం కూడా అంతే శాంతియుతంగా, న్యాయంగా, పరోపకార బుద్ధితో, దయతో ఉంటుంది. ఉపవాసం యొక్క అద్భుతమైన ప్రభావం అటువంటి వ్యక్తిని, సమాజాన్ని సృష్టించడానికి చాలా సహాయపడుతుంది.

దేవునితో సన్నిహిత సంబంధం మనిషి వ్యక్తిత్వంలోని ఆధ్యాత్మిక కోణాన్ని అభివృద్ధి చేసి, వికసింప చేస్తుంది. ఉపవాసం ఉన్న వ్యక్తి దైవం తనను ఎల్లప్పుడూ గమనిస్తున్నాడన్న జాగృతితో ఉంటాడు. ఉపవాసం ఉన్న వ్యక్తి దాహంతో గొంతు ఎండి పోయినా, నోరు నీటితో పుక్కిలించేటప్పుడైనా ఒక గుక్క.... కనీసం ఒక నీటి చుక్కను కూడా గొంతు లోపలికి దిగకుండా నియంత్రించే ఆధ్యాత్మిక (నిగ్రహ) శక్తి, దేవునితో అతనికి ఉన్న ఆధ్యాత్మిక సంబంధాన్ని బలోపేతం చేయడంలో సఫలం చేస్తుంది. ఎవరూ చూడటం లేదు అని, ఉపవాసం ఉన్న వ్యక్తి ఏకాంతంలో ఆహారం, నీరు తీసుకోవచ్చు. ఎవరికి తెలియదు

అని భార్యాభర్తలు లైంగిక వాంఛను తీర్చుకోవచ్చు. కానీ దేవుడు ఆజ్ఞాపించాడు అనే ఒకే ఒక కారణంతో వీటి నుండి దూరంగా ఉంటారు. ఉపవాసం వారిలో దైవచింతన, దైవభీతిని ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది.

రమజాను మాసంలో అధికంగా ఆరాధనలు చేయడం, ఖురాన్ చదవడం, మనస్సుపై నియంత్రణ, భావోద్వేగాలు, కోరికలను అదుపులో ఉంచుకోవడం, దైవాజ్ఞాపాలనకై సంసిద్ధత, దైవప్రసన్నత పొందడానికి కారణం అవుతుంది అనవచ్చు.

## ఉపవాసం - నైతిక ప్రాముఖ్యత

నైతికత మనిషి యొక్క విలువైన ఆస్తి. అందుకే దైవం మానవుల ప్రవృత్తిలో అన్ని నైతిక విలువలను సృష్టించాడు. ఈ స్వభావం కారణంగానే వారికి 'చేయవలసినవి (Dos), చేయకూడనివి (Donts)' అనే అవగాహన, స్వేచ్ఛను వారికి ప్రాథమికంగా చేశాడు. నైతిక లక్షణాలు (సత్యం చెప్పడం, పరోపకారం, న్యాయాన్ని ప్రేమించడం, ఇతరులకు సేవ చేయడం, సత్య నిష్ఠ, నిజాయితీ, విశ్వసనీయత మొదలైనవి) గల పనులు చేయటానికి సిద్ధంగా ఉండటం, మనోబలాన్ని వృద్ధి చేసేందుకు, నైతిక లక్షణాలను పెంపొందించేందుకు, నిజమైన దైవధర్మం అనేక నిబంధనలు చేసింది. వాటిలో ఒకటి 'రోజా'. ఇది చేయకూడనివి ఆపివేయడం, చేయవలసినవి చేయడం కోసం ఒక నెల అదనపు (ఇంటెన్సివ్) శిక్షణా కార్యక్రమం.

## ఉపవాసం యొక్క సామాజిక ప్రాముఖ్యత

ఉపవాసం ద్వారా ఒక వ్యక్తిలో ఉత్పన్నమయ్యే అనేక ఆధ్యాత్మిక, నైతిక లక్షణాలు, అవి పరిపూర్ణమైన, ఆదర్శవంతమైన సమాజాన్ని సృష్టించడంలో ముఖ్యమైన పాత్రను కలిగి ఉంటాయి, ఉదాహరణకు -

నెల రోజులు ఉపవాసం ఉంటూ, సమాజంలోని కోట్లాది మంది పేద కుటుంబాల సభ్యులతో అనుసంధానం చేస్తూ, సహకారం, సానుభూతితో కూడిన స్వచ్ఛంద కార్యక్రమాలలో ముస్లిం సమాజం గడుపుతుంది. అనారోగ్యంతో ఉపవాసం ఉండని వారికి సమాజంలోని పేద ప్రజలకు రోజుకీ రెండు పూటలా (ముప్పై రోజులు ఉపవాసం తప్పితే 30 రోజులు) భోజనం పెట్టాలనే ఆదేశం ఉంది. స్వార్థం నుంచి బయటపడి సమాజంలో దానధర్మాలు, పరోపకారంతో ముందుకు సాగే సంప్రదాయం ఏర్పడుతుంది.

SEVA MUTUALLY AIDED CO OPERATIVE CREDIT SOCIETY LTD MAHBUBNAGAR

మహబూబ్‌నగర్‌లో వడ్డీ రహిత రుణాలు, పొదుపు పథకాలతో సేవ మీ వ్యాపారాభివృద్ధికి సహాయం చేస్తుంది. మా సభ్యులు వారి ఇంటివద్దే నగదు వసూలు, వ్యాపార, వ్యక్తిగత రుణాలు, సులువైన నగదు ఉపసంహరణ, SMS అలర్ట్ వంటి ప్రయోజనాలను పొందుతున్నారు. క్లవుడ్, మొబైల్ సాంకేతికతతో సమర్థవంతంగా ఈ సేవలను అందిస్తున్నాయి.

సులభమైన 3 పద్ధతులలో ప్రారంభించండి

1. సభ్యునిగా చేరండి
2. డిపాజిట్ ఖాతా తెరవండి
3. వడ్డీ రహిత రుణాలు పొందండి

మరిన్ని వివరాల కోసం సేవ శాఖలను సంప్రదించండి.

SEVA MUTUALLY AIDED CO OPERATIVE CREDIT SOCIETY LTD MAHBUBNAGAR

Opp Nayaab Hotel, 1st Floor, Al-Noor Electronics, New Town, Mahabubnagar-509001.

Cell: 9390586830 / 9700654506 / 9030276016

ఒక వ్యక్తి దురుసుగా మాట్లాడటానికి, దూషించడానికి, గొడవకు వస్తే, ప్రతిచర్యలో కోపం మరియు ఉద్రేకానికి గురికాకుండా, 'భయ్యా! నేను రోజా ఉన్నాను' అని అక్కడనుండి తొలగి పొమ్మని ఆదేశం ఉంది.

ముప్పై రోజులు ఉపవాసం ఉన్న సందర్భంలో నోటి నుండి, కళ్ల నుండి, నాలుక నుండి చెడు మాట్లాడటం, చెడు చూడటం, తప్పుడు మాటలు వినడం, తప్పుగా మాట్లడకూడని మాటలు మాట్లాడటం వంటి చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయి. దాని ప్రాయశ్చిత్తం కూడా సమాజంలోని పేద, అణగారిన ప్రజల ప్రయోజనం కోసం పని చేయడానికి ఇస్లామ్ ధర్మంలో ఆజ్ఞలు ఉన్నాయి. ఉపవాసాలు ముగిసి, ఈద్ నమాజ్ కంటే ముందు, ప్రతి వ్యక్తి పేదలకు ధర్మం సూచించిన మొత్తంలో డబ్బు, సామగ్రిని దానం చేయాలి. తద్వారా వారు కూడా ఈద్ ఆనందాలలో పాలుపంచుకోవచ్చు. అలా చేయకుంటే ముప్పై రోజుల ఉపవాస దీక్ష దైవం వద్దకు చేరదని హెచ్చరించడం జరిగింది.

ఉపవాసాలు ఒక వ్యక్తిలో ఆధ్యాత్మిక, నైతిక స్థాయిలో ఉత్పన్నమయ్యే గుణాలు, మంచి, నాగరికత, మర్యాదపూర్వకమైన, శాంతియుత, దయ, ప్రేమతో కూడిన సమాజాన్ని సృష్టించడానికి, సమాజంలోని చెడులను తొలగించడానికి చాలా దోహదపడతాయి. ✦







Prop. : MOHAMMED ABDUL WAHEED Cell : 9394071672

HMTW

# HYDERABAD METRO TENT WORKS

**Manufactures of : TENTS, SHAMIYANA, TARPAULIN & ETC.**






# 5-8, Beside Masjid-e-Ahmed-e-Jalaal, Near Usha Mullapudi Hospital,
Markendiya Nagar, I.D.A. Jeedimetla, Qutubullahpur, Hyd-55 (T.S.) INDIA

అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించేవాడు
తన పొరుగువారి పట్ల సద్భావంతో మెలగాలి.
(మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం))



# JAMAAT-E-ISLAMI HIND
**Shaikpet**

Islamic Center, Kohinoor Enclave,
Alkapur Road, Hyderabad, Telangana 500024

- అబ్దుల్ సత్తార్, మహబూబాబాద్

# మంచిని పెంచు - చెడును నిర్మూలించు



**మబ్బులతో దోబూచులాడిన** 'నెలవంక' ఎట్టకేలకు దర్శనమిచ్చింది. ఆ వెండి వెన్నెల నెలవంక, శుభాల సిరులు కురిపించ, వరాల వసంతాన్ని వర్షింపజేయడానికి, మానసిక, ఆధ్యాత్మిక, నైతిక వికాసాన్ని పెంపొందించగ రానేవచ్చింది. అందుకే... తొలిచూపు ఆ నెలవంకపై పడగానే హృదయం పులికించింది. మరుమల్లెల గుబాళింపులు, పుణ్యసుగంధాల పరిమళాలు చుట్టుముట్టిన అనుభూతి కలిగింది. ఇంతకీ ఈ నెలవంకకున్న ప్రత్యేకతలు ఏమిటి?.. జ్యోతి అయిన దివ్య ఖుర్‌ఆన్ అవతరించబడిన నెల. అందుకే రోజా విధిగా చేయబడింది. దైవభీతి ద్విగుణీకృతమవుతుంది. సత్కార్యాలు అధికమై, దుష్కార్యాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయి.

ఒక్కమాటలో చెప్పాలంటే మరొక్కసారి "మేలు వైపునకు పిలిచే, మంచిని చెయ్యమని ఆజ్ఞాపించే ఒక వర్గం మీలో వుండాలి. ఈ పనిని చేసేవారే సాఫల్యాన్ని పొందుతారు." (3: 104) అనే దివ్య ఖుర్‌ఆన్ ఆదేశం వైపునకు మరలాల్సిన ఆవశ్యకతను మరోసారి గుర్తుకు తెచ్చే నెల ఈ రమజాన్ నెల.

దివ్య ఖుర్‌ఆన్ అవతరించక పూర్వం దైవదౌత్యం, ప్రవక్త ముహమ్మద్(స) బోధనలకు ముందు ఈ ప్రపంచం ఎలా ఉండే? ఆ తర్వాత సమాజంలో శాంతి, శ్రేయోరాజ్యం ఎలా స్థాపించబడ్డాయి? ఖలీఫాల యుగంలో ఆదర్శ రాజ్యపాలన ఎలా కొనసాగింది? కాలం మారుతున్న కొద్దీ దివ్యగ్రంథం ఆదేశాలు, ప్రవక్త(స) బోధనలను పెడచెవిన పెట్టిన కారణంగా సమాజం ఎలా భ్రష్టుపడిపోయింది? నేడు మన కింకర్తవ్యం ఏమై ఉండాలి? ఈ ఉపవాసాల కాలంలో మనం తప్పక బేరీజు వేసుకోవాల్సిన అంశాలు.

దాదాపు 1450 సంవత్సరాల క్రితం. అరేబియా నేల మీద. ఎటుచూసినా నైరాశ్యం, ఎందరో దేవుళ్ళు- ఎన్నో విగ్రహాలు, వీటికి తోడు కక్షలు, పగ ప్రతీకారాలు, జూదం, మద్యం, వ్యభిచారం నిత్యకృత్యాలు. తెగల మధ్య ఆధిపత్య పోరు, భీకర యుద్ధాలు, మానవ హననాలు, దోపిడి దర్మార్గాలు సర్వ సాధారణం. ఇటువంటి విపత్కర పరిస్థితిలో దైవం తన ప్రియ దాసుడైన ముహమ్మద్(స)పై దివ్య ఖుర్‌ఆన్‌ను ఈ రమజాన్ మాసంలోనే అవతరింపజేశాడు.

ఇది రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరిచే స్పష్టమైన గ్రంథం. అలాగే ఉపవాసాలు పాటించడం ద్వారా భయభక్తులు జనించే అవకాశం ఉంది. ఈ గ్రంథం బోధనల ద్వారా అనతి కాలంలో ఓ నైతిక విప్లవం వచ్చింది. ప్రజలు తండోపతండాలుగా విశ్వాస మాధుర్యంలోకి వచ్చారు. సామాజిక రుగ్మతలు




కూకటివ్రేళ్ళతో పెకిలించబడ్డాయి. మదీనాలో ఇస్లామీయ శ్రేయోరాజ్య స్థాపన జరిగింది. దారుణ మారణ కాండలు ప్రజ్వరిల్లే పరిస్థితి నుండి ఓ మహిళ తన చేతుల్లో బంగారు నాణేలను ఆడిస్తూ ఒంటరిగా, నిర్భయంగా ప్రయాణించే శాంతియుత రాజ్యం ఏర్పడింది. ఆ తర్వాత ప్రవక్త(స) అనుచరులు ఖలీఫాలైన హజ్రత్ అబూబక్ర్(ర), హజ్రత్ ఉమర్(ర), హజ్రత్ ఉస్మాన్(ర), హజ్రత్ అలీ(ర) కాలంలో, ఆ తర్వాత అనేక వందల సంవత్సరాలు ధర్మం నాలుగు పాదాల మీద నిలబడింది. కాని... నేటి పరిస్థితులు ఎలా ఉన్నాయి? మళ్ళీ అశాంతి, అలజడులు, కక్షలు, అసహన రాజకీయాలు, మూకహత్యలు, అంతర్జాల అశ్లీల విన్యాసాలు, ఆర్థిక అసమానతలు, మత కల్లోలాలు, నైతిక విలువల పతనం, అనాథలు, నిరుపేదలు, వితంతువుల పట్ల నిరాదరణ ఇంకా ఎన్నో దుర్గుణాలు మళ్ళీ రాజ్యమేలుతున్నాయి.

ఈ స్థితి రావడానికి కారణం? దివ్యగ్రంథాన్ని చదవకపోవడం, చదివినా అర్థం చేసుకోకపోవడం, అర్థం చేసుకున్నా ఆచరించకపోవడం. దైవగ్రంథం మోపిన బాధ్యతలను విస్మరించడం వలన జరుగుతుంది. దేవుని ఏకత్వం, దైవహక్కులు, ప్రజల హక్కులు, దైవదౌత్యం, పరలోక భావన ఇవన్నీ మరిచిపోయాం. దివ్య ఖుర్‌ఆన్ మానవాళినంతటికి అనే దాన్ని విస్మరించి- అది ఏ కొందరికో సొత్తు అని సంకుచిత భావనతో ఉండడం- నేటి దుస్థితికి కారణం. అందుకే మళ్ళీ సమయం ఆసన్నమైంది. వరాల వసంతం వచ్చింది. ఉపవాసాల ద్వారా, దానధర్మాలు, జకాత్, ఫిత్రా తదితర ప్రత్యేక ఆచరణల ద్వారా, దైవభీతిని పెంపొందించే శుభాల సరోవరం రానే వచ్చింది. మరలుదాం! పాపప్రక్షాళన చేసుకుందాం. ఏ విధంగానైతే అల్లాహ్ విశ్వాసులను ఉద్దేశిస్తూ.. 'మంచిని పెంచే, చెడును నిర్మూలించే నిమిత్తం మిమ్ములను ఉనికిలోకి తీసుకొచ్చాము" అనే వాస్తవాన్ని ఈ రమజాన్ మాసంలో మరొక్కసారి మననం చేసుకుని ఆ దిశగా పయనించే శక్తిని, యుక్తిని ప్రసాదించమని ఆ అల్లాహ్‌ను వేడుకుందాం... ✦





# దివ్య ఖుర్‌ఆన్ బోధనలు

ముహమ్మద్ వహీదుద్దీన్, సిద్దిపేట

**ఆధ్యాత్మిక వికాసానికి,** నైతిక పురోభివృద్ధికి సాధనం దివ్య ఖుర్‌ఆన్. అల్లాహ్ తరఫు నుంచి అవతరించిన పవిత్ర గ్రంథం. జిబ్రయీల్ (అలై) ద్వారా, మహాప్రవక్త ముహమ్మద్(స)పై అవతరించిన దివ్య వాణి ఈ పవిత్ర గ్రంథం. ఇందులో ఏమాత్రం తగ్గించడం కానీ, హెచ్చించడం కాని జరగలేదు. ప్రళయం వరకు కూడా జరగదు.

మానవజాతికి మార్గదర్శక గ్రంథాలలో చిట్టచివరి గ్రంథం పవిత్ర ఖుర్‌ఆన్. దీనికి ముందు తౌరాత్, జబూర్, ఇంజీల్ (బైబిల్)లు అవతరించాయి. ఇందులో ఎన్నో మార్పులు చేర్పులు జరిగాయి. యథా స్థితిలో ఉన్న అంతిమ దివ్య ఖుర్‌ఆన్ రక్షణ బాధ్యతను అల్లాహ్‌యే స్వయంగా తీసుకున్నాడు.

ఈ గ్రంథం వల్ల మనం ప్రవర్తించవలసిన తీరు ఎటువంటిది? మన కర్తవ్యం ఏమిటి? మనం ఎంత వరకు ఆచరిస్తున్నాం? ఇతరులకు ఎంత వరకు చేరవేస్తున్నాం? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరూ నెమరువేసుకుంటే సమాధానం దొరుకుతుంది.

ఈ గ్రంథంలోని ప్రతి వాక్యం, ప్రతి మాట, ప్రతి అక్షరం అల్లాహ్ నుండి అవతరించిందని నమ్మాలి. ఇంతటి నమ్మకం ఉంటేనే మనం మాటిమాటికి చదవాలన్న ఆసక్తి, ఉత్సాహం, ఆనందం కలుగుతుంది.

సర్వ మానవాళి కోసం పవిత్ర దివ్య ఖుర్‌ఆన్ అవతరించబడింది. ఇందులో ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక, నైతిక, వ్యాపార, వివాహ, వ్యక్తుల సంస్కరణ, ఇహపర లోక విశేషాలను స్పష్టంగా తెలుపడం జరిగింది. వర్తమాన భూత, భవిష్యత్తు గురించేకాదు సమస్త సృష్టిరాశులను గురించి, సూర్యచంద్రులు, నక్షత్ర సముదాయాలు, సప్తాకాశాలు, సప్తసముద్రాలు, పర్వతాలు, నదులు, జలపాతాలు, వనాలు, మైదానాలు వృక్షజలాల గురించి చర్చించడం జరిగింది. దివ్య ఖుర్‌ఆన్ వెలుగులో నడిచినవారు ఎన్నటికీ చీకటిలో ఉండరు. అటువంటి వారికి అల్లాహ్ స్వర్గవనాలలో ఉంచు తాడు. ఖుర్‌ఆన్‌ను మరిచి తన జీవితాన్ని విచ్చలవిడిగా గడిపిన వ్యక్తికి అల్లాహ్ సన్మార్గాన్ని చూపడు. ఇహపర లోకాలలో వినాశం తప్పదు.

ఈ భూమిపై అనేక మంది దైవప్రవక్తలు రావటం జరిగిందని, వారి సంఖ్య దాదాపు లక్షా ఎనభై వేల వరకు ఉంటుందని దైవ గ్రంథాల ద్వారా మనం తెలుసుకున్న విషయం. ఈ అనంతమైన విశ్వంలో మానవుణ్ని వృధాగా పుట్టించలేదు. మానవునికి తన జీవిత లక్ష్యం ఏమిటో తెలియజేయడానికి అల్లాహ్ ప్రవక్తలను పంపాడు. ఎన్నో గ్రంథాలను అవతరింప జేశాడు. అదే క్రమంలో పంపబడ్డ చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్(స). ఆయనకు ఇవ్వబడిన మహత్తర గ్రంథమే అంతిమ దివ్య ఖుర్‌ఆన్.

## పవిత్ర దివ్య ఖుర్‌ఆన్‌తో మన సంబంధం

రమజాన్ మాసానికి, దివ్య ఖుర్‌ఆన్‌కు అవినాభావ సంబంధం ఉంది. కనుక ఖుర్‌ఆన్ గ్రంథం మొత్తాన్ని కనీసం ఈ మాసంలో ఒక్క సారైనా ఖచ్చితంగా పూర్తి చేయాలి. ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించబడ్డ గాథలను, ప్రస్తావించబడ్డ ఇతర అంశాల గురించి తెలుసుకుని, అవగాహన చేసుకుని, ఆచరించి ఇతరులను చేరవేయాలి.

## దివ్య ఖుర్‌ఆన్ నిస్సందేహంగా సత్యమైనది

"మేము త్వరలోనే వారికి మా సూచనలను గగనతలంలోనూ చూపిస్తాము. వారి(ఉనికి)లోనూ చూపిస్తాము. చివరకు ఈ ఖుర్‌ఆన్ నిస్సందేహంగా సత్యమైనదని వారికి విశదమై పోతుంది". (అస్ సజ్దా 41: 53)

## జ్ఞానకాంతి- దివ్యఖుర్‌ఆన్

ఇందులో జ్ఞానకాంతి పుంజాలు ఉన్నాయి. అవి మీ ప్రభువు తరపు నుండి వచ్చాయి. ఇది మార్గదర్శకత్వం, కారుణ్యం, దానిని స్వీకరించే వారి కొరకు. "దివ్యఖుర్‌ఆన్ మీ ముందు పఠించ బడుతూ ఉన్నప్పుడు, దానిని శ్రద్ధతో వినండి, మౌనంగా ఉండండి. బహుశా మీరు కరుణించబడతారేమో". (అల్ ఆరాఫ్ 7: 204)

## దివ్య ఖుర్‌ఆన్- సవ్యమైన మార్గం

యథార్థం ఏమిటంటే ఈ ఖుర్‌ఆన్ పూర్తి సరైన సవ్యమైన మార్గాన్ని చూపుతుంది. (బనీ ఇస్రాయీల్ 17: 9)

## ఖుర్‌ఆన్‌లో వక్రతా లేదు

మేము ఈ ఖుర్‌ఆన్‌లో ప్రజల కొరకు రకరకాల దృష్టాంతాలను ఇచ్చాము. వారు స్పృహలోనికి వస్తారేమో అని. అరబీ భాషలో ఉన్న ఈ ఖుర్‌ఆన్‌లో ఎలాంటి వక్రతా లేదు. (అజ్ జుమర్ 39: 27, 28)

## అల్లాహ్ రక్షణలో దివ్య ఖుర్‌ఆన్

"ఈ ఖుర్‌ఆన్‌ను మేము అవతరింజేశాము. స్వయంగా మేమే దానిని రక్షిస్తాము" (అల్ హిజ్ర్ 15: 9)

## దివ్య ఖుర్‌ఆన్ పారాయణంతో కరిగిన మనసు

ఉమర్ ఫారూఖ్ (రజి) ఒకసారి తన చెల్లి ఇంటికి బయలుదేరారు. ఇంటికి చేరగానే చెల్లి, బావ ఇద్దరు కలిసి పవిత్రమైన దివ్య ఖుర్‌ఆన్ పారాయణం చేస్తున్నారు. కోపంతో లోపలికి వెళ్ళి చెల్లి చెంపపై కొట్టారు. తర్వాత తన మనసును మార్చుకున్నారు. ఖుర్‌ఆన్ పారాయణంతో ఆయన మనసు కరిగిపోయింది. వెంటనే దైవప్రవక్త ముహమ్మద్(స)సమక్షంలో ఇస్లాం స్వీకరించారు.

ఈ పవిత్ర రమజాన్ మాసంలో అంతిమ దివ్య ఖుర్‌ఆన్ పారాయణంతో పాటు విశ్లేషణ కూడా చేసినట్లయితే సృష్టికర్త బోధనలు మనకు అవగతమవుతాయి. తద్వారా మనిషి ఇహపరలోకాల సాఫల్య భాగ్యాన్ని పొందగలడు.. ఆమీన్! ✦


مدرسه مدینة العلوم کوداڑ

మదర్సా మదీనతుల్ ఉలూం, కోదాడ

MADARSA MADINA-TUL-ULOOM
Az/142, Maulana Abdul Qadir Sahab
Rahmat Nagar (Durgapuram),
Vijayawada High Way,
KODADA, Dist. Suryapet (T.S.)
Cell: 9848073202, 9666497853



సంక్షిప్త పరిచయం

Bank Details
State Bank of India, A/cNo.39024678425, IFSC Code: SBIN0021198
Kodad, Khammam X Road, (opp. Local Petrol Bunk (21198)
Nalgonda Dist. 508 206

# ఇస్లామ్ సమాచార కేంద్రము
# ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఐఐసి)

**IIC**
Discover Islam
Explore, Don't Ignore

www.iichyderabad.org

# Islamic Information Center

ఇస్లామ్ ధర్మంపై ఉన్న అపోహలు, అపార్థాలను తొలగించేందుకు ఏర్పాటు చేసిన ఏకైక సమాచార సంస్థ. ఇస్లామ్ ధార్మిక అంశాలపై పలు సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ సంస్థను స్థాపించారు.

- ముస్లిములు నమాజు ఎందుకు చేస్తారు?
- రమజాన్‌లోనే (రోజాలు) ఉపవాసాలు ఎందుకు ?
- ఖుర్‌ఆన్ గ్రంథం ముస్లిములకే ప్రత్యేకమా?
- జకాత్ దానం ఎవరు ఇవ్వాలి?
- వడ్డీ, మద్యం ఇస్లామ్‌లో ఎందుకు నిషేధం?
- ఇస్లామ్‌లో మహిళలకు హక్కులున్నాయా?
- ఇస్లామ్ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తుందా? ఆదర్శవాదాన్ని ప్రోత్సహిస్తుందా?
- ముస్లిమ్ మహిళలు బురఖా/హిజాబ్ ఎందుకు ధరిస్తారు.
- ఖుర్‌ఆన్‌లో హిజాబ్ ఆదేశం ఉందా?

ఇలా ఎన్నో సందేహాలను నివృత్తి చేసుకుని ఇస్లామ్‌పై అపోహలు, అపార్థాలు తొలగించుకునేందుకు ఈ రోజే మా కాల్ సెంటర్‌కు ఉచితంగా ఫోన్ చేయండి.

**టోల్ ఫ్రీ**



**1800 572 3000**



మీ సందేహాలను
తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళం, కన్నడ, మరాఠి, బెంగాలీ, భాషలలో అడగవచ్చు.

**ఉదయం 8 గంటల నుండి**
**రాత్రి 12 గంటల వరకు**
**మా కాల్ సెంటర్ పని చేస్తుంది.**

మీ మొబైల్ ఫోన్ నుండి లేదా ల్యాండ్ లైన్ నుండి మా టోల్ ఫ్రీ నెంబర్ **1800 572 3000**కు ఉచితంగా ఫోన్ చేసి మీ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఇస్లామ్ కు సంబంధించిన సరైన పరిజ్ఞానాన్ని పొందవచ్చు.

**Toll Free 1800 572 3000**



Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2020-2022 Phone: 24564583. **e-mail : geeturaiweekly@gmail.com**